# సినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, డిసెంబర్ 24, 2025 | సంపుటి - 20 | సంచిక 97 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

**జాతీయ భద్రత కోసమేనని కుంటిసాకులు**

**ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీ నియామకంపై డెన్మార్క్ ఆగ్రహం**

వాషింగ్టన్ : డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీని గ్రీన్ ల్యాండ్‌కు ప్రత్యేక దూతగా నియమించడంపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్ స్పందించారు. అమెరికాకు జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ కావాలని.. 2లో





## తెలంగాణకు స్పష్టమైన విజన్

# తెలంగాణ రైజింగ్

**అన్ని శాఖలకు సంబంధించి పాలసీ**

**క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు**

**ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి**

**అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి**

**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు**

హైదరాబాద్ : ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. తరువాయి 2లో

## ప్రజా సంక్షేమమే

# కాంగ్రెస్ బలం

**అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేతకు హోదా అవసరమా?**

**తోలు వొలుస్తాం అంటే చూస్తూ ఊరుకోం..**

**డిప్యూటి సిఎం బట్టి విక్రమార్క**

బీఆర్ఎస్ నేతలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, ప్రజల కోసం పనిచేసే నాయకులను బెదిరిస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో పలు విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ఘాటుగా ప్రసంగించారు. రెండు సంవత్సరాలపాటు ఫామ్ హౌస్‌కే పరిమితమై, నిన్న మొన్న మీడియా సమావేశం పెట్టి "తోలు వలుస్తాం" అంటూ మాట్లాడటం సరికాదని భట్టి విక్రమార్క మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అమలవుతున్నాయని మెచ్చుకుంటారని భావించామని, కానీ బెదిరింపుల భాష మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.



ఖమ్మం : "తోలు వలుస్తాం" అని మాట్లాడుతున్న కేసీఆర్ అసలు ఎప్పుడు ఆ పని చేసే ఉద్యోగం తీసుకున్నారో చెప్పాలని డిప్యూటీ సీఎం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రతిపక్ష నాయకుడిగా రెండు సంవత్సరాల్లో ఒక్కరోజు కూడా అసెంబ్లీకి రాని కేసీఆర్‌కు అసెంబ్లీ అంటే ఎందుకంత భయమని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాని వ్యక్తికి ప్రధాన ప్రతిపక్ష నాయకుడి హోదా అవసరమా అని నిలదీశారు. తాము ప్రతిపక్షంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో ఒక్కరోజు కూడా అసెంబ్లీకి గైర్హాజరు కాలేదని, ప్రతిరోజూ ప్రజల సమస్యలపై గళం విప్పామని భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ప్రజల కోసం పనిచేసే వారిని బెదిరిస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని 2లో



## 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా యూరియా యాప్

**యాప్ పనితీరు పట్ల రైతులు సంతృప్తి**

**రెండురోజుల్లో యాప్ ద్వారా 60,510 బస్తాలు కొనుగోలు**

**త్వరలో అన్ని జిల్లాలలో అమలుకు సన్నాహాలు**

హైదరాబాద్ : వ్యవసాయశాఖ ద్వారా ప్రవేశపెట్టిన యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా గత రెండ్రోజుల నుండి పరిశీలించడం జరిగిందని, 5 జిల్లాలలో దాదాపు లక్ష మందికి పైగా డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందని మంత్రి తుమ్మలనాగేశ్వర రావు తెలిపారు. తరువాయి 2లో

## కాంగ్రెస్‌ది పక్కా

# మాఫియా పాలన

**చెక్‌డ్యామ్‌లను కూల్చేస్తున్న ఇసుక మాఫియా**

**ప్రభుత్వ కనుసన్నల్లోనే ఈ వ్యవహారం**

**కృష్ణా నదీ జలాలపై అవగాహనా రాహిత్యం**

**సిఎం సహా మంత్రులకు జీరో నాలెడ్జ్**

**ఉత్తమ్ కుమార్ రెడ్డికి అసలు విషయమే తెలియదు**

**నల్లగొండ పర్యటనలో కెటిఆర్ విమర్శలు** 2



## మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే

# పదివేల జరిమానా

**న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు**

**అధికారులతో సమీక్షించిన కమిషనర్ సజ్జన్నార్**



హైదరాబాద్ : నూతన సంవత్సరం సందర్భంగా భాగ్య నగరంలో పలు ఆంక్షలు విధిస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, న్యూ ఇయర్ బందోబస్తుపై టీజీఐసీసీసీలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీపీ సజ్జనార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. తరువాయి 2లో



## కెసిఆర్ రాకతో

# సర్కార్‌లో వణుకు

**అర్ధరాత్రి వరకు మీటింగ్‌లు..సమీక్షలు**

**సిఎం రేవంత్‌కు సచివాలయ వాస్తు భయం**


**అందుకే సచివాలయానికి రావడం లేదు**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు**

హైదరాబాద్ : కేసీఆర్ మీడియా ముందుకు వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ డిఫెన్స్‌లో పడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తాను 25 ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్నానని, రాత్రి 9.30 గంటలకు ముఖ్యమంత్రి చిట్‌చాట్ పెట్టడం చూడలేదని చెప్పారు.



2





## హెచ్-1బీ వీసా ఎంపిక పక్రియలో కీలక మార్పులు

**ఉద్యోగుల జీతాల ఆధారంగా ప్రాధాన్యం**

**ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్**

వాషింగ్టన్ : విదేశీ ఉద్యోగులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఎంపిక పక్రియలో కీలక మార్పులకు అమెరికా ఇప్పటికే సిద్ధమైంది. దీనికి సంబంధించి హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్ మెంట్ ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించగా.. వాటిపై తుది సమీక్ష మొదలైంది. నైపుణ్యం, వేతనాల ఆధారిత లాటరీ వ్యవస్థ కోసం రూపొందించిన నిబంధనలను తరువాయి 2లో

## ఆన్‌లైన్ ట్రేడింగ్ పట్ల

# జాగ్రత్త పడాలి


**అనుమనిత గ్రూపులకు ఆకర్శితులు కావద్దు**

**పంజాబ్ మాజీ ఐపిఎస్ ఉదంతంతో క్రైమ్ పోలీసుల హెచ్చరిక**

హైదరాబాద్ : ఆన్‌లైన్ ట్రేడింగ్ పట్ల జాగ్రత్త పడాలని, అనుమనిత గ్రూపులకు ఆకర్శితులు కావద్దని, పంజాబ్ మాజీ ఐపిఎస్ ఉదంతంతో క్రైమ్ పోలీసుల హెచ్చరిక చేశారు. సోషల్ మీడియా, టెలిగ్రామ్, వాట్సప్ గ్రూపుల ద్వారా ఆన్‌లైన్ ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లు గణనీయంగా పెరుగు తున్నాయి. క్రిప్టో కరెన్సీ, ఫారెక్స్, స్టాక్ ట్రేడింగ్‌లో అత్యధిక లేదా గ్యారంటీ లాభాల పేరు చెప్పి సైబర్ నేరగాళ్లు అమాయకులకు టోకరా వేస్తున్నారు. బాధితులను ఆకర్షించి, వెబ్‌సైట్లు, ట్రేడింగ్ డాష్‌బోర్డులు, యాప్స్ ద్వారా నకిలీ లాభాలు చూపిస్తూ మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ప్రలోభ పెడుతున్నారు. ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ సైబర్ క్రైమ్ యూనిట్ పౌరులకు సూచించింది. పంజాబ్ కేడర్‌కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారి, రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అమర్ సింగ్ చాహల్ ఇలానే వాట్సప్ ఆధారిత పెట్టుబడి 2లో

## అందరిలోనూ క్వాంటమ్

# టెక్నాలజీపై ఆలోచన



**ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ**

**టెక్ విద్యార్థులతో క్వాంటమ్ టాక్' నిర్వహించిన చంద్రబాబు**

అమరావతి : ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోం దన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. 2లో

## గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

ఖనిజాల కోసం కాదని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీని నియమించినట్లు తెలిపారు. యూఎస్‌తో పాటు మిత్ర దేశాల ప్రయోజనాల కోసం ఆయన పని చేస్తారన్నారు. గ్రీన్‌లాండ్‌కు జెఫ్ లాండ్రీని రాయబారిగా నియమించడంపై డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమెరికా సహా అన్ని దేశాలతో కలిసి ముందుకు సాగుతామని.. కానీ మా భవితవ్యాన్ని మేమే నిర్ణయించుకుంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని ప్రకటించారు. అమెరికాతో సహా ప్రతిఒక్కరూ డెన్మార్క్ రాజ్య ప్రాంతీయ సమగ్రతను గౌరవించాలని డెన్మార్క్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. గ్రీన్‌లాండ్‌లో రాగి, లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో అమెరికా వాటిపై దృష్టిపెట్టింది. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ట్రంప్ గ్రీన్‌లాండ్ కొనుగోలు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హ్యారీ ట్రూమాన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఆయన ఈ ద్వీపం కొనుగోలుకు ప్రతిపాదించారు. 100 మిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని ఇచ్చేందుకు సిద్ధమైనప్పటికీ దానిని డెన్మార్క్ తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదని, భవిష్యత్తులోనూ అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల మరోసారి స్పష్టంచేశారు. అయినప్పటికీ అమెరికా తన తీరు మార్చుకోవట్లేదు. తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.

## కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. అందాల పోటీలు, ఫుట్‌బాల్ షోకులు, గ్లోబల్ సమ్మిట్‌లు అన్నం పెడతాయా..? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కు వాస్తు భయం పట్టుకుందని, అందుకే సచివాలయానికి పోవటం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగు వేల మంది సర్పంచ్‌లుగా గెలిచారని, బీఆర్ఎస్ దెబ్బకు డీసీసీబీలకు ఎన్నికలు పెట్టడం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేయాలని చూస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి పోలీసులు లేకుండా ఓయూకు వస్తానని చెప్పారని, కానీ పోలీస్ పహారా మధ్య వచ్చారని అన్నారు. ఇరిగేషన్‌పై పీపీటీని స్వాగతిస్తున్నా మని, పీపీటీపై అసెంబ్లీలో తమకూ సరిపడా అవకాశం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కడం, మైక్ కట్ చేయడం లాంటివి చేయవద్దని అన్నారు. ఎవరి వాదన నిజమో ప్రజలు తేలుస్తారని చెప్పారు. సీపీఐ, ఎంఐఎం, బీజేపీ కంటే తక్కువ సమయం బీఆర్ఎస్‌కు ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ప్రభుత్వం భయపడుతుందని, అవకాశం ఇస్తే అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్ బట్టలు విప్పుతామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం దాచిపెట్టిన అన్ని జీవోలను నాలుగు వారాలలోపు బహిర్గతం చేయాలని, పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తనది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదని, చీకటి జీవోల మాటున దొంగచాటుగా ఏం చేస్తున్నాడో బహిర్గతం చెయాలని ఆయన ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జీవోలు దాస్తూ డ్రామాలు చేస్తున్నదని హరీశ్‌రావు విమర్శించారు. ఆర్టీఐ సమాధానం ఆధారంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ తో ఆ డ్రామాలు బయటపడ బోతున్నాయని అన్నారు. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 జనవరి 1 వరకు అంటే మొత్తం 13 నెలల్లో ప్రభుత్వం 19,064 జీవోలు జారీ చేసిందని, వాటిలో కేవలం 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒక్క ఏడాదిలో 15,774 జీవోలు అంటే 82 శాతం జీవోలను దాచిపెట్టి ప్రభుత్వం ఏం చేస్తున్నట్లని హరీశ్‌రావు నిలదీశారు. 'రేవంత్ రెడ్డీ ఇదేనా మీరు చెప్పుకుంటున్న ప్రజా ప్రభుత్వం అని ప్రశ్నించారు.

## మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే పదివేల జరిమానా

ఈ సందర్భంగా పోలీసులకు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. నగరంలోని హాట్ స్పాట్లు, నేరప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం నుంచి నగరవ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 100 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తనిఖీల కోసం 7 ఎ÷–లాటూన్ల అదనపు పోలీస్ బలగాలు మోహరిస్తున్నట్లు వివరించారు సీపీ సజ్జనార్. మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10 వేల జరిమానా, 6 నెలల జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, వీలింగ్, రేసింగ్‌లపై జీరో టాలరెన్స్ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీలకు వెళ్లేవారు డెసిగ్నేటెడ్ డ్రైవర్ లేదా క్యాబ్ వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. పబ్‌లు, హోటళ్లలో వేడుకలకు డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి 1 గంట వరకే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు సీపీ సజ్జనార్. శబ్ద కాలుష్య నిబంధనలు ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్‌లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాలు, అశ్లీల నృత్యాలకు యాజమాన్యాలదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళల భద్రతకు 15 షీ టీమ్స్ మఫ్టీలో నిఘా ఉంటాయని వివరించారు. 2026 వేడుకలు తీపి జ్ఞాపకాలుగా మిగలాలని సీపీ సజ్జనార్ సూచించారు.

## కర్నాటకలో పరువు హత్య

### కూతరును చంపిన తండ్రి

బెంగళూరు,డిసెంబర్23 : కర్ణాటక హుబ్బళ్లిలో విషాద సంఘటన చోటు చేసుకుంది. తమ పరువు తీసిందన్న కోపంతో కూతురు గర్భవతి అని చూడకుండా ఆమెపై దాడి చేయడంతో చికిత్స పొందుతూ కన్నుమూసింది. ఈ దారుణ ఘటన ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టిస్తోంది. వీరాపుర గ్రామానికి చెందిన మాన్య పాటిల్ (19), వివేకానంద ఇద్దరూ డిగ్రీ చదువుతున్న సమయంలో ప్రేమించుకున్నారు. వివేకానంద అదే గ్రామానికి చెందిన దళిత యువకుడు. దాంతో తండ్రి గౌడ పాటిల్ వారి పెళ్లికి నిరాకరించాడు. అంతేకాదు ఆ సామాజిక వర్గానికి చెందిన యువకుడిని ప్రేమిస్తే మన పరువు పోతుందని.. అందరూ చావాల్సిందే అని బెదిరించాడు. కానీ, మాన్య మాత్రం తన ప్రియుడిని జూన్ 19న ఒక ఆలయంలో పెళ్లి చేసుకుంది. అనంతరం ఇద్దరూ పోలీసులను ఆశ్రయించారు. ఈ క్రమంలోనే మాన్య తల్లిదండ్రులను స్టేషన్ కి పిలిచి రాజీ కుదిర్చారు పోలీసులు. కొత్త జంట హవేరీ జిల్లాలో కాపురం పెట్టారు. ఏడు నెలల నుంచి ఎలాంటి గొడవలు లేకపోవడంతో తన తల్లిదండ్రులు అంతా మర్చిపోయారని భావించింది మాన్య. ప్రస్తుతం మాన్య ఆరు నెలల గర్భవతి. హాస్పిటల్‌లో చూపించుకునేందుకు దంపతులు తిరిగి గ్రామానికి వచ్చారు. తన పరువు తీసి అత్తామామ వద్ద ఉన్న విషయం తెలుసుకున్న మాన్య తండ్రి కోపంతో రగిలిపోయాడు. తన బంధువులు వీరన గౌడ మహదేవ గౌడ పాటిల్, అరుణ్ గౌడ పాటిల్‌తో వెళ్లి మాన్య అత్తమామ, భర్తపై పైపులు, రాడ్లతో దాడి చేశారు. వాళ్లను కొట్టవొద్దని అడ్డువచ్చిన మాన్యపై కూడా దారుణంగా దాడి చేయడంతో తీవ్ర గాయపడింది. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించగా.. చికిత్సపొందుతూ కన్నుమూసింది. భర్త, అత్తమామలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం నిందితులు అరెస్ట్ చేశారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ బలం

ఇక్కడ ఖాళీగా ఎవరూ లేరని ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో జరిగాయని, అన్ని విషయాలు ప్రజలకు వివరించినప్పటికీ కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన 85 శాతం మంది సర్పంచులను ప్రజలే గెలిపించి ఆశీర్వదించారని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల్లో పక్కకు కూర్చోబెట్టిన ప్రజలే, తాజా సర్పంచ్ ఎన్నికల్లో ఇంకా పెద్ద మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రైజింగ్‌లో ఉందని, దేశవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు, ప్రముఖులు రాష్ట్రానికి వస్తూ ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్న సమయంలో, తాము కనిపించకుండా పోతామన్న భయంతోనే కొందరు నేతలు బయటకు వచ్చి విమర్శలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రజలే వారికి తగిన సమాధానం చెబుతారని స్పష్టం చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో వ్యవసాయానికి, గృహ అవసరాలకు నాణ్యమైన విద్యుత్ అత్యవసరమని, అందుకే పాత పినపాక పరిసర గ్రామాలకు అవసరమైన మూడు సబ్ స్టేషన్‌లకు ఒకేసారి శంకుస్థాపన చేయడం పండుగ వాతావరణంగా మారిందని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 86,290 గృహ విద్యుత్ వినియోగదారులు ఉండగా, అందులో 55,885 మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పొందుతున్నారని, అంటే 66 శాతం మంది ఉచిత విద్యుత్ లబ్ధిదారులని తెలిపారు. ఈ పథకాల కోసం ఒక్క సత్తుపల్లి నియోజకవర్గంలోనే 123 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని వివరించారు. గత పాలకులు పది సంవత్సరాల పాటు మహిళలకు వడ్డీ లేని రుణాలను పక్కన పెట్టారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే మహిళా సంఘాలకు 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించిందని తెలిపారు. రాష్ట్రంలోని 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తున్నామని, ఇందుకు 13,500 కోట్లు ప్రభుత్వం భరిస్తోందని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ పేరిట మాటలు చెప్పిన గత ప్రభుత్వానికి భిన్నంగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయలు వెచ్చించి ఇళ్లు నిర్మిస్తోందని తెలిపారు. మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు కేటాయించామని చెప్పారు. వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం ప్రతి సంవత్సరం 12,500 కోట్లు రైతుల పక్షాన విద్యుత్ శాఖకు చెల్లిస్తున్నామని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రతి సంవత్సరం ఉద్యోగాల భర్తీ చేపడుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు.

### తెలంగాణకు స్పష్టమైన విజన్

## తెలంగాణ రైజింగ్

స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.


## కాంగ్రెస్‌ది పక్కా మాఫియా పాలన

హైదరాబాద్ : తెలంగాణలో నడుస్తోంది ప్రజా పాలన కాదు.. పక్కా మాఫియా పాలన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నాడు ఎన్నికల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద బాంబులు వేశారని.. నేడు ఇసుక మాఫియా కోసం ఏకంగా చెక్ డ్యామ్‌ల మీద జెలటిన్ స్టిక్స్‌తో బాంబులు వేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ ఇది మానవ నిర్మిత విధ్వంసం అని మొత్తుకుంటున్నా, ఈ 'చిట్టి నాయుడి' ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని అన్నారు. డ్రిల్లింగ్ మెషీన్లతో హోల్స్ చేసి, జెలటిన్ స్టిక్స్ పెట్టి పేల్చారని ఆయన సాక్ష్యాలతో సహా నిరూపించారని అన్నారు.ఇసుకను దోచుకోవడానికి అడ్డుగా ఉన్నాయని, కోట్ల రూపాయల ప్రజా ధనంతో కట్టిన చెక్ డ్యామ్‌లను డైనమైట్లు పెట్టి పేల్చేస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇది ప్రభుత్వమా లేక గ్యాంగ్ స్టర్ల అడ్డాయా అని నిలదీశారు. భూగర్భ జలాలు పెరగాలని మేం చెక్ డ్యామ్‌లు కడితే.. వాటిని కూల్చివేసి రైతుల పొలాలను ఎడారిగా మారుస్తున్నారని మండిపడ్డారు. మీ ఇసుక కాంట్రాక్టర్ల లాభాల కోసం తెలంగాణ రైతాంగం బలి కావాలా అని ప్రశ్నించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కూలిపోయాయని కట్టుకథలు అల్లిన కాంగ్రెస్ మంత్రులకు రాజేంద్ర సింగ్ రిపోర్ట్ చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు మీ సమాధానం ఏంటి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. అభివృద్ధి చేయడం చేతకాదు కానీ, ఉన్న ఆస్తులను కూల్చడంలో మీరు సిద్ధహస్తులని విమర్శించారు. తెలంగాణ ఆస్తులపై బాంబులు వేస్తున్న మాఫియా వెనుక ఉన్న అసలు దొంగలను బయటపెట్టండని డిమాండ్ చేశారు. రాజేంద్ర సింగ్ డిమాండ్ చేసినట్లు పీపుల్స్ ఎంక్వైరీ కమిషన్ వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఈ బాంబుల సెగ మీ కుర్చీ దాకా రావడం ఖాయమని హెచ్చరించారు. కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల అజ్ఞానంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నల్లగొండ జిల్లా వేదికగా సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి నదీ జలాల అంశంపై ఎలాంటి అవగాహన లేదని విమర్శించారు. నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులపై కేటీఆర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నీళ్లపై కనీస అవగాహన లేదని విమర్శించారు. ఇటీవల జరిగిన ఒక మీడియా సమావేశంలో నీళ్ల గురించి అడిగిన ప్రశ్నలకు 'నేను ప్రిపేరయ్యి రాలేదు, రేపు వచ్చి సమాధానం చెప్తా' అని తప్పించుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. మరో మంత్రి గురించి చెబుతూ 'వాటర్‌లో నీళ్లు' అని మాట్లాడే అజ్ఞాని అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు, సాగునీటి అవసరాలు తెలియని వాళ్లు అడ్డదారిలో అధికారంలోకి వచ్చి హూంకరిస్తున్నారని, అబద్ధాలు చెప్పి గందరగోళం సృష్టించడం తప్ప వారికి ప్రజలపట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ గర్జిస్తుంటే, దానికి సమాధానం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం అశ్రద్ధ చేస్తోందని ఆరోపించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తిచేయలేక ఈ రెండేళ్లుగా కాలయాపన చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. డీపీఆర్ (ఆఖఖీ) పంపడంలో విఫలమవడమే కాకుండా, ప్రాజెక్టుల పరిధిని కుదిస్తూ తెలంగాణ ప్రయోజనాలకు గండికొడుతున్నారని విమర్శించారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగానికి కృష్ణా జలాల్లో న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని స్పష్టంచేశారు. సాగునీటి అంశంపై కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం తడబడుతోందని, ప్రజల దృష్టిని మళ్లించడానికి బెదిరింపులకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఇలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ భయపడదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

## అందరిలోనూ క్వాంటమ్ టెక్నాలజీపై ఆలోచన

వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడింది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోంది. విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం అని చంద్రబాబు వివరించారు. సక్సెస్ అయిన ఫార్ములానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ తెరపైకి తీసుకువచ్చారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేస్తూ ఎలాంటి ప్రణాళికలు రచించారో... ఇప్పుడు క్వాంటం, ఏఐను ప్రమోట్ చేయడానికి అదే స్ట్రాటజీని అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాలు, జాతీయ స్థాయిలో తీసుకున్న పాలసీలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతను ముఖ్యమంత్రి సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీ కంపెనీలకు అవసరమైన నిపుణులను, ఉద్యోగులను అందించేందుకు పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీలను చంద్రబాబు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు విభజిత ఏపీలో క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న హ్యూమన్ రిసోర్సెస్‌ను బిల్డప్ చేస్తున్నారు. ఓవైపు క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలను రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తూనే... మరోవైపు ఏఐ, క్వాంటం నిపుణులుగా యువతను సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఏపీ నుంచి 50 వేల మంది ఏఐ, క్వాంటం నిపుణలను తీర్చిదిద్దేలా సీఎం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖను ఏఐ హబ్, అమరావతిని క్వాంటం వ్యాలీగా రూపొందించేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఉమ్మడి రాష్ట్రంలో తాను అనుసరించిన పాలసీనే ఏపీ డెవలప్‌మెంట్ కోసం సీబీఎన్ మళ్లీ అమలు చేస్తున్న పరిస్థితి. రాష్ట్రంలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏఐ, క్వాంటం నిపుణులను అందించేలా ఏపీలో ఎకో సిస్టంను చంద్రబాబు తయారు చేస్తున్నారు. మరికొన్ని నెలల్లో ఏపీకి క్వాంటం కంప్యూటింగ్ మెషిన్ రానుంది. మరో ఎడెనిమిది నెలల్లో క్వాంటం వ్యాలీలో క్వాంటం టవర్లు సిద్ధం కానున్నాయి. ప్రణాళికల్లో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా టెక్ స్టూడెంట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున క్వాంటం టాక్ నిర్వహించారు. చంద్రబాబు నిర్వహించిన క్వాంటం టాక్ కార్యక్రమంలో టెక్ స్టూడెంట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ అభిప్రాయాలను, ఆలోచనలను సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు. క్వాంటం, ఏఐ రంగాలను ఏపీలో ఎలా అభివృద్ధి చేయాలనే అంశంపై విద్యార్థులకు సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పాలసీలు, అభివృద్ధి కార్యక్రమాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువత ఆలోచన చేయాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు.

## ఆన్‌లైన్ ట్రేడింగ్ పట్ల జాగ్రత్త పడాలి



మోసానికి గురై సుమారు 8.10 కోట్లు పోగొట్టుకున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. 2 నెలల పాటు మోసగాళ్ల వలకు చిక్కి.. స్నేహితులు, బంధువుల వద్ద సుమారు రూ.7.5 కోట్ల మేర అప్పుగా తీసుకున్నారని తెలిపారు. తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికిలోనై చివరకు ఆత్మహత్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. సైబర్ పెట్టుబడి మోసాల వల్ల కలిగే భయంకర పరిణామాలను ఈ ఉదంతం తెలియజేస్తోందని పేర్కొన్నారు. కాబట్టి ప్రజలు నిర్ధారణ కాని పెట్టుబడి ప్లాట్‌ఫారాలకు దూరంగా ఉండాలని, ఆన్‌లైన్‌లో లాభాలను చూపించే ప్రకటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని హైదరాబాద్ సిటీ సైబర్‌క్రైమ్ పోలీసులు పౌరులకు సూచించారు. ఫేస్‌బుక్, టెలిగ్రామ్, వాట్సప్‌లో తెలియని వ్యక్తి నుంచి ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌గా నటిస్తూ సందేశం వస్తుంది. తొలుత నమ్మకం కలిగించి, ఆపై త్వరగా లాభాలు వచ్చే ట్రేడింగ్ అవకాశాలను పరిచయం చేస్తాడు. ఆరంభంలో తక్కువ మొత్తంతో పెట్టుబడి పెట్టాలని చెబుతారు. వాట్సప్‌లో నిరంతరం మార్గదర్శనం చేస్తూ నిజమైన ట్రేడింగ్ జరుగుతున్నట్టు భ్రమ కలిగిస్తారు. పెట్టుబడి తర్వాత బాధితుడికి మోసపూరితంగా రూపొందించిన ప్లాట్‌ఫారమ్‌లో నకిలీ లాభాలు చూపిస్తారు. అవి నిజమైన లాభాలేనని బాధితుడు నమ్మేలా చేస్తారు. బాధితుడు డబ్బు విత్‌డ్రా చేయాలనగానే.. ట్యాక్స్, కరెన్సీ కన్వర్షన్, విత్‌డ్రాయల్ ఫీజులు, కంప్లయెన్స్ ఛార్జీల వంటి పేర్లతో చెల్లింపులు అడుగుతారు. ఇలా చెల్లించిన ప్రతిసారీ కొత్త కారణం చెప్పి మరిన్ని డబ్బులు డిమాండ్ చేస్తారని హెచ్చరించారు. బాధితుడు సందేహించగానే లీగల్ యాక్షన్ తీసుకుంటామని, లేదా వాలెట్ ఫ్రీజ్ అవుతుందని భయపెడతారు. బాధితుడు మరింత చెల్లిస్తూనే ఉంటాడే తప్ప.. సొమ్ము విత్‌డ్రా ఎప్పటికీ జరగదు. అప్పటికి గానీ అది సైబర్ మోసమని బాధితులు తెలుసుకోలేకపోతున్నారని హెచ్చరించారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు గ్యారంటీగా వస్తాయని చెప్పేవారిని విశ్వసించొద్దు. పెట్టుబడులకు ఎల్లప్పుడూ రిస్క్ ఉంటుందన్నారు. బ్యాంక్ అకౌంట్ నంబర్లు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, యూపీఐ పిన్‌లు వంటివి ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు.

## 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా యూరియా యాప్

ఆదిలాబాద్ జిల్లాలో 897, జనగామ జిల్లాలో 5150, మహబూబ్ నగర్ 3741, నల్లగొండ 3618 మరియు పెద్దపల్లి జిల్లాలోని 6289 మొత్తం 19695 మంది రైతులు ఈ యాప్ ద్వారా యూరియాను తమ సమీప డీలర్ దగ్గర 60,510 యూరియా బస్తాలు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా 217 మంది కౌలు రైతులు కూడా 678 యూరియా బస్తాలు ఈ యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని, మొదటి రోజు అక్కడక్కడ తలెత్తిన సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రైతులు కూడా ఈ యాప్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని, వారికి వారి ఊరిలో ఏ డీలర్ దగ్గర ఎంత స్టాక్ ఉందో తెలుస్తుందని, తద్వారా వారు బుక్ చేసుకొని, వారికి నచ్చిన సమయంలో షాప్ వద్దకు వెళ్లి ఒటిపి చూపించి కొనుగోలు చేసారని తెలిపారు. ఈ రెండు రోజుల్లో యాప్ విజయవంతం కావడంతో, ఈ యాప్ ను మరికొన్ని రోజులు పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి సిద్ధం కావాల్సిందిగా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ రోజు రైతునేస్తం కార్యక్రమంలో కూడా రైతులకు యాప్ పై గల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ రబీ సీజన్ కు గాను రాష్ట్రానికి ఇప్పటికే 5.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని, యూరియా వినియోగం అధికంగా ఉండే జనవరి, ఫిబ్రవరి నెలలకు గాను సరిపడ యూరియాను ముందస్తుగానే తెప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

## పివి సేవలు చిరస్మరణీయం

### నివాళి అర్పించిన కెటిఆర్

హైదరాబాద్,డిసెంబర్23 : నవభారత నిర్మాత, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావు భారతదేశానికి గర్వకారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. భారత ప్రధానిగా, ఆర్థికవేత్తగా, రాజనీతిజ్ఞుడిగా, సంస్కరణశీలిగా, బహుభాషా కోవిదుడిగా భారతరత్న పీవీ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఆయన నివాళులర్పించారు. ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేస్తూ.. పీవీ నరసింహా రావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు చరిత్రాత్మకమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. పీవీ నరసింహా రావును బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని గుర్తుచేశారు. పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని.. నెక్లెస్ రోడ్‌కి, వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టింది.. వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. పీవీ నరసింహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపిందన్నారు. పీవీ కూతురిని ఎమ్మెల్సీగా గౌరవించిందన్నారు.

## కెటిఆర్, హరీస్‌లకు నోటీసులంటూ లీకులు

### లీకు వీరుడు రేవంత్ అంటూ జగదీశ్ రెడ్డి విమర్శలు

నల్లగొండ,డిసెంబర్23 : ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, సీనియర్ నేత హరీష్ రావుకు నోటీసులు ఇవ్వనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి లీకులు ఇవ్వడంపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు నోటీసులు ఇస్తామని రేవంత్ రెడ్డి లీకు ఇచ్చిందని జగదీశ్‌రెడ్డి చెప్పారు. వాడు ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి రోజు నుంచి ఫోన్ ట్యాపింగ్ గురించి ఏడుస్తున్నాడని మాజీ మంత్రి విమర్శించారు. కరెంట్ గురించి ఇలాగే ఏడ్చిండని, దానికి సంబంధించిన రిపోర్టు రాగానే సిగ్గుతో మడిచి కనబడని చోట పెట్టుకున్నడని అన్నారు. 'కేసీఆర్ మల్లెపూవు లాగ ఉన్నాడురా.. కాంగ్రెస్, బీజేపీల కంటే గొప్పగా 24 గంటలు కరెంట్ ఇచ్చిండు' అని రిపోర్టులో వచ్చిందని ఆయన గుర్తుచేశారు. కాళేశ్వరం మీద కూడా రేవంత్ ఏడ్చిండని, కానీ కోర్టు దాన్ని రిపేర్ చేయిరా అని చెప్పిందని అన్నారు.

## మాజీ ప్రధాని పివికి సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,డిసెంబర్23(ఆర్ఎన్ఎ):భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆర్థిక సంస్కరణల దార్శనికుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు అని సిఎం అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపిన అపూర్వ మేధావి, బహుభాషా పండితుడిగా, పరిపాలనలో ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. తెలంగాణ బిడ్డగా దేశ ప్రధానిగా ఎదిగి, ప్రపంచ పటంలో భారతదేశానికి గౌరవం పెంచిన మహనీయుడని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.

# దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి

### నామినేటెడ్ పద్ధతిలో భర్తీకి సర్కార్ యత్నం

### ఓటు వేసే సమయమొస్తే రైతులు కర్రుకాల్చి వాతలకు సిద్ధం

### నల్లగొండలో సర్పంచ్‌ల తో సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



నల్లగొండ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన '420' హామీలను అమలు చేయలేక, ప్రజలకు ముఖం చూపించలేక సహకార ఎన్నికల నిర్వహణ నుంచి తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కారు నామినేటెడ్ పద్ధతిలో 'సహకార' పదవులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఓటేసే అవకాశం ఇస్తే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయయని అన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను కూడా ప్రభుత్వం భయంతోనే వాయిదా వేస్తోందని విమర్శించారు.నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్నట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా భయపడేది లేదని, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగవద్దని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మంత్రులకు సాగునీటిపై కనీస అవగాహన లేదని, అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ప్రభుత్వానికి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో జరిగిన సర్పంచులు, వార్డ్ మెంబర్‌ల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన..

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తిచేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా ఈ ప్రభుత్వం పూర్తిచేయలేదని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ గర్జిస్తున్నారని, ఆయన గర్జనకు సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి కేసుల పేరుతో నిరాధారమైన లీకులు ఇస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిజంగానే మేలుచేసి ఉంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేదని, కానీ ఓటమి భయంతో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. నామినేటెడ్ పద్ధతిపై ఆయన ధ్వజమెత్తారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి భయంతో ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లడంలేదని, నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేస్తూ కాలక్షేపం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలు పెడితే రైతులు తగిన బుద్ధి చెబుతారనే భయం ముఖ్యమంత్రిలో ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయదారులు, కూలీలు ప్రభుత్వంపై తీవ్ర కోపంతో ఉన్నారని, ఆ ప్రభావం ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. రైతుబంధు, కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల భరోసా వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్‌పై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే.. రైతులకు మంచి చేశామన్న నమ్మకం ఉంటే.. సహకార ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు. ఎన్నికల నుంచి కాంగ్రెస్ ఎన్ని రోజులు తప్పించుకున్నా, ప్రజాక్షేత్రంలో ఆ పార్టీని నిలదీయడం ఖాయమని కేటీఆర్ స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల చిత్తశుద్ధితో ఉంటే వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ కేవలం కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే, కేసుల గురించి వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకు రావాలని, ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. హోంమంత్రి కూడా ఆయనే కాబట్టి ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు. ప్రజా ప్రయోజనాలకంటే కేవలం కేసుల చుట్టూనే ప్రభుత్వాన్ని తిప్పుతున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటు మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, నాయకులు చెరుకు సుధాకర్, ఒంటెద్దు నరసింహారెడ్డి, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.

# బంగారం వెండి ధరలు మరంత దూకుడు

### భారీగా పెరిగిన ధరలు

హైదరాబాద్ : పసిడి ధరల పరుగు అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతోంది. రోజురోజుకూ పెరగడమే తప్ప తగ్గడం జరగడం లేదు. దేశీయంగా సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒక్కరోజులోనే రూ.2,650 మేర పెరిగి రూ.1,40,850కు చేరింది. సోమవారం 99.9 స్వచ్ఛత కలిగిన పసిడి రూ.1,38,200గా ఉంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం సాయంత్రానికి 10 గ్రాముల ధర రూ.1,40,820 పలుకుతోంది. ఈ ఒక్క ఏడాదిలోనే బంగారం రూ.61,900 పెరిగింది. 2024 డిసెంబర్ 31న 10 గ్రాముల పసిడి రూ.78,950గా ఉండగా.. నేడు 78 శాతం పెరిగి రూ.1.50 లక్షల దిశగా దూసుకెళ్తోంది.మరోవైపు వెండి కూడా సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. దిల్లీలో కిలో వెండి ధర ఒక్కరోజులోనే రూ.2,750 పెరిగి రూ.2,17,250కి చేరింది. ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలో వెండి దాదాపు రూ.1,27,550 పెరిగింది. గతేడాది డిసెంబర్ 31 నాటికి కిలో వెండి ధర రూ.89,700గా ఉంది. అంటే దాదాపు 142.2 శాతం వృద్ధి నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సు 4,500 డాలర్లకు సమీపించడంతో దేశీయంగా అదే స్థాయిలో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి సైతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు తొలిసారి 70 డాలర్ల మార్కు దాటింది.వచ్చే ఏడాది మరోసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత పెడుతుందన్న అంచనాలతో సురక్షిత పెట్టుబడి సాధనాలుగా మదుపర్లు భావిస్తుండడంతో బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. దీనికి భౌగోళిక అనిశ్చితులు కూడా తోడయ్యాయని పేర్కొన్నారు. అమెరికా మూడో త్రైమాసికానికి సంబంధించి వెలువడే రెండో అంచనాలపై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉందని అనలిస్టులు చెబుతున్నారు. అమెరికా ఆర్థిక పరిస్థితిపై అంచనాలతో పాటు, ఫెడరల్ రిజర్వ్ భవిష్యత్ నిర్ణయాలపై ఇది ప్రభావం చూపుతుందని పేర్కొంటున్నారు.

# నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు

### ఏపీ వ్యాప్తంగా ఒకే తరహా బ్యాంక్ గ్యారెంటీలు

### అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి,డిసెంబర్23 వివిధ జిల్లాల్లో నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచనలు ఇచ్చారు. ఏపీ వ్యాప్తంగా ఒకే తరహా బ్యాంక్ గ్యారెంటీలు ఇచ్చేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. ధాన్యం కొనుగోళ్లతో సహా వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు సీఎం చంద్రబాబు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు విధానం మేరకు తక్షణమే చర్యలు ఉండాలని నిర్దేశిరచారు. రైతుల దగ్గర ధాన్యం కొనుగోళ్లు చేసే మిల్లర్లు ఎక్కడా అక్రమాలకు పాల్పడకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. మరోవైపు.. ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం టెక్నాలజీ కోర్సులు ఉండాలని దిశానిర్దేశర చేశారు. పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశానికి ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు విడతల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. 7,8,9 తరగతులు చదివే విద్యార్థులకు క్వాంటంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2026 జనవరి చివరిలో స్టూడెంట్స్ పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఆ సమ్మిట్‌లో విద్యార్థులు తమ ఇన్నోవేషన్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేద్దామని సీఎం చంద్రబాబు సూచించారు.

# ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్

### వరదలు,పారిశ్రామిక ప్రమాదాల నివారణపై దృష్టి

### సమన్వయంతో ముందుకు సాగిని వివిధ శాఖలు

హైదరాబాద్,డిసెంబర్23 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ సహకారంతో, వరదలు,పారిశ్రామిక ప్రమాదాల ప్రతిస్పందన అంశాలపై 22 డిసెంబర్ న తొలిసారిగా రాష్ట్ర స్థాయి మాక్ ఎక్సర్‌సైజ్‌ను నిర్వహించింది. ఇటీవలి సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో అనూహ్యమైన ,వివరణలేని వాతావరణ మార్పులు చోటుచేసుకుంటూ, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అకస్మాత్తుగా భారీ వర్షాలు ,ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. అదేవిధంగా, ఇటీవల కాలంలో రాష్ట్రం కొన్ని ప్రధాన పారిశ్రామిక ప్రమాదాలకు కూడా సాక్ష్యంగా నిలిచింది. వరదలకు గురయ్యే ప్రాంతాల ఆధారంగా ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌ను 12 జిల్లాల్లో ఖమ్మం, వరంగల్, కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, హైదరాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి మరియు హనుమకొండలో నిర్వహించారు. ప్రధాన పారిశ్రామిక ప్రాంతాల ఆధారంగా ఈ మాక్ ఎక్సర్‌సైజ్‌ను 5 జిల్లాల్లో సంగారెడ్డి, మెడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, నల్గొండ అలాగే హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్వహించారు. మాక్ ఎక్సర్‌సైజ్‌ల ప్రధాన లక్ష్యాలు రాష్ట్రం, జిల్లాలు మరియు వివిధ శాఖల సన్నద్ధతను పరీక్షించి మరింత బలోపేతం చేయడం, ఇన్సిడెంట్ రెస్పాన్స్ సిస్టమ్‌ను కార్యరూపంలోకి తేవడం, శాఖల మధ్య సమన్వయం మరియు అత్యవసర మద్దతు విధుల ప్రభావాన్ని అంచనా వేయడం, అలాగే జిల్లా కలెక్టర్లు మరియు ఇతర ఏజెన్సీల పాత్రలపై స్పష్టత కల్పించడం జరిగింది. మాక్ ఎక్సర్‌సైజ్‌లు వరద ప్రమాద హెచ్చరిక సంకేతాలు అత్యవసర విధానాలపై మెరుగైన అవగాహనను కల్పించాయి. ముందస్తు హెచ్చరిక,సమాచార వ్యవస్థల ప్రభావాన్ని పరీక్షించి లోపాలను గుర్తించారు. శాఖలు,స్పందన బృందాల పాత్రలు, బాధ్యతలు మరింత స్పష్టంగా అవగాహనకు వచ్చి సమన్వయం మెరుగుపడింది. సకాలంలో ప్రజలను తరలించడం, సురక్షిత తరలింపు మార్గాలు మరియు ఆశ్రయాలను గుర్తించడం ఎంత ముఖ్యమో ఈ వ్యాయామాలు హైలైట్ చేశాయి. అత్యవసర స్పందన బృందాలు, పరికరాలు, రక్షణ వనరుల సన్నద్ధతను అంచనా వేశారు. శాఖల మధ్య మెరుగైన సమన్వయం అవసరమని, వరదల సమయంలో ప్రజల అవగాహన మరియు సహకారం ఎంత ముఖ్యమో స్పష్టం అయింది. మానవ వనరులు, పరికరాలు మరియు లాజిస్టిక్స్‌లో ఉన్న లోపాలను గుర్తించి, మెరుగుదల ప్రణాళికలకు దోహదపడింది. సన్నద్ధత కొనసాగించడానికి క్రమం తప్పని శిక్షణలు మరియు మాక్ డ్రిల్లుల అవసరాన్ని పునరుద్ఘాటించింది. వాస్తవ వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్పందన బృందాలు మరియు సంబంధిత వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. పారిశ్రామిక ప్రమాదాల మాక్ ఎక్సర్‌సైజ్‌ల నుంచి కూడా అనేక పాఠాలు నేర్చుకున్నారు. ముఖ్యంగా అగ్నిప్రమాదాలు మరియు రసాయన ఘటనల సమయంలో సమీప పరిశ్రమల మధ్య పరస్పర సహాయం అవసరం, మానవ వనరులు, పరికరాలు మరియు నైపుణ్యాలను పంచుకోవడం ద్వారా స్పందన సమయాన్ని, నష్టాలను తగ్గించవచ్చని గుర్తించారు. అగ్నిమాపక శాఖ, పోలీస్ మరియు వైద్య సేవల వంటి బాహ్య ఏజెన్సీలతో మెరుగైన సమన్వయం అవసరమని హైలైట్ చేశారు. శిక్షణ, మానవ వనరులు మరియు అత్యవసర వనరుల్లో ఉన్న లోపాలను గుర్తించారు. మాక్ ఎక్సర్‌సైజ్‌లు తెలంగాణ అగ్నిమాపక, విపత్తు స్పందన, అత్యవసర మరియు పౌర రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మన్ పర్యవేక్షణలో, లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహల్ మార్గదర్శకత్వంలో, వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖలు, జిల్లా కలెక్టర్లు, అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు, వాలంటీర్లు ,ఇతర ఏజెన్సీలు పాల్గొన్నాయి.

# రవాణాశాఖ డిప్యూటి కమిషనర్ కిషన్ నాయక్ అరెస్ట్

### రూ.12కోట్లకు పైగా విలువైన ఆస్తుల గుర్తింపు

హైదరాబాద్,డిసెంబర్23 : రవాణాశాఖ మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్ కిషన్ నాయక్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఉదయం 5గంటల నుంచి సోదాలు నిర్వహించిన అధికారులు రూ.12కోట్లకు పైగా విలువైన ఆస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలు, డాక్యుమెంట్స్, బంగారం స్వాధీనం చేసుకున్నట్టు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాల్లో అక్రమ ఆస్తులను గుర్తించామన్నారు. హైదరాబాద్‌లో ఆరు చోట్ల, నిజామాబాద్‌లో మూడు చోట్ల, నారాయణఖేడ్‌లో 3 చోట్ల సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. నారాయణఖేడ్‌లో 30 ఎకరాలు, నిజామాబాద్‌లో 10 ఎకరాల భూమికి సంబంధించి అక్రమ ఆస్తులను గుర్తించినట్లు వెల్లడించారు. పాట్ మార్కెట్ లోని అజిత్ గోల్డ్ దుకాణంలో కిషన్ నాయక్ పేరిట ఉన్న బంగారాన్ని తీసుకువచ్చి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒక కిలో బంగారంతో పాటు, నిజామాబాద్‌లో లహరి అంతర్జాతీయ హోటల్, అపార్ట్‌మెంట్లకు సంబంధించిన పత్రాలను గుర్తించారు. డాక్యుమెంట్ విలువ ప్రకారం రూ.12 కోట్ల పైగా అక్రమ ఆస్తులు గుర్తించామని, బహిరంగ మార్కెట్లో వాటి విలువ రెండింతలు ఉండవచ్చని ప్రాథమికంగా అంచనాకు వచ్చామన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని అతని బంధువు విజయ్ ఇంట్లో పలు డాక్యుమెంట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. కిషన్ నాయక్ కస్టడీలోకి తీసుకొని మరిన్ని వివరాలు తెలుసుకుంటామని ఏసీబీ అధికారులు చెబుతున్నారు.

# మాట తూలిన నటుడు శివాజీ

### విమర్శలు రావడంతో క్షమాపణలు

హైదరాబాద్,డిసెంబర్23 : స్త్రీల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు దుమారం చెలరేగడంతో క్షమాపణలు చెప్పారు. మంచి మాటలు చెప్పే ఉద్దేశంలో రెండు అసభ్య పదాలు దొర్లాయని, వాటి వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. హీరోయిన్‌ల అందం వాళ్లు వేసుకునే డ్రెస్‌లోనే ఉంటుందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదిక వీడియో విడుదల చేశారు. ఇటీవల పలువురు హీరోయిన్స్ ఇబ్బంది పడిన సందర్భాన్ని ఉద్దేశిస్తూ 'దండోరా' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడాను. నాలుగు మంచి మాటలు చెబుతూనే రెండు అసభ్య పదాలను ఉపయోగించా. వాటి వల్ల ఎవరికైనా మనోభావాలు దెబ్బ తింటాయి. నేను మాట్లాడింది అమ్మాయిలందరినీ ఉద్దేశించి కాదు. 'బయటకు వెళ్లినప్పుడు మంచి దుస్తులు వేసుకుని ఉంటే మీకు ఈ ఇబ్బంది ఉండేది కాదేమోనమ్మా' అనే ఉద్దేశం తప్ప, ఎవరినీ అవమాన పరచాలని కాదు. ఏదైనా రెండు అసభ్య పదాలు దొర్లాయి. అందుకు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నా. స్త్రీ అంటే శక్తి. నేను అమ్మవారిగా భావిస్తా. ప్రస్తుత సమాజంలో మహిళను తక్కువగా చూస్తున్నారు. అటువంటి అవకాశం ఇవ్వవద్దని చెప్పే ఉద్దేశంతో ఊరి భాష మాట్లాడా. ఆ పదాలు దొర్లకుండా ఉంటే బాగుండేది. ఒకటి మాత్రం చెబుతున్నా, మంచి చెప్పాలనే ఉద్దేశం తప్ప, ఇందులో ఎవరినీ అవమానపరచాలని, కించపరచాలని ఉద్దేశం నాకు లేదు. ఇండస్ట్రీలో మహిళల మనోభావాలు దెబ్బతిని ఉంటే మీ అందరికీ మరోసారి క్షమాపణలు అంటూ ఎక్స్‌వేదికగా నటుడు శివాజీ తెలిపారు.

# ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

### ఈ నెలాఖరు నుంచే కుటుంబ సర్వే

### ప్రజల సమగ్ర వివరాలు సేకరణ

### ప్రభుత్వ పథకాల పారదర్శక అమలుకు నిర్ణయం



అమరావతి,డిసెంబర్23 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ వ్యాప్తంగా ఈనెలాఖరు నుంచి సమగ్ర కుటుంబ సర్వే చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రతి కుటుంబం వివరాలు సేకరించనుంది. ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా సమగ్ర సర్వే నిర్వహణ చేయనుంది. సంక్షేమ పథకాలు, ప్రభుత్వం అందించే ప్రయోజనాలు అమలు కోసం ఈ సర్వే చేయనుంది. రాష్ట్రంలోని ప్రతి ఇంటి వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో ఖచ్చితంగా నమోదు చేసేలా చూడటం ఈ సర్వే లక్ష్యం. అర్హులైన అన్ని కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు, సేవలను సకాలంలో అందించడానికి ఈ సర్వే చేస్తోంది. అలాగే ఈ సర్వే ద్వారా ప్రజాసేవల పంపిణీ సామర్థ్యాన్ని మెరుగుపరచనుంది. డిసెంబర్ నెల చివరి వారం నుంచి ఏకీకృత కుటుంబ సర్వే ప్రారంభం కానుంది. గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామ సచివాలయాలు, పట్టణ ప్రాంతాల్లోని వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఈ సర్వే చేయనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబ ప్రస్తుత పరిస్థితిని ధ్రువీకరించడానికి, నవీకరించడానికి ప్రభుత్వ సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి అర్హత కలిగిన ఏ కుటుంబం లేదా వ్యక్తి తప్పించుకోకుండా చూడటమే ఈ సర్వే ముఖ్య లక్ష్యం. ఖచ్చితమైన నూతనంగా తీసుకున్న కుటుంబ రికార్డులు ప్రభుత్వ ధ్రువపత్రాలు, ఆమోదాలను జారీ చేయడానికి సమయం ఆదా అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సర్వే ద్వారా వచ్చిన సమాచారం ఆధారంగా అన్ని విభాగాల్లో అనవసరంగా ఉన్న వాటిని ధ్రువీకరించాల్సిన అవసరం ఉండదు. ప్రభుత్వ సమాచారం ఖచ్చితత్వం, పరిపూర్ణతను మెరుగుపరచడం ఈ సర్వే ముఖ్య ఉద్దేశ్యం. కుటుంబ వివరాలను నేరుగా ఇంటి దగ్గర నవీకరించడం ద్వారా ప్రభుత్వ విధానాలను, పథకాలను మరింత సమర్థవంతంగా ప్లాన్ చేసి అమలు చేసే అవకాశం ఉందని అనుకుంటుంది. సర్వే నిర్వహించడం ద్వారా భవిష్యత్తు సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనను మెరుగుపరచడానికి అవకాశం ఉంటుందని భావిస్తోంది. ప్రభుత్వ సిబ్బంది ఈ సర్వేను ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా నిర్వహించనున్నారు. తద్వారా సమాచారం త్వరగా, ఖచ్చితంగా నమోదు చేయనున్నారు. సాధ్యమైన ప్రాంతాల్లో ఇప్పటికే నమోదైన రికార్డులను, సమాధానాలను ముందస్తుగా పూర్తి చేయడానికి ఉపయోగిస్తారు. తద్వారా ప్రతి కుటుంబానికి పట్టే సమయం తగ్గనుంది. ఆధార్ ప్రామాణీకరణను ఉపయోగించి గుర్తింపు ధ్రువీకరణను సురక్షితంగా నిర్వహిస్తారు. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని కాపాడుతూ రికార్డులు సరైనవని నిర్ధారించనుంది. ప్రభుత్వ పాలన మరింత పారదర్శకంగా పని చేసేందుకు ఈ సర్వే ఉపయోగపడనుంది. పౌర కేంద్రీకృత పాలన దిశగా ఏకీకృత కుటుంబ సర్వే ఒక ముఖ్యమైన అడుగుగా ప్రభుత్వం అనుకుంటుంది. సర్వేయర్లకు ఖచ్చితమైన సమాచారాన్ని అందించడం ద్వారా, పౌరులు తమ కుటుంబ వివరాలు అలాగే ఉన్నాయని, వారు ప్రభుత్వ సేవలను సజావుగా పొందుతున్నారని నిర్ధారించుకోవడంలో సహాయపడుతుంది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సేవల పంపిణీని మెరుగుపరచడానికి, జీవన నాణ్యతను పెంచడానికి డిజిటల్ టెక్నాలజీ, ప్రజా - స్నేహపూర్వక విధానాలను ఉపయోగించేందుకు ఈ సర్వే ఉపయోగపడనుంది.



## జిసిసి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గుండాల, డిసెంబర్ 23 (నినాదం న్యూస్):**

మండల కేంద్రంలో మంగళవారం జిసిసి ఆధ్వర్యంలో చింతపండు గోదాంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇల్లందు జిసిసి మేనేజర్ భూషయ్య, గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ఉప సర్పంచ్ తాటి పాపారావు, మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఏ గ్రేడ్ వడ్లకు క్వింటాకు 2389, కామన్ గ్రేడ్ వడ్లకు క్వింటాకు 2369 ఉంటుందని, కొనుగోలు కేంద్రంలో అమ్ముకుంటే సన్న వడ్లకు క్వింటాకి 500 బోనస్ కూడా వస్తుందని చెప్పారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో సేల్స్ మెన్ అంబాటి శ్రీనివాస్, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొలువుతీరిన పాలకవర్గాలు

**పాలేరు డిసెంబర్ 23 ( నినాదం)**



నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలవర్గాలు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామ పంచాయతీలలో సర్పంచ్లు,వార్డు సభ్యులు ప్రమాణాస్వీకారం లో పాల్గొన్నారు. నూతన సర్పంచిగా మాలోత్ కళావతి ఉప సర్పంచ్ గా వల్లాల రాధాకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆయా పంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లు, పలు చోట్ల పంచాయతీ కార్యదర్శులు సభ్యులతో,ప్రమాణాస్వీకారం చేయించారు. ప్రమాణాస్వీకారంలో సంబురాలు నిర్వహించారు.అనంతరం పంచాయతీ పాలకవర్గాల తొలి సమావేశంను నిర్వహించారు.



## అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారంతో కృషి చేస్తాం

**ఆర్మూర్, డిసెంబర్ 23 (నినాదం):**

మోర్తాడ్ మండలంలోని ధర్మోరా గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రోజున నూతన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో గ్రామ ప్రత్యేక అధికారి, కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులతో పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మండల, గ్రామ అధికారులు, గ్రామ ప్రజలు, యువకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు నూతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ధర్మోరా గ్రామ నూతన సర్పంచ్ కర్నాల మానస లక్ష్మణ్, ఉప సర్పంచ్ మిట్టపల్లి దేవేందర్, వార్డు సభ్యులు మాట్లాడుతూ, తమ విజయానికి కారణమైన గ్రామస్తులు, అదేవిధంగా అభివృద్ధిలో గ్రామ ప్రజల సహకారంతో, అధికార పార్టీ నాయకుల సహకారంతో అన్ని రంగాలలో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, జిపి సిబ్బంది, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.



## నూతన సర్పంచును సన్మానించిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

**ఆర్మూర్, డిసెంబర్ 23 (నినాదం):**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్ మండల కేంద్రంలో నూతన సర్పంచ్ ను సన్మానించిన బీసి సంక్షేమ సంఘం రాష్ట్రవర్కింగ్ ప్రసిడెంట్ దాసరి మూర్తి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ అభ్యర్థి బొగ నిత్యానంద్. ఉపసర్పంచ్ సామా శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా దాసరి మూర్తి మాట్లాడుతు స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందునుంచే బీసీ ల రిజర్వేషన్ల కోసం పోరాడుతూనే వున్నాం ఎంత అరచి గిపెట్టుకున్న ప్రభుత్వం పెడచెవిన పెడుతుంది 42%బిసి రిజర్వేషన్లు చట్ట బద్దంగా 9వషెడ్యూల్లో చేర్చవశివుండగా పాత పద్ధతిన 17%శతంతో వెలగబుచ్చి ప్రజలనువెర్రి బాగులను చేసిన ఘనత ఈ కూటమి పార్టీలకే చెందుతుందని చెప్పక తప్పదు అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలోపాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జారం గంగాధర్ మోర్తాడ్ మండల అధ్యక్షులు యమ్మజి. చక్రధర్ గౌడ్ మోర్తాడ్ మండల కార్యదర్శి. పాలెం వెంకటేశ్వర్లు ఎల్ ఐ సి. నిజామాబాద్ జిల్లా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సేవకులుగా అభివృద్ధికి కృషి చేస్తాం

**ఆర్మూర్, డిసెంబర్ 23 (నినాదం)**

మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం రోజున గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీ ఓ శ్రీధర్, కార్యదర్శి నూతన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులచే పదవి ప్రమాణ స్వీకారం చేయించారు. తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గా పుప్పల నరేష్, ఉప సర్పంచ్ గా తుపాకుల సదానంద్ గౌడ్, నూతన వార్డు సభ్యులచే అధికారులు పదవి బాధ్యతలు స్వీకరింపజేశారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులకు తాజా మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు నూతన పాలకవర్గ సభ్యులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించి సత్కరించి శుభాభివందనాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, పుప్పల నరేష్ ,ఉప సర్పంచ్ తుపాకుల సదానంద్ గౌడ్, వార్డు సభ్యులు మాట్లాడుతూ, తమను ప్రజలు ఆశీర్వదించి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్ష మేరకు గ్రామ అభివృద్ధికి అహర్నిశలు అందుబాటులో ఉంటూ కృషి చేస్తామన్నారు. ప్రజలు ఎటువంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిపి సిబ్బంది సైతం నూతన పాలకవర్గ సభ్యులకు ఘనంగా సన్మానించారు.

# టైగర్ రిజర్వ్ గ్రామాల పునరావాసం పారదర్శకంగా పూర్తి చేయాలి

### గ్రామాల పునరావాసంలో అన్ని శాఖల సమన్వయం అవసరం: నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 23 ( నినాదం)**

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశానికి తలమానికంగా నిలుస్తోందని, దాని ప్రత్యేకతను కాపాడుకుంటూనే టైగర్ రిజర్వ్ పరిధిలోని తరలింపు గ్రామాల పునరావాసం, పునర్నిర్మాణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా అమలు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అటవీ, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కోర్ అటవీ ప్రాంతంలో ఉన్న గ్రామాల పునరావాస–పునర్నివాస ప్రక్రియపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. అమరేందర్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర పాల్గొన్నారు.






అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని కొల్లంపెంట, సర్లపల్లి, కుడిచింతల బైలు, తాటిగుండల పెంట గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు చేపడుతున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. గ్రామాల తరలింపు ప్రభుత్వ మార్గదర్శకాలు, ఎన్‌టీసీఏ (NTCA) నిబంధనల ప్రకారం కాలపరిమితిలో, పారదర్శకంగా జరగాలని, గ్రామాల పునరావాసం నిమిత్తం అచ్చంపేట డివిజన్, లింగాల్ మండలంలోని బాచారం రిజర్వ్ ఫారెస్ట్‌లో 1501.88 హెక్టార్ల అటవీ భూమి మళ్లింపుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఇన్–ప్రిన్సిపల్ (స్టేజ్–II) అనుమతి లభించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ అనుమతితో పునరావాస కార్యక్రమాన్ని వేగవంతం చేయడానికి మార్గం సుగమమైందన్నారు. పునరావాసం అంటే కేవలం ఇళ్ల నిర్మాణమే కాకుండా సంపూర్ణ జీవన వ్యవస్థ ఏర్పాటు చేయాలని, పునరావాస ప్రాంతాల్లో త్రాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 160 మంది లబ్ధిదారులకు చెల్లించాల్సిన 15 లక్షల రూపాయల పరిహారానికి సంబంధించి జాయింట్ బ్యాంకు ఖాతాలు వెంటనే తెరవాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి 5 ఎకరాల వ్యవసాయ భూమిని రెవెన్యూ పట్టాలతో అందించనున్నట్లు, ఆ భూమి విక్రయానికి 10 సంవత్సరాల కాల పరిమితి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సార్లపల్లి సర్పంచ్ రాములు గ్రామ ప్రజలకు సంబంధించిన వివిధ అంశాల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్జీవో ఇమ్రాన్ సిద్దికి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు పట్టణంలో మున్సిపాలిటీ దుర్గంధం

- ప్రధాన వీధుల్లో పందులు కుక్కలు స్వైర విహారం
- పట్టించుకోని మున్సిపాలిటీ సిబ్బంది

**మణుగూరు డిసెంబర్ 23 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో ప్రధాన వీధుల్లో మున్సిపాలిటీ దుర్గంధం వెదజల్లుతుంది. ప్రధాన రహదారిలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుపోయింది. పట్టణంలో సుందరయ్య నగర్ శ్రీ శ్రీ నగరు భగత్ సింగ్ నగర్ ప్రధాన రహదారి వీధుల్లో ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోయి దుర్గంధం వెదజల్లుతుంది. మణుగూరు మున్సిపాలిటీ శాఖ అధికారులకు కళ్ళగంతలు కట్టుకొని తిరుగుతున్నట్లు స్థానిక ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, బురదమడుగులో పందులు కుక్కలు స్వైర విహారం చేస్తూ మరింత దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. దీంతో ప్రజలు ఆ దుర్గం దాన్ని భరించలేక నానా అవస్థలు పడుతున్నట్లు ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ప్రతినిత్యం మున్సిపాలిటీ సిబ్బంది ఎక్కడ పని చేస్తున్నట్టు ఏ వీధులు పరిశుభ్రపరుస్తున్నట్లు దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదని ప్రజలు ముక్తకంఠంతో వాదిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో సిబ్బంది నామమాత్రంగా పరిశుభ్రం చేస్తూ టైం గడుపుతూ కాలయాపన చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు గానీ





సిబ్బంది గానీ ఎవరూ పట్టించుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దుర్గం నుంచి వెదజల్లుతున్న వాసన ఈగలు దోమలతో పట్టణంలో విపరీతంగా దోమలు బెడద పెరిగిపోయినట్లు ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మణుగూరు మున్సిపాలిటీ కి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించిదానికి సంబంధించిన అనేక వాహనాలను కూడా సమకూర్చిన వాటి వినియోగం లేక మున్సిపాలిటీ కార్యాలయంలోనే వాహనాలు తుప్పు పట్టిపోతున్నాయి. అయినా మున్సిపాలిటీ అధికారులు చలనం రాకపోవడం ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. పల్లె ప్రాంతాలు పట్టణ ప్రాంతాలు పరిశుభ్రతకు మారుపేరుగా మున్సిపాలిటీ శాఖ తమ విధులను మరిచిపోయినట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్ అధికారులు స్పందించి వీధుల్లో చెత్తాచెదారాన్ని పరిశుభ్రపరచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## గొర్రెలు, మేకల పెంపకందారులు జాగ్రత్తలు తీసుకోవాలి

**పాలేరు డిసెంబర్ 23 ( నినాదం)**

గొర్రెలు,మేకల పెంపంకదారులు మూగ జీవాల పెంపకంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెరువుమాధారం,పశు వైద్యాధికారి డాక్టర్. సాహిత్య సూచించారు. నేలకొండపల్లి,మండలంలోని, అప్పలనరసింహాపురం లో మంగళవారం ఉచిత నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.పెంపకందారులు ఆర్థిక స్వాలంభన సాధించేందుకు మూగ జీవాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రభుత్వం పెంపకందారుల కు అనేక కార్యక్రమాలు,చేపడుతుందని అన్నారు.సీజన్ లో ఎలాంటి వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతీ రైతు గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందును త్రాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మన్నె రాజశ్రీ, మాజీ సర్పంచ్ మన్నె నగేష్. ఎత్తిపోతుల పథకం చైర్మన్ యలగాల,భూషయ్య, జెవీవో రామారావు, గోపాలమిత్ర లు బోయపాటి నారాయణ రావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.





# మారుమోగిన అయ్యప్ప నామస్మరణ

- ఘనంగా మహా పడిపూజ మహోత్సవం
- బాహుబలి సెట్టింగ్ తరహాలో కనువిందు
- అలరించిన వివిధ దేవత మూర్తుల రూపాలు
- ముఖ్య అతిథిగా హాజరైన ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్23(నినాదం)**

ఇల్లందు పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు, జిల్లా కార్పొరేషన్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి నాగేశ్వరరావు నివాసంలో సోమవారం సాయంత్రం 7 గంటలకు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రొద్దుటూరి ఇంట వెలసిన అయ్యప్ప స్వామికి ప్రత్యేక అలంకరణలు చేసి, బాహుబలి సెట్టింగ్ రూపంలో ఏర్పాటు చేసిన పడిపూజ భక్తులకు కనువిందు చేసింది. ఈ మహోత్సవ వేడుకల్లో వివిధ దేవతా మూర్తుల ఆకర్షణీయ రూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని, క్రమశిక్షణ, సమానత్వం, సేవాభావం వంటి విలువలను జీవితంలో ఆచరించాలన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించి శాంతి, సౌభ్రాతృత్వాలకు బలమిస్తాయని పేర్కొన్నారు. పడిపూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావును ధారా రమేష్ అభినందిస్తూ, భవిష్యత్తులోనూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, శరణు ఘోషలతో ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. ఈ కార్యక్రమానికి సుమారు 1000 నుంచి 1500 మంది భక్తులకు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తీర్థ, ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్, యెలుగూరి వినోద్, కిరణ్, అను బాబు, పల్లెరాల చంద్రశేఖర్, దారా ధీరజ్, హేమంత్, పురుషోత్తం, ఇల్లందు డిఎస్పీ, కొడుమూరి కోటేశ్వరరావు, ప్రవీణ్, బసువయ్య, ఆర్కే తదితరులు పాల్గొన్నారు.

# అదిరిన ఆవిర్భావ వేడుకలు..





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్23(నినాదం)**

కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయము నందు కార్పొరేట్ ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, విశిష్ట అతిథిలుగా డైరక్టర్(పి అండ్ పి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమలరావు విచ్చేశారు. ఎస్ అండ్ పిసి సిబ్బంది స్కాట్స్ కలర్ పార్టీ వారిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముఖ్య అతిథి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణని సింగరేణి పతాకాన్ని ఎగురవేసి అనంతరం అందరూ సింగరేణి గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కార్మికులు, సూపర్‌వైజరీ సిబ్బంది, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, వారి కుటుంబ సభ్యులు, పాత్రికేయులు, స్థానిక ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సంధర్భముగా కార్పొరేట్ పరిధిలోని ఉత్తమ అధికారిగా ఎంపికైన బి. శ్రీనివాస రావు, జిఎం ఎక్స్ప్లొరేషన్ ను, ఉత్తమ ఎన్‌సిడబల్యూఏ ఉద్యోగులుగా ఎంపికైన కే.వేంకటేశ్వర ప్రసాద్, సీనియర్ సిటి టెక్నీషియన్, మెయిన్ హాస్పిటల్, డి.వి.వి.నాగేంద్ర ప్రసాద్, ఫిట్టర్, సెంట్రల్ వర్క్ షాప్ లను సన్మానించారు. అనంతరం మెయిన్ ఆసుపత్రి నందు నిర్వహించిన వెల్ బేబీ షో లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతుల ప్రధానం చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిధిగా ముఖ్య అతిధిగా సింగరేణి డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, విశిష్ట అతిధిలుగా డైరక్టర్(పి అండ్ పి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈ అండ్ ఎం) ఎం.తిరుమల రావు, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మి పతి గౌడ్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ అధికారి, ఉత్తమ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంధి, ఎస్ అండ్ పిసి సిబ్బంధి, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు

### 25న నగరంలో టు కే రన్

- జనవరిలో కవితా సంకలనం ఆవిష్కరణ
- ఉత్సవాలలో ప్రజలు భాగస్వాములు కావాలి
- కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దుద్దుకూరు, మందడపు పిలుపు

**ఖమ్మం ప్రతినిధి,డిసెంబర్ 23 (నినాదం)**

మాజీ ప్రధానమంత్రి, దీన్ దయాల్ సిద్ధాంతకర్త అటల్ బిహారి వాజ్‌పే యి జయంతి ఉత్సవాల సందర్భం గా ఈ నెల 25న ఖమ్మంలో టుకె రన్ నిర్వహించనున్నట్లు ఉత్స వాల కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు తెలిపారు.ఖమ్మం లోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏ ర్పాటు చేసిన విలేకర్లసమావేశంలో ఆయన మాట్లాడతూ వాయిపేయి జీవితం, రచనలు, పాలనపై ఒక కవితా సంకలనం తీసుకురానున్నా మని తెలిపారు. ఈ కవితా సంకల నానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి 160 వుంది కవులు స్పందిం చి కవితలు పంపించారని, త్వర లోనే ఆవిష్కరణ చేయనున్నామని తెలిపారు. జయంతి ఉత్సవాల సందర్భంగా పలు సేవా కార్యక్రమా లను నిర్వహించ తలపెట్టా మన్నా రు. సమాజానికి ఒక శక్తివంతమైన స్ఫూర్తినిచ్చే ప్రదాతగా వాజ్‌పేయి ప్రధానమంత్రిగా తన బాధ్యతలను నిర్వహించడమే కాక తాను నమ్మి న సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లి ఆదరణ పొందారని అన్నారు. అలాంటి నేతను ఆదర్శంగా తీసు కొని ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలనే ఆలోచనలతో తాము ఈ కార్యక్రమాలునిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల ను అన్ని రాజకీయ పార్టీలను,పలు స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని ఈ కార్యక్రమాలు చేపడతామన్నా రు.




రేపు ఖమ్మంలో టూ కే రన్

ఈ నెల 25న గురువారం ఉదయం పటేల్ స్టేడియం నుండి జెడ్పీసెం టర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు 2కే రన్ కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నట్లు దుద్దుకూరి తెలిపారు. ప్రజలందరూ భాగస్వా ములై అటల్ బిహారీ వాజ్‌పేయికి ఘనంగా నివాళులర్పించాలన్నా రు. అనంతరం ఐఎంఏ హాల్‌లో వాజ్‌పేయి సమకాలీకులను సన్మానిం చనున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో భాగంగా వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేయనున్నామన్నారు. వారితో పాటు నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను అందజేసి ఆ మేరకు వా రిని ఆదుకోవాలని ఆలోచన చేసి నట్లు తెలిపారు. ఆరోగ్యపరంగా ప్రజలకు వైద్య సేవలు అందించా లని దృక్పథంతో మెడికల్ క్యాంపు నిర్వహించనున్నామన్నారు. నూత న సంవత్సరం జనవరిలో తలపెట్టిన అటల్ బిహారీ వాజ్పేయి కవితా సంకలనం ఆవిష్కరణ కార్యక్రమం లో ప్రజలందరినీ భాగస్వాములు చేయాలని కృత నిశ్చయంతో ఉ న్నామన్నారు. అందుకోసం తమ కమిటీ ఏర్పాట్లలో ఉందన్నారు. జ నవరిలో ఈ ఆవిష్కరణ కార్యక్ర మం ఉంటుందన్నారు. ప్రజలంద రూ తమకు సహకరించి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాల ని కోరారు. ఈ సమావేశంలో ఉ త్సవ కమిటీ ఉపాధ్యక్షులు వడ్ల మూడి సురేష్, కోశాధికారి మల్లెం పాటి రమేష్ పాల్గొన్నారు.



## పాలెం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**నూతన పాలకవర్గ సభ్యులు**

**ఆర్మూర్, డిసెంబర్ 23 (నినాదం) :**

మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామ నూతన సర్పంచ్ గా పలిగిరి రాధా రవి, ఉప సర్పంచ్ పాలెం శ్రీనివాస్ గౌడ్, గ్రామ వార్డు సభ్యులను పాలెం గ్రామ ప్రత్యేక అధికారి, ఎం.పీ. ఓ. శ్రీధర్, కార్యదర్శి నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణం చేయించారు. అనంతరం పాలకవర్గ సభ్యులు పదవి ప్రమాణ స్వీకార చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను, గ్రామ ప్రత్యేక అధికారి ఎంపిఓ శ్రీధర్, కార్యదర్శి, గ్రామ సిబ్బంది, గ్రామ అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, మహిళలు నూతన పాలెం నూతన సర్పంచ్ పలిగిరి రాధను మహిళలు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ను, వార్డు సభ్యులను, అధికారులు, గ్రామ ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువులు పూలమాలలు వేసి సాల్వాలు కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ, గ్రామాన్ని రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా, ప్రజల ఆకాంక్ష మేరకు గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని పాలకవర్గ సభ్యులు తెలియజేశారు.



# ఆ పరిశోధనతో నోబెల్ సాధిస్తే.. రూ. 100 కోట్లు మీవే..

## సీఎం చంద్రబాబు మెగా ఆఫర్

**అమరావతి, డిసెంబర్23(నినాదం):** ఏపీని భారత్‌లోనే క్వాంటం టెక్నాలజీ విప్లవానికి నాయకత్వం వహించే రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏపీ ప్రభుత్వం, వైసర్, క్యూబిట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న క్వాంటం ప్రోగ్రామ్‌లో భాగంగా 'క్వాంటం టాక్ బై సీబీఎన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. క్వాంటం టెక్నాలజీకి సంబంధించి ఇప్పటివరకు నిర్వహిస్తున్న అతిపెద్ద శిక్షణా కార్యక్రమంలో డిజిటల్ మాధ్యమం ద్వారా వేల మంది టెక్ విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి క్వాంటం ప్రోగ్రామ్‌కు నమోదు చేసుకున్న విద్యార్థులతో పాటు వివిధ ఇంజినీరింగ్, టెక్నాలజీ కళాశాలల ప్రొఫెసర్లు, అమెరికా నుంచి వైసర్ సంస్థ ప్రతినిధులు, క్యూబిట్, ఐబీఎం సంస్థల నిపుణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. క్వాంటం టెక్నాలజీలో నైపుణ్యాలే భవిష్యత్ సంపదగా మారతాయని చంద్రబాబు తెలిపారు.

**10 లక్షల మంది నిపుణులను తయారుచేయడమే లక్ష్యం**

క్వాంటం మెకానిక్స్, అల్గారిథమ్స్‌లో 10 లక్షల మంది నిపుణులను, క్వాంటం సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగాల్లో 3 లక్షల మందిని, అడ్వాన్స్‌డ్ రీసెర్చ్‌లో మరో లక్ష మంది నిపుణులను తయారు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ దిశగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ద్వారా పూర్తి ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఐటీ విప్లవాన్ని ముందుగానే అందిపుచ్చుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ నిపుణులను తయారు చేసి ప్రపంచానికి అందించామని సీఎం గుర్తు చేశారు.




సైబరాబాద్ నిర్మాణంతో హైదరాబాద్ ఐటీ గ్లోబల్ హబ్‌గా ఎదిగిందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీలకు భారతీయులే నాయకత్వం వహిస్తున్నారని, విశాఖలో గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు కానుందని చెప్పారు.


**విశాఖ ఇప్పుడు డేటా హబ్**


విశాఖ ఇప్పుడు డేటా సెంటర్లకు గ్లోబల్ హబ్‌గా మారుతోందని, సబ్‌సీ కేబుల్ వ్యవస్థ కూడా అక్కడి నుంచే ఏర్పాటు కానుందని వివరించారు సీఎం చంద్రబాబు. అమరావతి నాలెడ్జ్ ఎకానమీగా, క్వాంటం వ్యాలీగా ఎదుగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుపతిని స్పేస్ సిటీగా, అనంతపురం–కడప ప్రాంతాలను ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్ కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. విశాఖ–చెన్నై, చెన్నై–బెంగళూరు, బెంగళూరు–హైదరాబాద్ కారిడార్లు దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక కారిడార్లుగా మారుతున్నాయన్నారు. క్వాంటంతో పాటు ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కూడా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. వైద్యం, విద్యుత్, సుస్థిర వ్యవసాయం, ఫైనాన్షియల్ మోడలింగ్, మెటీరియల్స్ డిస్కవరీ, వాతావరణ అంచనాల వంటి రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ మానవాళికి విప్లవాత్మక మార్పులు తీసుకురాగలదని సీఎం చెప్పారు. ఏఐ, క్వాంటం, శాటిలైట్, డ్రోన్ వంటి సాంకేతికతలతో తక్కువ వ్యయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉందన్నారు.

**మన పరిశోధనలు నోబెల్ స్థాయికి వెళ్లాలి**

మన పరిశోధనలు నోబెల్ స్థాయికి చేరేలా క్వాంటం టెక్నాలజీ ఉపయోగపడాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అందుకే అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌తో కూడిన ఎకోసిస్టమ్‌ను రూపొందిస్తున్నామని తెలిపారు. వ్యక్తిగత ఔషధాలు, ప్రివెంటివ్, క్యురేటివ్ హెల్త్ రంగాల్లో క్వాంటం అప్లికేషన్ల ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చన్నారు. వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటింగ్ పరికరాలను కూడా అమరావతి నుంచే తయారు చేయాలన్నది లక్ష్యమని చెప్పారు. క్వాంటం ప్రోగ్రామ్ ప్రకటనకు అనూహ్య స్పందన వచ్చిందని, ఒక్క ప్రకటనతోనే 54 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని సీఎం వెల్లడించారు. లక్ష మంది క్వాంటం నిపుణులను తయారు చేయాలన్న లక్ష్యంతో స్కిల్ రోడ్‌మ్యాప్ సిద్ధం చేశామని తెలిపారు. ఏ సాంకేతికత అయినా, ఏ విప్లవమైనా ఏపీ నాయకత్వం వహిస్తుందని, అనుసరించదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్లు, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి సహా వివిధ సంస్థల నిపుణులు పాల్గొన్నారు. క్వాంటం టెక్నాలజీ ప్రోగ్రామ్‌ను సమర్థంగా నిర్వహిస్తున్న ఐటీ శాఖ అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు.

# 2026 సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన సిఎం





**అమరావతి, డిసెంబర్23 (నినాదం):** ఏపీ అసెంబ్లీ సెక్రటేరియట్ రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్, డైరీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమక్షంలో ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో 2026 క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్, డైరీలను సీఎం ఆవిష్కరించారు. జీవ వైవిధ్యం – ఆంధ్రప్రదేశ్ సజీవ వారసత్వం అనే థీమ్‌తో క్యాలెండర్‌ను అసెంబ్లీ సెక్రటేరియట్ రూపొందించింది. ఏపీలోని ప్రకృతి సంపద, కళలు, సంప్రదాయాలు, ఆధునిక సాంకేతికతలకు అద్దం పట్టేలా కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను రూపొందించారు. ఏపీలో ఉన్న వివిధ వన్యప్రాణుల గురించి అవగాహన కల్పించేలా నూతన సంవత్సర క్యాలెండర్ రూపకల్పన జరిగింది. సాంప్రదాయ కలంకారీ కళాశైలిలో క్యాలెండర్లోని చిత్రాలు వచ్చేలా శాసన సచివాలయం డిజైన్ చేయించింది. ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య వారసత్వాన్ని, సీఎం ఆలోచనలను చాటిచెప్పేలా 2026 క్యాలెండర్ ఆవిష్కృతమైంది. 2026 సంవత్సరానికి చెందిన క్యాలెండర్‌ను చక్కగా డిజైన్ చేశారని సీఎం చంద్రబాబు మెచ్చుకున్నారు. ప్రకృతిని కాపాడుకోవాలనే మంచి సందేశంతో క్యాలెండర్ ఉందని ప్రశంసించారు. క్యాలెండర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రికి స్పీకర్ అయ్యన్న పాత్రుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

# ఏసీబీ దూకుడు..

## సబ్ రిజిస్ట్రార్‌ల నివాసాల్లో తనిఖీలు

**అమరావతి, డిసెంబర్23(నినాదం):** అవినీతి నిర్మూలన విషయంలో ఏసీబీ దూకుడును పెంచింది. అందులో భాగంగా ఏపీలోని పలు సబ్ రిజిస్ట్రార్‌లు, కార్యాలయాల సిబ్బందికి సంబంధించిన అవినీతిపై ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తోంది. మంగళవారం ఏకకాలంలో సబ్ రిజిస్ట్రార్ లతో పాటు కార్యాలయ సిబ్బంది నివాసాల్లో తనిఖీలను నిర్వహించింది. సంబంధిత అధికారులు, సిబ్బందికి చెందిన 14 నివాస ప్రాంతాల్లో సోదాలను చేపట్టింది. గత నెల కూడా రాష్ట్రవ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ ఆకస్మిక తనిఖీలను నిర్వహించింది. తనిఖీల్లో దొరికిన ఆధారాలతో 4 కేసులను కూడా నమోదు చేసింది. ఈ క్రమంలో నేడు విశాఖలోని జగదాంబ సెంటర్, విజయనగరం జిల్లాలోని భోగాపురం, అనంతపురం జిల్లా చిలమత్తూరు, ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్ల సబ్ రిజిస్ట్రార్ లు, కార్యాలయాల సిబ్బందికి సంబంధించిన నివాసాల్లో సోదాలను చేసి కీలక డాక్యుమెంట్లను సేకరించినట్లు తెలుస్తోంది.

**భోగాపురంలో కీలక ఆధారాల సేకరణ**

భోగాపురం సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ ఇంట్లో ఏసీబీ సోదాలను నిర్వహించగా పలు కీలక డాక్యుమెంట్లు దొరికినట్లు సమాచారం. ఆ ఆధారాలతో సబ్ రిజిస్ట్రార్ నివాసాల్లో ఏసీపీ తనిఖీలను నిర్వహించింది. ఈ క్రమంలో సబ్ రిజిస్ట్రార్ కు సంబంధించినవిగా అనుమానిస్తున్న రూ. 15లక్షల నగదు, బంగారం ఓ ప్రైవేటు ఏజెంట్ ఇంట్లో లభించాయి. వాటిని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కీలక ఆధారాలను సేకరించారు.



# పాలనలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ 'మార్క్'..

- జాతీయ స్థాయిలో తన శాఖలకు గుర్తింపు

**అమరావతి, డిసెంబర్23(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ తన శాఖల ద్వారా పరిపాలనలో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. ఆయన పర్యవేక్షణలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించాయి. గతంలో ఉద్యోగుల శిక్షణ, సామర్థ్య పెంపులో దేశవ్యాప్తంగా 24వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్, పవన్ కల్యాణ్ బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకోవడం విశేషం. ఆయన తీసుకున్న ప్రత్యేక చొరవ, నిరంతర సమీక్షల ఫలితంగానే ఏపీ ఈ ఘనత సాధించిందని జాతీయ స్థాయి సంస్థలు సైతం ప్రశంసిస్తున్నాయి. ముఖ్యంగా శాఖాపరమైన ఉద్యోగులకు వృత్తిపరమైన శిక్షణ ఇవ్వడంలోనూ, వారి పనితీరును మెరుగుపరచడానికి అత్యధిక సంఖ్యలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడంలోనూ ఏపీ దేశంలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో పాలనను ప్రజలకు చేరువ చేయడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారు. ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపుతూ, వారి శక్తిసామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో పవన్ కల్యాణ్ చొరవ ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలుస్తోంది. జాతీయ స్థాయిలో ఈ స్థాయి గుర్తింపు రావడం పట్ల ప్రభుత్వ వర్గాలతో పాటు పార్టీ శ్రేణులు, కూటమి నేతలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## తెనాలి ఆస్పత్రిని తనిఖీచేసిన కలెక్టర్

**గుంటూరు, డిసెంబర్23(నినాదం):** జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మంగళవారం తెనాలి జిల్లా వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలోని తల్లి పిల్లల విభాగాన్ని పరిశీలించిన ఆమె పలువురు రోగులు, సందర్శకులతో మాట్లాడారు. పిల్లలకు వేయించాల్సిన టీకాలను తెలియజేస్తూ ఇచ్చిన కార్డును ఆమె పరిశీలించారు. వాక్సినేషన్ పై వారికున్న అవగాహనను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను తెలుసుకున్నారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ సంజన సింహ, తహశీల్దార్ కె.వి గోపాలకృష్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, వైద్య బృందం ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని పులి మృతి

**గుంటూరు, డిసెంబర్23(నినాదం):** గుర్తు తెలియని వాహనం ఢీకొని పెద్దపులి మృతి చెందిన ఘటన సోమవారం అర్ధరాత్రి వెల్దుర్తి మండలం సిరిగిరిపాడు చెక్ పోస్ట్ సమీపంలో జరిగింది. 565 జాతీయ రహదారిపై నిన్న అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో పెద్ద పులి మరణించడంతో విషయం తెలుసుకున్న అటవీ శాఖ పోలీస్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పులి మృతదేహాన్ని పరిశీలించారు. ఈ విషయం తెలుసుకున్న సిరిగిరిపాడు గ్రామస్తులు పెద్దపులిని చూసేందుకు వందలాదిమందిగా వచ్చారు. దీంతో ఫారెస్ట్ అటవీ పోలీస్ అధికారులు పులి దగ్గరికి ఎవరినీ వెళ్లనీయకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు.

## కెవి చౌదరికి సెలబ్రిటీ అవార్డుతో సన్మానం

**తిరుపతి, డిసెంబర్23(నినాదం):** ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు కేవీ చౌదరిని సెలబ్రిటీ అవార్డు ద్వారా గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా రాజభవన్‌లో సత్కరించారు. ప్రజా డైరీ మాసపత్రిక 25 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా కె.వి చౌదరిని సెలబ్రేట్ అవార్డుతో సత్కరించామని అశోక్ గజపతిరాజు తెలిపారు. ఈ సందర్భంగా కె.వి చౌదరి మాట్లాడుతూ గోవా గవర్నర్ వద్ద ఈ అవార్డు అందుకోవడం తన చాలా ఆనందం కలిగించిందన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వ్యాపారస్తుల కోసం చేసిన సేవ కార్యక్రమాలు గుర్తించి ప్రజా డైరీ మాసపత్రిక సెలబ్రిటీగా అవార్డు ఎంపిక చేయడం కాకుండా గోవా గవర్నర్ దగ్గర తీసుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగింది అన్నారు. వ్యాపారుల సమస్యల పరిష్కారం కోసం మరింతగా పనిచేస్తానని కె వి చౌదరి వెల్లడించారు.

## గర్భిణీపై దాడిచేసిన వ్యక్తి అరెస్ట్

**శ్రీసత్యసాయి, డిసెంబర్23(నినాదం):** శ్రీసత్యసాయి జిల్లా ముత్యాలవాండ్లపల్లిలో గర్భిణిపై దాడి చేసిన వైకాపా కార్యకర్త అజయ్‌దేవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని కదిరి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా నడిపించుకుంటూ పీఎస్‌కు తీసుకెళ్లారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ముత్యాలవాండ్ల పల్లిలో వైకాపా పార్టీ కార్యకర్తలు వీరంగం సృష్టించారు. గ్రామంలో కేకు కోసి, బాణసంచా కాలుస్తూ అరుపులు, కేకలతో హంగామా చేశారు. గ్రామానికి చెందిన ఏడునెలల గర్భిణి సంధ్యారాణి ఇంటివద్ద పదేపదే బాణసంచా కాల్చడంతో.. శబ్దాలతో ఇబ్బందిగా ఉందని, పక్కకు వెళ్లి కాల్చుకోండని ఆమె చెప్పారు. దీంతో వైకాపా నాయకులు కోపంతో ఊగిపోయారు. ఆ పార్టీ కార్యకర్త అజయ్‌దేవ్ ఆమెపై దాడిచేశాడు. గర్భిణి అన్న కనికరం కూడా లేకుండా ఆమె జుట్టు పట్టుకుని లాగి, కడుపుపై కాలితో తన్ని గాయపరిచాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. మంగళవారం అజయ్‌దేవ్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడిని రిమాండ్‌కు పంపనున్నట్లు కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు.

## శ్రీకాకుళం జిల్లా కొత్తపాలెంలో బోటు ప్రమాదం..

### మత్స్యకారుడు మృతి



**శ్రీకాకుళం, డిసెంబర్23 (నినాదం):** శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం కొత్తపాలెం గ్రామంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుల బోటు బోల్తా పడటంతో ఒక మత్స్యకారుడు మృతి చెందాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపాలెం గ్రామానికి చెందిన కర్రి విశ్వనాథం (35) సోమవారం రాత్రి మరో 10 మంది మత్స్యకారులతో కలిసి బోటులో వేటకు వెళ్లారు. వేట సమయంలో చేపల కోసం వలను విసిరిన కొద్దిసేపటికే బోటు ఒకవైపు వాలడంతో విశ్వనాథం సముద్రంలో పడిపోయాడు. అతడిని రక్షించేందుకు తోటి మత్స్యకారులు ప్రయత్నించినప్పటికీ, విశ్వనాథం వలలో చిక్కుకుని బోటు ఫ్యాన్ కిందకు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ప్రమాదం సమయంలో ఇతర మత్స్యకారులు ఈదుకుంటూ క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు. ఈ ఘటనతో కొత్తపాలెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడు విశ్వనాథానికి భార్య ఉమామహేశ్వరి, ఇద్దరు కుమారులు ప్రసాద్, వినయ్ ఉన్నారు. కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం





## పీపీపీ విధానంపై మరోమారు మంత్రి స్పష్టీకరణ

## సిద్దార్థలో వసతి గృహం ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, డిసెంబర్23(నినాదం):** విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యంగా పీపీపీ విధానాన్ని ప్రభుత్వ అమలు చేస్తోందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సిద్దార్థ వైద్య కళాశాల బాలికల నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో బాలికల వసతిగృహం నిర్మాణానికి జగన్ రూ. 5 కోట్లు కూడా ఇవ్వలేదని.. నిధులు ఇవ్వని వ్యక్తికి పీపీపీ కళాశాలల గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. ఈ కళాశాల వసతి గృహం భవనం నిర్మాణం పూర్తి చేయడంలో జగన్ చేతులెత్తేశారని విమర్శించారు. 80 శాతం పూర్తయిన భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమని మండిపడ్డారు. త్వరలో మొత్తం 5 ఫ్లోర్లను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. సిద్దార్థ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వసతి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌కు 2017లోనే రూ. 21 కోట్లు నిధులు మంజూరు చేశారని.. గత ప్రభుత్వం నిధులు నిలిపివేయటంతో నిర్మాణ పనులు నిలిచి పోయాయని ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే మిగిలిన నిధులు మంజురు చేసి నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. హాస్పిటల్‌కు కావలసిన నిధులను చంద్రబాబు, మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చూస్తామని చెప్పారు. క్యాన్సర్ చికిత్సకు పూర్తి సౌకర్యాలతో ప్రత్యేక ఆసుపత్రి అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ వైద్యం అందేలా పీపీపీ మోడల్ తెచ్చామని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. కాగా.. ఎంబీబీఎస్ విద్యార్థినులు, సీనియర్ రెసిడెంట్ మహిళా డాక్టర్స్ కోసం నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మి శా, అడిషనల్ డి.ఎమ్. ఈ వెంకటేష్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# ఆ మంత్రి కుమారుడిపై ఆరోపణల్లో వాస్తవం లేదు

- పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి



**అమరావతి, డిసెంబర్23 (నినాదం):** ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కుమారుడు, వ్యక్తిగత సహాయకుడిపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల్లో వాస్తవం లేదని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి స్పష్టం చేశారు. ఇదంతా పద్ధతి ప్రకారం చేసిన ఆరోపణల వ్యవహారంగా ఎస్పీ పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన దర్యాప్తు వివరాలను ఆయన వెల్లడించారు. ఓ మహిళ, తన స్నేహితుడైన దేవీప్రసాద్ అనే వ్యక్తి సహకారంతో ఇదంతా చేశారని పేర్కొన్నారు. ఇద్దరు కలిసి ఫేక్ ఎస్ఎంఎస్ లు, చాట్ ను సృష్టించారని వెల్లడించారు. మహిళ ఫిర్యాదుపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చారన్నారు. ఫోరెన్సిక్ పరీక్షలో వారు ఇచ్చిన వివరాలన్నీ నకిలీవిగా తేలాయన్నారు. దీంతో తప్పుడు ఆరోపణలు చేసిన మహిళతో పాటు సహకరించిన నిందితుడిని అరెస్టు చేశామని ఎస్పీ వెల్లడించారు. అయితే ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కుమారుడు పృథ్వీ, పీఏ సతీష్‌పై గత నవంబరులో లైంగిక ఆరోపణలు వచ్చాయి. తనను లైంగికంగా వేధిస్తున్నారని, గంట వచ్చి వెళ్లమన చెబుతున్నారని ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దీన్ని ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకొని కేసు నమోదు చేసింది. అదే సమయంలోనే పీఏను విధుల నుంచి తప్పించింది. సమగ్ర విచారణ చేపట్టాలని కూడా ఆదేశాలు జారీ చేసింది. మంత్రి కుమారుడు పృథ్వీ కూడా తనకు మెసేజ్ చేశాడని మహిళ ఆరోపించింది. తన ఫ్రెండ్స్ దగ్గరకు వెళ్లాలని చెప్పాడని చెప్పుకొచ్చింది. తన భర్త 2021లో కరోనాతో చనిపోయాడని, తనకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఐదు లక్షలు ముందుగా సతీష్ అనే వ్యక్తి తీసుకున్నారని చెప్పింది. క్యాష్ రూపంలో ఇంకా ఎక్కువగానే తీసుకున్నారని తెలిపింది. అయితే తన జాబ్ గురించి తర్వాత ఉన్నతాధికారులను అడిగితే ఎలాంటి డబ్బులు తాము తీసుకోలేదని తేలిందన్నారు. ఇదంతా సతీష్ తీసుకున్నట్టు ఆమె ఆరోపించారు. ఈ క్రమంలో లోతైన విచారణ చేపట్టిన పోలీసులు వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రులు



**తిరుమల, డిసెంబర్23(నినాదం):** తిరుమల శ్రీవారిని రాష్ట్ర మంత్రి బృందం దర్శించుకున్నారు. మంగళవారం తిరుమలలో పర్యటించిన వారు వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కొంత సమయం గడిపారు. దర్శన అనంతరం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో మంత్రులకు పట్టువస్త్రాలతో సన్మానం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నారు.

**శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30 తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను పవిత్రమైన పరిమళ జలాన్ని ప్రోక్షణ చేసి, నీటితో శుభ్రంగా కడుగుతారని చెప్పారు. ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారని తెలిపారు.

**సామాన్య భక్తులకే పెద్ద పీట**

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశం నిర్వహించి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠ ద్వాదశి, జనవరి 1వ తేదీలకు సామాన్య భక్తులకు ఈ-డిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు కేటాయించామన్నారు. భక్తులందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఐదు రోజుల పాటు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించామన్నారు. దాదాపు 24 లక్షల మంది భక్తులు ఈ-డిప్ కు రిజిస్ట్రేషన్ చేసుకోగా మొదటి మూడు రోజులకు 1.89 లక్షల భక్తులను ఈ-డిన్ ద్వారా ఎంపిక చేసి టోకెన్లు కేటాయించామని ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు.

# నంద్యాల ఎంపీ వినతిపై రైల్వేశాఖ స్పందన



**నంద్యాల, డిసెంబర్23(నినాదం):** డిసెంబర్ 10న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి నంద్యాల రైల్వే సేవల విషయమై పార్లమెంటులో గళం విప్పారు. రైల్వే సేవలను మెరుగుపరచాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంట్ వేదికగా కోరారు. ఈ క్రమంలో ఆమె వినతిపై కేంద్ర రైల్వే శాఖ స్పందించింది. నంద్యాల మీదుగా గుంతకల్లు–మార్కాపురం రోజువారీ ప్యాసింజర్ రైలు నడిపే ప్రతిపాదన తమ వద్ద ఉన్నట్లు రైల్వే శాఖ పేర్కొంది. దీంతో నంద్యాల నుంచి రైలు ప్రయాణం చేసేవారిలో హర్షం వ్యక్తమవుతోంది. అయితే గతంలో ఎంపీ బైరెడ్డి శబరి పార్లమెంటులో మాట్లాడుతూ.. నంద్యాల నుంచి గుంతకల్లుకు పగటి పూట రైళ్లు నడపాలని, వయా బేతంచెర్ల మీదుగా ఓర్వకల్లు పారిశ్రామిక కారిడార్‌ను కలుపుతూ కర్నూలు(దుపాడు) వరకు కొత్త రైలు మార్గం వేయాలని కోరారు. నంద్యాల నుంచి గుంతకల్లు వైపు నాలుగు రైళ్లు ఉన్నాయని అన్నారు. ఆ నాలుగు రైళ్లు చాలా వరకు రాత్రి సమయాల్లో నడుస్తున్నాయని పేర్కొన్నారు. అన్ని రైళ్లు అర్ధరాత్రి 12:55, 1:30, 2:20, రాత్రి 8:20కి ఒక రైలు ఉందన్నారు. దీంతో రోజువారీగా వెళ్లే రైలు ప్రయాణికులు, విద్యార్థులు, ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి దయచేసి ఈ మార్గానికి చాలా ఉపయోగకరంగా ఉండే రోజువారీ పగటిపూట మెమో రైలు లేదా ప్రయాణికుల రైలును నడిపించాలని అభ్యర్థిస్తున్నానని పార్లమెంట్‌లో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను ఎంపీ కోరారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి సమాధానం ఇస్తూ.. గుంతకల్లులో ఐసీఎఫ్ కోచ్‌ల కోసం కొంత నిర్వహణ సౌకర్యం ఉందని, నంద్యాలలో నిర్వహణ సౌకర్యం లేదన్నారు. సమస్యను పరిష్కరించే మార్గాన్ని కనుగొనమని తాను రైల్వే నిపుణుల బృందాన్ని కోరానని సభకు వివరించారు. తాను ఫీల్డ్ అధికారులతో కూడా త్వరలో వివరంగా చర్చిస్తానన్నారు. వీలైనంత త్వరలో పరిష్కారం కనుగొనబడిన వెంటనే, ఎంపీకి తెలియజేస్తానని కేంద్ర రైల్వే శాఖ మంత్రి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ అధికారులు తమ స్పందనను తెలియజేశారు.

# పేదరిక నిర్మూలనపై దొంగ లెక్కలు !

భారతదేశంలో పేదరిక నిర్మూలన అన్నది కేవలం కాగితాలకే పరిమితం అవుతోంది. పేదలు ఉంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యం అవుతుంది. పేల పేరుతో దుబారా చేయడం సులువవుతుంది. అనేక పథకాలను ప్రకటిచడం, డబ్బులను దుబారా చేయడం, ఓట్లను దండుకోవడం అన్న ప్రక్రియ నిరంతరంగా సాగాలి. అందుకే పేదల పేరుతో నిత్యం ఏదో ఓ కార్యక్రమం సాగుతూనే ఉంటుంది. ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మారింది. దీంతో అన్నిపార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. మహాత్మాగాంధీ పేరు తొలగిండంపై ఆందోళనలకు దిగాయి. లెఫ్ట్ పార్టీలు కూడా ఇందులో పాలుపంచుకోవడం దారుణం. పేరులో ఏముందున్న జ్ఞానం లేకుండా గగ్గోలు పెడుతున్నారు. ఉపాధిహామీతో అసలు కూలీలకు కరువు వచ్చింది. ప్రభుత్వ ధనం వృధా అవుతోంది. వ్యవసాయ పనులు జరగడం లేదన్నది ప్రధాన ఆరోపణ. అయితే ఈ పథకం కింద గ్రామస్థాయిలో నిర్మాణాత్మక పనులేవీ ఇప్పటి వరకు జరగలేదు. కేవలం మట్టి ఎత్తిపోయడం తప్ప. దీనికోసం వేలకోట్లు తగలేశారు. ఇకపోతే కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశామని, కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కేంద్రం చెబుతోంది. ఇంత జరిగితే పేదరికం లేకుండా పోవాలి. అలాంటప్పుడు ఉచిత బియ్యం, ఉచిత ఇల్లు, ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అసవరం లేదు. ఓ వపు పేదరిక నిర్మూలన జరిగిందని చెబుతూనే..మరోవైపు పేదల పేరుతో పథకాల దందా సాగుతోంది. ఇది పాలకుల ద్వంద్వ విధానాలకు నిదర్శనం. పేదలు ఉంటేనే ఓట్లు రాలుతాయని వారికి తెలుసు. భారత్‌లో పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022`23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. పేదరిక స్థాయి నిర్ధారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూవుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది.

సంపాదకీయం



ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చివూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించిన దానికి మూడు రెట్లయినా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు. నజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ధరల దాడి వల్ల ఉన్నవారు కూడా పేదలుగా మారే ప్రమాదం ఏర్పడిరది. దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు. ప్రపంచ బ్యాంక్ లెక్కలు ఎందుకు పనికిరానివిగా గుర్తించాలి. పేదరిక నిర్మూలన అంటే కూడు,గూడు, గుడ్డ ఉంటేనే చాలదు. బతకడానికి పని ఉండాలి. పనిచేసుకుంటే కుటుంబాన్ని పోషించుకోగలగాలి. ఇవేవీ లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులను కల్పించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు కూడా లేవు. పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టాలి. దుర్భర దారిద్ర్యంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో ముందుకు సాగాలి. కుటుంబాలను గుర్తించేందుకు గ్రామాల వారీగా లెక్కలు తీయాలిచ ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు`రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది! ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని హీనమైన స్థాయికి దిగజార్చు తున్నారు. ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా లెక్కల కోసం ఇలా చేస్తున్నారని అనుకోవాల్సిందే. చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని అసమగ్రంగా చేపడుతున్నాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోందన్నది స్పష్టం. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో సాగింది. తరవాత ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో పౌరుడు లేదా ఓ కుటుంబం కనీస పౌష్టికాహారం పొందగలుగుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. పేరికాన్ని లెక్కించే విషయంలో దేశంలో చదువుకున్న వారికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్ధరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి.ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్థం లేని స్థాయికి చేరింది. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం దౌర్భాగంయం తప్ప మరోటి కాదు. నిజానికి కాలానుగుణంగా కనీస అవసరాలు మారుతూ వుంటాయి. ఆ మార్పును పరిగణనలోకి తీసుకోవాలి. కాని అలా తీసుకోకపోయినప్పటికీ, పాత స్థాయిలోనే అవసరాలు కొనసాగుతున్నాయని అనుకున్నప్పటికీ, వాటిలో వచ్చిన మార్పులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. 50 సంవత్సరాల క్రితం విద్య, వైద్యం ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందుతూవుండేవి. అప్పుడు వాటి కోసం చేయవలసిన ఖర్చు నామమాత్రంగా ఉండేది. ఇప్పుడు ఆ సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. వాటి ధరలు శరవేగంగా పెరిగిపోతూ వున్నాయి. ఇటు వైద్యానికి, చదువుకు, అటు ఆహారానికి ఖర్చు సర్దుబాటు చేయడం చాలా కుటుంబాలకు అసాధ్యం అయిపోతోంది. దీని వలన ఎక్కువమంది పేదల పౌష్టికాహార స్థాయి పడిపోతోంది. అంతేగాక, ఇంతవరకూ పేదలుగా పరిగణించబడనివారు కూడా ఇప్పుడు పేదరిక స్థాయికి దిగువకు జారిపోతున్నారు. జాతీయ శాంపిల్ సర్వే గణాంకాల ప్రకారం ఇండియాలో గ్రామాల్లోను, పట్టణాల్లోను తలసరి పౌష్టికాహార లభ్యత చాలా వేగంగా పడిపోయింది. ఇది గమనించకుండా పేదరికం నుంచి విముక్తి పొందారని, పేదరికం తగ్గిందని లెక్కలు వేసుకోవడం ఆత్మహత్యా సదృశ్యం కాగలదు.

## రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి

### బీహార్ సిఎం నితీశ్‌కు థరూర్ ప్రశంసలు

**న్యూఢిల్లీ:** కేంద్రంలోని భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశి థరూర్ నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. ఓ సారి మోడీని ప్రశంసిస్తూనే మరోమారు, ఉపాధి చట్టానికి గాంధ్ర పేరు తొలగించడంపైనా విమర్శలు గుప్పించారు. తిరువనంతపురంలో బిజెపి గెలుపును స్వాగతించారు. తాజాగా బిహార్‌లోని ఎన్డీయే కూటమి పాలనను అభినందించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ఎక్కువగా దృష్టి పెట్టిందన్నారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు థరూర్ బిహార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంతకుముందు తాను విన్న దానికంటే బిహార్‌లో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. రోడ్లు బాగున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా ప్రజలు వీధుల్లోకి వస్తున్నారని.. శాంతి, భద్రతలు మెరుగుపడ్డాయన్నారు. విద్యుత్, నీటి సదుపాయాలు కూడా సరిగ్గా ఉన్నాయని థరూర్ అన్నారు. ఇటీవల సంవత్సరాల్లో చాలా మంచి పనులు జరిగాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ గురించి ప్రశ్న అడగ్గా.. తనను ఇక్కడి రాజకీయాల్లోకి లాగొద్దని వ్యాఖ్యానించారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి చూసి సంతోషంగా ఉందన్నారు. థరూర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు. ఇక, కాంగ్రెస్ సీనియర్ నేత అయిన థరూర్.. ఇటీవల ప్రధాని మోదీని, అధికార భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ పలుమార్లు వ్యాఖ్యలు చేశారు. దీనిపై సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర విమర్శలు వెలువడ్డాయి.

### భారతదేశ నూతన వ్యవసాయక విధానం....

# సాగునీరు విత్తనాలు ఎరువులు విద్యుత్తు

వ్యవసాయాన్ని సఫలీకృతంగా చేపట్టాలంటే నీటిపారుదల సౌకర్యాలు విద్యుత్ రహదారులు రవాణా మార్కెట్ ఎరువులు మొదలైనవి అందుబాటులో ఉండాలి. ఉత్పత్తిని చేపట్టడానికి ముందే అవసరమైన ఈ సదుపాయాలను అవస్థాపన లేక మౌలిక సదుపాయాలు అంటారు. ఏ మూలాధార సదుపాయాలు వ్యవస్థలపై ఒక సమాజం అభివృద్ధి ఆధారపడి ఉంటుందో అలాంటి సదుపాయాలను మౌలిక సదుపాయాలు అంటారు. వ్యవసాయానికి మౌలిక సదుపాయాలు: రైతు వ్యవసాయ కార్యకలాపాలని మొదలుపెట్టకు ముందు నుంచి పండించిన ఉత్పత్తి వినియోగ దారుని చేతికి చేర్చేంతవరకు ఎన్నో రకాల మూలధార సౌకర్యాలు అవసరమవుతాయి. వాటిని ఈ కింది వర్గంగా వర్గీకరించవచ్చు అవి 1 వ్యవస్థ పూర్వక ఏర్పాట్లు 2. వ్యవస్థ పేతర సదుపాయాలు. వ్యవస్థ పూర్వక ఏర్పాట్లు: ఒకటి భూ స్వాధీన స్థితికి సంబంధించింది 2 మార్కెట్ స్వభావానికి సంబంధించినవి మూడు మధ్యవర్తులను తొలగించడం. వ్యవస్థ పేతర సదుపాయాలు: వీటిని ముఖ్యంగా నీటిపారుదల సౌకర్యాలు విత్తనాలు లేక వంగడాలు ఎరువులు క్రిమిసంహారక మందులు వ్యవసాయ పరపతి విద్యుత్ ఇంధనం పంటల బీమా రహదారులు రవాణా సౌకర్యం గిడ్డంగి వత్తులు శీతలపరిచే వస్తువు ఆహారాన్ని ప్రాసెస్ చేయడం సమాచార లభ్యత మొదలైనవిగా విభజించారు. వ్యవసాయ సాగునీరు: భారతదేశ వ్యవసాయం దాదాపు రుతుపవనాలపై ఆధారపడి ఉంది. ఒక సంవత్సరం ఋతుపవనాలు ఆలస్యమైనా లేదా విఫలమైన ఆ సంవత్సరం వ్యవసాయం విఫలమవుతుంది. అందువల్ల భారత వ్యవసాయాన్ని ఒకప్పుడు రుతుపవనాలతో ఆడే జూదంగా వర్ణించారు. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో రూపొందించిన భారీ ఎత్తున నీటి పారుదల సౌకర్యాలను కల్పించిన తర్వాత కూడా ఈ వాక్యం ఇంకా భారతదేశ వ్యవసాయానికి అన్వయిస్తుందని చెప్పాలి. వ్యవసాయ ఉత్పత్తికి నీటిపారుదల సౌకర్యం అత్యవసరమైన ఉత్పాదకం అందువల్ల రుతుపవనాల సమయంలో లభ్యమయ్యే నీటిని సేకరించి డ్యాములు చెరువులలో భద్రపరిచి కాలువల ద్వారా వ్యవసాయానికి అందించాలి. కాలువలు చెరువులతోపాటు బావులు గొట్ట బావులు ముఖ్యమైన నీటి పారుదల ఆధారాలుగా భావించవచ్చు. భారతదేశానికి సాగునీరును వివిధ నీటిపారుదల సౌకర్యాలు ఈ విధంగా పేర్కొనవచ్చు. ఒకటి కాలువల ద్వారా రెండు గొట్టపు బావులు ద్వారా మూడు చెరువుల ద్వారా నాలుగు ఇతర వనరుల ద్వారా సేకరించవచ్చు. విత్తనాలు లేదా వంగడాలు: భారతదేశ నూతన వ్యవసాయక విధానానికి రెండు అతి ముఖ్యమైన వనరు విత్తనాలు లేక వంగడాలు నిలకడైన వ్యవసాయ అభివృద్ధికి విత్తనాలు మూలధారమైన కీలక ఉత్పాదకంగా పరిగణించవచ్చు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ముందుకు తీసుకెళ్లి వ్యవసాయ ఉత్పత్తులను పలు రేట్లు పెంచే గుణకంగా వీటిని పరిగణి



స్తారు. పూర్వం రైతులు తమ పొలాలలో పండించిన విత్తనాలను నిల్వ ఉంచి వాటిని తదుపరి పంట వేయడానికి వినియోగించేవారు. కానీ ఒకే రకమైన విత్తనాలు పలుమార్లు వినియోగించడం వల్ల వ్యక్తులు భద్రపరిచే ప్రక్రియలో ఉండే లోటు పాట్ల వల్ల ఈ విత్తనాలు సారవంతం పోగొట్టుకొని తక్కువ ఉత్పాదకతలకు దారితీసాయి. ఈ సమస్యలను అతిక్రమించడానికి 1966వ సంవత్సరంలో హరిత విప్లవంలో ఒక భాగంగా అధిక దిగబడినీ నూతన వంగడాలు అభివృద్ధి చేయడం జరిగింది. ప్రారంభంలో గోధుమ వరి లాంటి ఆహార పంటలకే పరిమితమైన ఈ విప్లవం క్రమంగా అన్ని రకాల పంటలకు పాకింది. అధిక దిగుబడి పరిధి మొత్తం గోధుమ సాగులో 95%, వరిలో 75% ఇతర ఆహార పంటల సాగులో 50% మేర విస్తరించింది. మెరుగైన విత్తుల ను రూపొందించడానికి భారత ప్రభుత్వం 1963 వ సంవత్సరం జాతీయ విత్తుల కార్పొరేషన్ (నేషనల్ సీడ్స్ కార్పొరేషన్) 1969 వ సంవత్సరంలో రాష్ట్ర వ్యవసాయ క్షేత్ర కార్పొరేషన్ ని (స్టేట్ ఫామ్ కార్పొరేషన్) ఏర్పాటు చేసింది. నాణ్యత ధృవీకరణ చేయబడిన విత్తుల ను ప్రైవేటు రంగ సంస్థలు కూడా ఉత్పత్తి చేయడం ప్రారంభించడం జరిగింది. భారతదేశ వ్యవసాయ పరిశోధన సంస్థ (ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చర్ రీసెర్చ్) వ్యవసాయ విశ్వవిద్యాలయాలు నూతన విత్తుల రూపకల్పనకు అంకురార్పణ చేశాయి. ఎరువులు లేదా క్రిమి సంహారక మందులు: భారత నూతన వ్యవసాయ విధానంలో ముఖ్యమైన విధానము ఎరువులు లేదా క్రిమిసంహారక మందులు వ్యవసాయ ఉత్పత్తు పెరుగుదలకు ఎరువులు క్రిమిసంహారక మందులు ముఖ్యపాత్రను పోషిస్తాయి. భారత దేశ భూములు సారవంతమైనవి అయినప్పటికీ అందులో వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదలకు అవసరమైన నత్రజని ఫాస్ఫరస్ లాంటి ముఖ్య పోషకాలు అవసరం ఉంది కాబట్టి జనాభా పెరుగుదలకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తులను పెంచాలంటే నత్రజని లాంటి రసాయన ఎరువులు సమపాళ్లలో వాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. 1966వ సంవత్సరానికి ముందు దేశీయ వంగడాలను వినియోగించడం వల్ల రసాయనక ఎరువుల వాడకం తక్కువగా ఉండేది. కానీ 1966వ సంవత్సరం నూతన వ్యవసాయ వ్యూహం ప్రవేశపెట్టినప్పటి నుండి రసాయన ఎరువుల వాడకం క్రమంగా పెరుగుతూ వచ్చింది. 1951 మరియు 52వ సంవత్సరం నుండి 2011 మరియు 2012 వ సంవత్సరం వరకు భారతదేశంలో ఎరువుల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. విద్యుత్ లేక ఇంధనం: భారతదేశ నూతన వ్యవసాయక విధానంలో ప్రముఖ పాత్ర వహించింది విద్యుత్ లేదా ఇంధన రంగం. వ్యవసాయ అభివృద్ధికి కీలకమైన ఇంకొక మౌలిక సదుపాయం విద్యుత్. గత 63 సంవత్సరాలుగా బావుల ప్రాధాన్యత 29 శాతం నుండి 59 శాతానికి పెరిగిన విషయం తెలుసుకున్నాం. బావుల నుంచి గొట్టపు బావల నుండి సాగునీటి వెలికి తీయడానికి విద్యుత్ మోటార్లు ఇంజన్లు అవసరమవుతాయి. వీటిని నడపటానికి విద్యుత్ డీజిల్ మొదలైనవి కావాలి. మార్చి 2011వ సంవత్సరం నాటికి దేశంలో మొత్తం 959 మిలియన్ కి.వ విద్యుత్ ఉత్పత్తి చేయడం జరిగింది. 2012 మరియు 2013 ఆర్థిక సర్వే ప్రకారం భారతదేశంలో మొత్తం 21% విద్యుత్ వినియోగదారులు గా వ్యవసాయదారులు ఉన్నారు. వ్యవసాయ విద్యుత్ వినియోగానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వడం ఎందుకు ప్రధానమైన ఒక కారణం. పంజాబ్ తమిళనాడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాయి. అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు కూడా తమ రైతులకు విద్యుత్ ధరలలో భారీ రాయతీలు ఇస్తున్నాయి. హర్యానా రాష్ట్రం ఒక యూనిట్కి 50 పైసలు, మహారాష్ట్ర 38 పైసలు, గుజరాత్ 61, పైసల చొప్పున రైతులకు తగ్గింపు ధర వద్ద విద్యుత్ ను సరఫరా చేయడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల విద్యుదీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఏప్రిల్ 2005 వ సంవత్సరం రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ ప్రణాళికను ప్రవేశపెట్టింది. గ్రామీణ విద్యుదీకరణ సంస్థల ద్వారా అమలుపరిచే ఈ పథకం వ్యవసాయ అవసరాలకు వ్యవసాయ అనుబంధ రంగాలకు విద్యుత్ ఇవ్వడంలో ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి. ఈ విధంగా రైతులకు భారత దేశ నూతన వ్యవసాయక విధానం ప్రకారం వ్యవసాయానికి అవసరమైన సాగునీరు, విత్తనాలు, ఎరువులు, విద్యుత్, మొదలైన అవస్థాపనా సౌకర్యాలు కల్పించడం వల్లనే హరిత విప్లవం సులువుగా సాధ్యమైంది. భారతదేశం అనుసరిస్తున్న నూతన వ్యవసాయ విధానాల వల్ల వ్యవసాయ రంగం అభివృద్ధి పథంలోకి దూసుకు వెళ్తుంది అనడంలో సందేహం లేదు.

పందిరి: శ్రీనివాసులు
ఉస్మానియా యూనివర్సిటీ

# జాతీయ వినియోగ దారుల హక్కుల పరిరక్షణ దినోత్సవం

వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం.. వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల యొక్క హక్కు అని అర్థం. భారత దేశంలో 1986లో వినియోగ దారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగ దారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగ దారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాద కారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు... అవసరాలు తీర్చడమే కాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి. సమాచారం పొందే హక్కు...అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగ దారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియ జేయాలి. నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది. వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు...వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్య రేటు తెలుసు కోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం. ప్రాతినిధ్యం వహించే హక్కు...వినియోగ దారుల ఆసక్తిని, వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం. వినియోగ దారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం. వినియోగ దారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు... వినియోగ దారులు మోసానికి గురయినప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం. వినియోగ దారుల విద్య హక్కు... వినియోగ దారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని పెంచు కోవడం, నైపుణ్యాలను పెంపొందించు కోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగ దారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోస పోతున్నారు. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో, ఈ–కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోసగించే సైబర్ నేరాలు దీని వల్ల చోటుచేసు కుంటున్నాయి. వినియోగ దారులను తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగి పోతున్నది. దీంతో వినియోగ దారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత ఏర్పడింది. 1986నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవా సంస్థల్లో పనిచేసే వారు నిర్లక్ష్యంగా, మోస పూరితంగా వ్యవహరించి నప్పుడు కఠిన చర్యలు తీసుకు నేందుకు ప్రపంచం లోని చట్టాలన్నింటి కన్నా మెరుగ్గా భారత దేశంలో తొలిసారి 1986లో వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగ దారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జూలై 20 నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగ దారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావు లేని రీతిలో, శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలనే సంకల్పంతో దేశ వ్యాప్తంగా వేరు వేరు స్థాయిలలో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. (ఎ) కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారు వివాదాల పరిష్కార సంఘం. ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. (బి). కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారు పరిష్కార సంఘం. ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. (సి). రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్ గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాల పరంగా క్వాసీ– జ్యుడీషియల్ యంత్రాంగంగా పని చేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం.. అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షను, పది లక్షల రూపాయల వరకూ జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25 వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

## అందరిలోనూ క్వాంటమ్ టెక్నాలజీపై ఆలోచన

- ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ
- టెక్ విద్యార్థులతో క్వాంటమ్ టాక్ నిర్వహించిన చంద్రబాబు

**అమరావతి, (నినాదం):** ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోందన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడిరది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోంది. విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం అని చంద్రబాబు వివరించారు. సక్సెస్ అయిన ఫార్ములానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు మళ్లీ తెరపైకి తీసుకువచ్చారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేస్తూ ఎలాంటి ప్రణాళికలు రచించారో... ఇప్పుడు క్వాంటం, ఏఐను ప్రమోట్ చేయడానికి అదే స్ట్రాటజీని అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాలు, జాతీయ స్థాయిలో తీసుకున్న పాలసీలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతను ముఖ్యమంత్రి సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీ కంపెనీలకు అవసరమైన నిపుణులను, ఉద్యోగులను అందించేందుకు పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీలను చంద్రబాబు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు విభజిత ఏపీలో క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న హ్యూమన్ రిసోర్సెస్‌ను బిల్డప్ చేస్తున్నారు. ఓవైపు క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలను రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తూనే మరోవైపు ఏఐ, క్వాంటం నిపుణులుగా యువతను సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఏపీ నుంచి 50 వేల మంది ఏఐ, క్వాంటం నిపుణలను తీర్చిదిద్దేలా సీఎం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖను ఏఐ హబ్, అమరావతిని క్వాంటం వ్యాలీగా రూపొందించేందుకు కసరత్తు ముమ్మరం చేశారు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఉమ్మడి రాష్ట్రంలో తాను అనుసరించిన పాలసీనే ఏపీ డెవలప్‌మెంట్ కోసం సీబీఎన్ మళ్లీ అమలు చేస్తున్న పరిస్థితి. రాష్ట్రంలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏఐ, క్వాంటం నిపుణులను అందించేలా ఏపీలో ఎకో సిస్టంను చంద్రబాబు తయారు చేస్తున్నారు. మరికొన్ని నెలల్లో ఏపీకి క్వాంటం కంప్యూటింగ్ మెషిన్ రానుంది. మరో ఎడెనిమిది నెలల్లో క్వాంటం వ్యాలీలో క్వాంటం టవర్లు సిద్ధం కానున్నాయి. ప్రణాళికల్లో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా టెక్ స్టూడెంట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున క్వాంటం టాక్ నిర్వహించారు. చంద్రబాబు నిర్వహించిన క్వాంటం టాక్ కార్యక్రమంలో టెక్ స్టూడెంట్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ అభిప్రాయాలను, ఆలోచనలను సీఎం చంద్రబాబుతో పంచుకున్నారు.

## గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

- జాతీయ భద్రత కోసమేనని కుంటిసాకులు
- ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీ నియామకంపై డెన్మార్క్ ఆగ్రహం



**వాషింగ్టన్:** డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీని గ్రీన్ ల్యాండ్‌కు ప్రత్యేక దూతగా నియమించడంపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్ స్పందించారు. అమెరికాకు జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ కావాలని.. ఖనిజాల కోసం కాదని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీని నియమించినట్లు తెలిపారు. యూఎస్‌తో పాటు మిత్ర దేశాల ప్రయోజనాల కోసం ఆయన పని చేస్తారన్నారు. గ్రీన్‌లాండ్‌కు జెఫ్ లాండ్రీని రాయబారిగా నియమించడంపై డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమెరికా సహా అన్ని దేశాలతో కలిసి ముందుకు సాగుతామని.. కానీ మా భవితవ్యాన్ని మేమే నిర్ణయించుకుంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని ప్రకటించారు. అమెరికాతో సహా ప్రతిఒక్కరూ డెన్మార్క్ రాజ్య ప్రాంతీయ సమగ్రతను గౌరవించాలని డెన్మార్క్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. గ్రీన్‌లాండ్‌లో రాగి, లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో అమెరికా వాటిపై దృష్టిపెట్టింది. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ట్రంప్ గ్రీన్‌లాండ్ కొనుగోలు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హ్యారీ ట్రూమాన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఆయన ఈ ద్వీపం కొనుగోలుకు ప్రతిపాదించారు. 100 మిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని ఇచ్చేందుకు సిద్ధమైనప్పటికీ దానిని డెన్మార్క్ తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదని, భవిష్యత్తులోనూ అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల మరోసారి స్పష్టంచేశారు. అయినప్పటికీ అమెరికా తన తీరు మార్చుకోవట్లేదు. తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.



# అంజీర్‌తో అద్భుతాలు



### రోజూ రెండు తింటే ఏమవుతుందో తెలుసా..?

అంజీర్‌తో అద్భుతాలు.. చలికాలం వచ్చిందంటే చాలు.. బాడీలో ఇమ్యూనిటీ తగ్గి రకరకాల ఇన్ఫెక్షన్లు చుట్టుముడుతుంటాయి. ఈ సమయంలో ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన వరం అంజీర్. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం రెండూ సూపర్‌ఫుడ్‌గా గుర్తించిన అంజీర్ పండ్లు.. చలికాలంలో ఔషధంగా పనిచేస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. రోజూ రెండు అంజూర పండ్లు తీసుకోవడం వల్ల కలిగే 8 అద్భుత ప్రయోజనాలు ఇవే..

**ఇనుములాంటి ఎముకలు**

అంజీర్ పండ్లు కాల్షియానికి కేరాఫ్ అడ్రస్. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధుల నుండి ఇది రక్షణ కల్పిస్తుంది. ముఖ్యంగా చలికాలంలో వేధించే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందాలంటే అంజీర్ తప్పనిసరి.

**మలబద్ధకానికి చెక్**

చలికాలంలో నీరు తక్కువగా తాగడం వల్ల చాలామంది మలబద్ధకంతో బాధపడుతుంటారు. అంజీర్‌లో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ సహజ విరేచనకారిలా పనిచేసి, పేగులను శుభ్రపరుస్తుంది.

**గుండె పదిలం**

రక్తంలోని చెడు కొవ్వు (ట్రైగ్లిజరైడ్స్) స్థాయిలను తగ్గించడంలో అంజీర్ కీలక పాత్ర పోషిస్తుంది. దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తూ, గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**మధుమేహ నియంత్రణ**

అంజీర్ తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో ఉండే క్లోరోజెనిక్ ఆమ్లం శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. ఇది టైప్-2 డయాబెటిస్ బాధితులకు మేలు చేస్తుంది.

**రక్తహీనత దూరం**

శరీరంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండి, త్వరగా అలసిపోయేవారికి అంజీర్ ఒక వరం. దీనిలోని ఐరన్ కంటెంట్ రక్తాన్ని వృద్ధి చేసి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది.

**ఇమ్యూనిటీ బూస్టర్**

విటమిన్ సి, ఇ, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే అంజీర్ పండ్లు.. జలుబు, దగ్గు వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని కాపాడతాయి. చర్మం పొడిబారకుండా కాంతివంతంగా ఉండేలా చేస్తాయి.

**బరువు తగ్గాలనుకునే వారికి..**

శీతాకాలంలో బరువు పెరగకుండా ఉండాలంటే అంజీర్‌ను స్నాక్‌గా తీసుకోవచ్చు. ఇది తిన్న తర్వాత ఆకలి త్వరగా వేయదు, దీనివల్ల జీవక్రియ వేగవంతమవుతుంది. నిపుణుల సూచన ప్రకారం.. రెండు అంజీర్ పండ్లను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం ఖాళీ కడుపుతో ఆ పండ్లను తిని, ఆ నీటిని కూడా తాగాలి. ఇలా చేయడం వల్ల పోషకాలు శరీరానికి పూర్తిస్థాయిలో అందుతాయి.

## మునగ వీరికి విషంతో సమానం



మునగ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వివిధ ప్రయోజనాలను పొందవచ్చు. మునగ సాధారణంగా దాదాపు అన్ని సీజన్లలో లభిస్తుంది. దీని రుచి, ఆరోగ్య ప్రయోజనాల కారణంగా వివిధ కూరలు, సూప్‌లు, సాంప్రదాయ వంటకాలలో ఉపయోగిస్తుంటారు. మునగ కాయలేకాదు దీని ఆకుల్లో కూడ సహజంగా లభించే ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. మునగ కాయ జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, వాపుకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. దీని ఔషధ గుణాల కారణంగా వంటల్లో విస్తృతంగా వినియోగిస్తుంటారు. కానీ మునగతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొంతమంది ఆరోగ్యానికి ఇది అస్సలు మంచిది కాదు. ఇలాంటి వారు మునగ వంటకాలు తినడం కోరి సమస్యలను కొని తెచ్చుకోవడమే. మునగ వంటకాలు తినాలా? వద్దా? అనేది ఆయా వ్యక్తుల ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి మునగ ఎవరు తినకూడదో ఇక్కడ తెలుసుకుందాం..

మునగ ఎవరికి డేంజరో తెలుసా?

గర్భిణీలు మునగ తినకపోవడమే మంచిది. ఎందుకంటే ఇది శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది. ఇది గర్భధారణ సమయంలో అసౌకర్యం, సమస్యలకు దారితీస్తుంది. అలాగే పీరియడ్స్ సమయంలో అధిక రక్తస్రావంతో ఇబ్బంది పడే స్త్రీలు కూడా మునగ తినకుండా ఉండాలి. దీనిలోని వేడి లక్షణాలు రక్తస్రావాన్ని మరింత పెంచుతాయి. అంతేకాకుండా శరీరంలో బలహీనత, అసౌకర్యాన్ని కూడా కలిగిస్తాయి. మునగ సహజంగానే రక్తపోటును తగ్గిస్తుంది. అయితే ఇప్పటికే తక్కువ రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు ఈ కూరగాయను తినకూడదు. ఎందుకంటే ఇది పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. తలతిరగడం, అలసట వంటి లక్షణాలతో బాధపడే వారు కూడా మునగ కాయల వినియోగాన్ని పరిమితం చేయాలి. దీర్ఘకాలిక జీర్ణ సమస్యలతో బాధపడేవారు మునగ ఎక్కువగా తినకూడదు. వీటిని పరిమితంగా తీసుకోవాలి లేదంటే పూర్తిగా మానేయాలి. ఎందుకంటే ఇందులో ఫైబర్, శక్తి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది కొంతమందిలో ఉబ్బరం, ఆమ్లత్వం, కడుపులో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కాబట్టి మునగ తినేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండటం మంచిది.

## మీకూ ఉదయం నిద్ర లేచిన వెంటనే తలనొప్పి వస్తుందా?



శీతాకాలంలో చాలా మందికి ఉదయం నిద్రలేచిన వెంటనే తలనొప్పి వస్తుంది. ఈ నొప్పి తేలికగా ఉండవచ్చు.. లేదంటే రోజంతా ఇబ్బంది పెట్టొచ్చు! కానీ ఇలా ఉదయం పూట వచ్చే తల నొప్పిని విస్మరించకూడదు. ఎందుకంటే ఇది మీరు తినే ఆహారాల వల్ల లేదా శరీరంలో పోషకాల కొరత వల్ల సంభవించవచ్చు. శీతాకాలంలో శరీర జీవక్రియ మందగిస్తుంది. ఇది రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. మెదడుకు తగినంత ఆక్సిజన్ అందకుండా చేస్తుంది. అంతే కాదు రోజువారీ ఆహారంలో పోషకాలు లేకపోవడం వల్ల కూడా తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మీరు ప్రతి ఉదయం నిద్ర లేచిన వెంటనే తలనొప్పి వస్తే దానిని తేలికగా తీసుకోకపోవడమే బెటర్. ఇది మీ శరీరానికి సరైన పోషకాహారం, సమతుల్య ఆహారం అవసరమని చెప్పే సంకేతం కావచ్చు. మీకూ ఇలాంటి తలనొప్పి వస్తుందా? ఐతే దీనిని నివారించడానికి ఏ రకమైన ఆహారాలు తినాలో ఇక్కడ తెలుసుకుందాం..

**ఉదయం నిద్ర లేచిన వెంటనే తలనొప్పి రావడానికి కారణం ఏంటంటే?**

ఆహారంలో కొన్ని ముఖ్యమైన పోషకాలు లోపించడం వల్ల ఇది జరుగుతుంది. ముఖ్యంగా మెగ్నీషియం లోపం వల్ల నరాల మీద ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది తలనొప్పి, మైగ్రేన్ వంటి సమస్యలను పెంచుతుంది. విటమిన్ బి2, బి12 లోపం కూడా ఈ సమస్యకు కారణమే. అంతే కాదు శీతాకాలంలో తక్కువగా నీరు తాగక పోవడం, ఆహారంలో ఐరన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు లేకపోవడం వల్ల కూడా ఈ తలనొప్పి వస్తుంది.

**తల నొప్పి నివారణకు ఎలాంటి ఆహారం తీసుకోవాలి?**

ఉదయం తలనొప్పి తగ్గాలంటే పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు తినాలి. మెగ్నీషియం కోసం బాదం, గుమ్మడికాయ గింజలు, పాలకూర, అరటిపండ్లు తిపాలి. ఇవి నరాలను సడలించి నొప్పిని తగ్గిస్తాయి. విటమిన్లు బి12, బి2 కోసం గుడ్లు, పాలు, పెరుగు, తృణధాన్యాలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఎందుకంటే ఈ రకమైన ఆహారాలు మెదడుకు శక్తిని అందిస్తాయి. ఉదయం పూట కనిపించే బద్ధకాన్ని కూడా తగ్గిస్తాయి. ఇనుము కోసం పాలకూర, బెల్లం, చిక్‌పీస్, పప్పు ధాన్యాలు తీసుకోవాలి. ఎందుకంటే ఇవి రక్తంలో సరైన ఆక్సిజన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడతాయి. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల కోసం వాల్‌నట్స్, అవిసె గింజలు, చియా గింజలు అద్భుతమైన ఎంపికలు. ఈ ఆహారాలు శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. తలనొప్పిని నియంత్రించడంలో సహాయపడతాయి.




## డిసెంబర్ 31 లాస్ట్ డేట్..

డిసెంబర్ 31 వచ్చేస్తోంది. ఇంకో వారం రోజుల్లో ఈ ఏడాది ముగియనుంది. ఏడాది ముగిసేలోపు మన ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కొన్నింటికి గడువు ముగు స్తోంది. ఈ లోపు మీరు ఆ పనులు చేయక పోతే చాలా నష్టపోవాల్సి ఉంటుంది. మీకు రావాల్సిన డబ్బులను మీరు చేతులారా పొగొట్టుకున్నవారు అవుతారు. ఈ ఏడాది ముగియడానికి ఇంకా 8 రోజులు మాత్రమే మిగిలి ఉంది. మీరు ఉద్యోగులు లేదా వ్యా పారులు అయితే ఈ ఒక్క పని తప్పనిసరిగా చేయాల్సిందే. లేకపోతే కేంద్ర ప్రభుత్వం నుంచి మీకు రావాల్సిన డబ్బులు ఎప్పటికీ రావు. అదేంటంటే.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్.

**డిసెంబర్ 31తో గడువు ముగింపు**

ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయడానికి డిసెంబర్ 31 వరకు మాత్రమే గడువు ఉంది. ఆలస్య రుసుం చెల్లించి మీరు ఆ గుడువులోగా ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ తర్వాత మీరు ఫైల్ చేసినా కేంద్ర ప్రభుత్వం నుంచి వాపసు పొంద లేరు. మీకు రావాల్సిన డబ్బులు ప్రభుత్వా నికే వెళ్తాయి. 2024-25 ఆర్థిక సంవత్స రానికి సంబంధించిన రిటర్న్స్ ఇంకా ఫైల్ చేయకపోతే వెంటనే ఆ పని చేయండి. దీని వల్ల మీరు కట్టిన ట్యాక్స్ మనీ తిరిగి పొందుతారు. లేకపోతే మీకు నష్టమే.

**సెప్టెంబర్‌తో ముగిసిన గడువు**

ఎలాంటి ఛార్జీలు లేకుండా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేయడానికి సెప్టెంబర్ 16 వరకు కేంద్ర ప్రభుత్వం గడువు ఇచ్చింది. ఆ తర్వాత డిసెంబర్ 31 వరకు లేట్ ఛా ర్జీలు చెల్లించి ఐటీఆర్ దాఖలు చేసుకో వచ్చు. ఈ గడువు తర్వాత మీరు ఇక ట్యాక్స్ అమౌంట్‌ను క్లెయిమ్ చేసుకోరు. రూ.5 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్నవారు రూ.వెయ్యి ఆలస్య రుసుం చెల్లించి దాఖలు చేయాలి. ఇక అంతకంటే ఎక్కువ ఇన్‌కమ్ ఉన్నవారు రూ.5 వేలు లేట్ ఫీజు చెల్లించాలి.

**వీటిని రెడీ చేసుకోండి**

ఐటీఆర్ దాఖలు చేయడానికి ముందుగా ఫారం 16, 26%ూూ% ఫారంలను సిద్ధం చేసుకోవాలి. ఇక బ్యాంక్ స్టేట్మెంట్స్, ఎల్ ఐసీ, పీపీఎఫ్ లాంటి పెట్టుబడి ఆధారాలు, ఇంటి రెంట్, లోన్ రసీదులు, బ్యాంక్ వడ్డీ సర్టిఫికేట్స్ వంటివి రెడీగా ఉంచుకోవాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ వెబ్‌సైట్ incometax.govలోకి వెళ్లి ఈఫైలింగ్‌పై క్లి చేసి పాన్ వివరాలు ఇవ్వాలి. మీ ఆదాయానికి తగ్గట్లు అప్లికేషన్ ఫారంను పూర్తి చేసి సబ్మిట్ చేయాలి. రిటర్న్స్ దాఖలు చేసి 30 రోజుల్లోపే ఆధార్ ఓటీపీ, నెట్ బ్యాంకింగ్, డీ అకౌంట్ల వాటిని వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుంది.

## పాత స్ప్లెండర్‌ను ఎలక్ట్రిక్‌గా మార్చుకోండి



భారతదేశంలో దశాబ్దాలుగా అనేక కుటుంబాలకు హీరో స్ప్లెండర్ బైక్ నమ్మకమైన వాహనంగా ఉంది. ఇప్పుడు ఆర్టీవో ఇచ్చిన కొత్త అనుమతితో, పాత స్ప్లెండర్ బైకులను ఎలక్ట్రిక్‌గా మార్చుకునే అవకాశం వచ్చింది. గోగో ఏ1 అనే సంస్థ స్ప్లెండర్ మోడల్స్ కోసం ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ కన్వర్షన్ కిట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఆర్టీవో ఆమోదిత కిట్ సహాయంతో మీ పెట్రోల్ బైక్‌ను కిట్ ధర కేవలం రూ.35,000కే పూర్తిస్థాయి ఎలక్ట్రిక్ వాహనంగా మార్చుకోవచ్చు. అయితే మీ పాత బైక్ లో ఈ కిట్ ను అమర్చిన తర్వాత బైక్ ధర ఇంకా ఎక్కువగా ఉంటుందని గుర్తించుకోండి. ఈ ధర కేవలం కిట్ ధర మాత్రమే. ఈ కిట్ ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 151 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. ఇది రోజువారీ ప్రయాణాలకు, ఎక్కువ దూరాలకు కూడా అనుకూలంగా ఉంటుంది. కొత్త ఎలక్ట్రిక్ బైక్ కొనడానికి లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా, తక్కువ ఖర్చుతో మీ పాత బైక్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. ఈ మార్పిడి పెట్రోల్ ఖర్చులను తగ్గించడమే కాకుండా, పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గిస్తుంది. గోగో ఏ1 దేశవ్యాప్తంగా 50కి పైగా ఫ్రాంచైజీలను ఏర్పాటు చేసి ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్ వంటి సేవలను అందిస్తోంది. అయితే భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ద్విచక్ర వాహనాల్లో హీరో స్ప్లెండర్, స్ప్లెండర్ ప్లస్ బైకులు అగ్రస్థానంలో నిలుస్తాయి. దశాబ్దాలుగా లక్షలాది కుటుంబాలకు ఇవి నమ్మకమైన ప్రయాణ సాధనాలుగా ఉన్నాయి, వాటి మన్నిక, మైలేజ్ కారణంగా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నాయి. అయితే పెరుగుతున్న పెట్రోల్ ధరలు, పర్యావరణ స్పృహ నేపథ్యంలో ఈ పాత బైక్ యజమానులకు ఒక శుభవార్త అందింది. ఆర్టీవో తాజాగా ఇచ్చిన అనుమతితో, తమ పాత స్ప్లెండర్‌ను తక్కువ ఖర్చుతో ఎలక్ట్రిక్ బైక్‌గా మార్చుకునే అద్భుతమైన అవకాశం ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వేగంగా పెరుగుతోంది. పర్యావరణ హితమైన, ఆర్థికంగా లాభదాయకమైన రవాణా పద్ధతుల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు. పూర్తిస్థాయి ఈవీ మోటార్‌సైకిళ్లను మార్కెట్లోకి తీసుకురావడంలో పెద్ద కంపెనీలు ఇంకా నెమ్మదిగా ఉన్నప్పటికీ, గోగో ఏ1 వంటి కొన్ని సంస్థలు ఎలక్ట్రిక్ కన్వర్షన్ కిట్‌ల అభివృద్ధిలో ముందున్నాయి. గోగో ఏ1 ప్రత్యేకంగా స్ప్లెండర్ మోడల్స్ కోసం రూపొందించిన ఎలక్ట్రిక్ కన్వర్షన్ కిట్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ కన్వర్షన్ కిట్ పాత పెట్రోల్ ఇంజిన్‌కు బదులుగా అధిక సామర్థ్యం గల బ్యాటరీ, మోటార్, కంట్రోలర్, వైరింగ్‌ను అమరుస్తుంది. బైక్ అసలు నిర్మాణం, డిజైన్ అలాగే ఉంటాయి. రైడింగ్ అనుభవంలో పెద్దగా మార్పు ఉండదు. ఈ కిట్ అతి ముఖ్యమైన అంశం ఆర్టీవో నుండి అధికారిక ఆమోదం పొందడం. దీనివల్ల కన్వర్ట్ చేసిన బైకులను ఎటువంటి చట్టపరమైన ఇబ్బందులు లేకుండా రోడ్లపై నడపవచ్చు. రిజిస్ట్రేషన్, బీమా వంటి అంశాలు కూడా సమస్యలు లేకుండా కొనసాగుతాయి. ఈ కిట్ మరొక ప్రధాన ఆకర్షణ దాని పనితీరు. ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే, ఇది 151 కిలోమీటర్ల దూరం వరకు రేంజ్ ఇస్తుందని తెలుస్తోంది. కేవలం చిన్న ప్రయాణాలకు మాత్రమే ఈవీలు సరిపోతాయన్న అపోహను ఇది పటాపంచలు చేస్తుంది. రోజువారీ ప్రయాణాలకు, అలాగే పొడవైన మార్గాలకు కూడా ఈ రేంజ్ సరిపోతుంది. ఆర్థికంగా చూస్తే ఈ కన్వర్షన్ కిట్ కేవలం రూ.35,000కే లభిస్తుంది. కొత్త ఎలక్ట్రిక్ బైక్‌ను కొనుగోలు చేయాలంటే కనీసం లక్ష రూపాయలకు పైగా ఖర్చవుతుంది. ఈ ఎంపిక చాలా ఆర్థికంగా, అందరికీ అందుబాటులో ఉండేలా ఉంది. పెట్రోల్ ధరలు నిరంతరం పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఎలక్ట్రిక్ వాహనానికి మారడం ఒక స్మార్ట్ నిర్ణయం. ఇది ఇంధన ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుంది. గోగో ఏ1 దేశవ్యాప్తంగా 50కి పైగా ఫ్రాంచైజీలను స్థాపించింది. ఈ ఫ్రాంచైజీల ద్వారా కన్వర్షన్ కిట్‌ల ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్, విడిభాగాలు, బ్యాటరీ సంబంధిత సహాయం వంటి అన్ని సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ మార్పిడి పర్యావరణానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇంధన వినియోగాన్ని తగ్గించడం, వాయు కాలుష్యాన్ని నియంత్రించడం, పర్యావరణ హితమైన రవాణా పద్ధతులకు మద్దతు ఇవ్వడం ద్వారా ఇది ఆరోగ్యకరమైన వాతావరణానికి దోహదపడుతుంది. తక్కువ ఖర్చు, ఎక్కువ రేంజ్, తక్కువ మెయింటెనెన్స్‌తో ఈ ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్ప్లెండర్ యజమానులకు భవిష్యత్తు రవాణా పద్ధతికి దగ్గరగా వెళ్ళడానికి ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాలపై దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఆసక్తిని పరిగణనలోకి తీసుకుంటే, పాత స్ప్లెండర్‌ను ఎలక్ట్రిక్‌గా మార్చుకోవడానికి ఇదే సరైన సమయం.

### బంగారం ధర

## రూ.3 లక్షల మార్కును దాటుతుందా?

**అమెరికన్ ఆర్థికవేత్త షాకింగ్ కామెంట్స్!**




అమెరికన్ ఆర్థికవేత్త, అనుభవజ్ఞుడైన మార్కెట్ వ్యూహకర్త ఎడ్ యార్దేని బంగారం ధరల గురించి పెద్ద ప్రకటన చేశారు. ఈ దశాబ్దం చివరి నాటికి బంగారం ధరలు గణనీయంగా పెరుగుతా యని యార్దేని అంచనా వేశారు. సీఎన్‌బీసీ టీవీ నివేదిక ప్రకారం.. 2029 నాటికి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఔన్సుకు 10,000కి చేరుకోవచ్చని యార్దేని రీసెర్చ్ అధ్యక్షుడు ఎడ్ యార్దేని అన్నారు. అమెరికన్ స్టాక్ మార్కెట్‌లో ప్రముఖ సూచిక అయిన ఎస్అండ్‌పి 500 ఇండెక్స్ కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం న్యూయార్క్‌లోని కామెక్స్‌లో అంతర్జాతీయ మార్కెట్ బంగారం ధర ఔన్సుకు 4400గా ఉంది. డిసెంబర్ 22న బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అదే 23న భారీగా పెరిగింది. ఈ పెరుగుదలకు కారణం యూఎస్ ఫెడరల్ రిజర్వ్ సమీప భవిష్యత్తులో వడ్డీ రేటును తగ్గిస్తుందనే అంచనా. బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తారు. డాలర్ బలహీన పడటం కూడా బంగారం ధరలు పెరగడానికి ఒక కారణమని భావిస్తారు. 2025లో బంగారం ధరలు 67 శాతం పెరిగాయి.

**బంగారం రూ.3 లక్షలకు చేరుతుందా?**

అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సుకు 4410. ఈ దశాబ్దం చివరి నాటికి బంగారం ధర ఔన్సుకు 10,000కి చేరుకుంటే, బంగారం ధర 127 శాతం పెరగవచ్చు. అంటే బంగారం ధర రెండున్నర రెట్లు పెరగవచ్చు. భారత మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే, %వీజఠ%లో బంగారం రేటు రూ. 135890. 2029 నాటికి ఇది 127 శాతం పెరిగితే, రేటు రూ. 3.08 లక్షలు అవుతుంది. యార్దేని ప్రకారం.. బంగారంలో పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యం. ఎందుకంటే బంగారం ధరలు పెరిగినప్పుడల్లా బంగారం పెట్టుబడిదారులకు ఆశించిన దానికంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. యార్దేనికి స్టాక్ మార్కెట్‌కు కూడా సానుకూల అంచనా ఉంది. ఎస్అండ్‌పి 500 ఇండెక్స్ 7700కి చేరుకోవచ్చని ఆయన అంచనా వేశారు.

**ఈ రోజు బంగారం ధరలు:**

బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం వెండిపై ఏకంగా రూ. 4000 పెరిగి ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,23,000 వద్ద కొనసాగుతోంది. ఇక బంగారం ధర రూ.2400 పెరిగి తులం ధర రూ.1,38,550 వద్దకు చేరుకుంది.

## ప్రపంచంలోని వెండి నిల్వలున్న టాప్ 5 దేశాలు




2025 బంగారం ధరల పెరుగుదల వినియోగదారులను తీవ్రంగా దెబ్బతీ సింది. వెండి అందరినీ ఆశ్చర్య పరిచింది. వెండి ధర రాకెట్ లాగా దూసుకుపోతుంది. వెండి ధర పెరు గుదల రికార్డులన్నింటినీ బద్ద లు కొట్టి పెట్టుబడిదారులకు భారీ ప్రయోజ నాలను అందించింది. ప్రస్తుతం దీని ధర ఆకాశాన్నంటుతున్నాయి. నేడు ఒక కిలో వెండి ధర దాదాపు రూ. 2,19,000. కానీ ప్రపంచంలో ఏ దేశాల్లో వెండి ఎక్కువగా ఉందో మీకు తెలుసా? ఈ టాప్-5 జాబితాలో భారతదేశం ఏ స్థానంలో ఉందో తెలుసు కుందాం..

**పెరూ దేశం:** ప్రపంచంలోనే అతిపెద్ద వెండి నిల్వలను కలిగి ఉంది. దేశంలో దాదాపు 1,40,000 మెట్రిక్ టన్నుల వెండి నిల్వలు ఉన్నాయి. హువారీ ప్రాంతంలోని 'అంటామినా గని' ప్రపంచంలోనే నంబర్ వన్ గని. ఈ గని కారణంగా, వెండి మార్కెట్‌లో పెరూ ఆధిపత్యాన్ని కలిగి ఉంది. ఈ గని కారణంగా పెరూను వెండి రాజు అని పిలుస్తారు. రష్యాలో పెద్ద వెండి నిల్వలు: వెండి నిక్షేపాలు కలిగిన రెండవ అతిపెద్ద దేశం రష్యా. దాని దగ్గర దాదాపు 92,000 టన్నుల వెండి నిల్వలు ఉన్నాయి. సైబీరియా మరియు యురల్స్‌లోని గనులలో పెద్ద మొత్తంలో వెండి ఉత్పత్తి అవుతుంది. రాజకీయ, ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, రష్యా ప్రపంచ వెండి మార్కెట్‌కు గణనీయంగా దోహదపడుతుంది. ఇది రష్యన్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది.

**చైనా- ఉత్పత్తి శిఖరం:** ఇక వెండి విషయంలో చైనా మూడవ స్థానంలో ఉంది. ఈ దేశం దాదాపు 70,000 మెట్రిక్ టన్నుల వెండిని ఉత్పత్తి చేస్తుంది. హెనాన్ ప్రావిన్స్‌లోని యింగ్ గని చైనాకు వెండిని అందిస్తోంది. ప్రతి సంవత్సరం చైనా నుండి పెద్ద మొత్తంలో వెండి ఉత్పత్తి అవుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా అరుదైన మట్టి ఖనిజాల నుండి బంగారం, వెండి, జింక్ వరకు ప్రతిదాని ఉత్పత్తిలో చైనా దూకుడుగా ముందుకు వచ్చింది. దీని కారణంగా చైనా ఆర్థిక వ్యవస్థ బలంగా మారింది. నాలుగో స్థానంలో పోలాండ్: పోలాండ్ నాల్గవ స్థానంలో ఉంది. ఆ దేశం దాదాపు 61,000 టన్నుల వెండిని ఉత్పత్తి చేస్తుంది. ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీ పోలాండ్‌లో అతిపెద్ద వెండి, రాగి ఉత్పత్తిదారు. 2024లో గ్లోగోవ్ కాపర్ స్మెల్టర్‌లో వెండిని శుద్ధి చేశారు. మెక్సికో ఒక

**ప్రధాన వెండి ఉత్పత్తిదారు:** పోలాండ్ తర్వాత వెండి ఉత్పత్తిలో మెక్సికో ఐదవ అతిపెద్ద దేశం. ఈ దేశంలో దాదాపు 37,000 టన్నుల వెండి నిల్వలు ఉన్నాయి. జకాటెకాస్‌లోని న్యూమాంట్ వై పెనాస్కిటో గని మెక్సికోలో రెండవ అతిపెద్దది. అలాగే ప్రపంచంలో ఐదవ అతి పెద్దది. వెండి ఉత్పత్తికి మెక్సికో ప్రధాన దోహదపడుతుంది.

**భారతదేశం ర్యాంక్ ఎంత?**

వెండి ఉత్పత్తిలో భారతదేశం టాప్-5లో లేదు. ఈ జాబితాలో భారతదేశం ఉత్పత్తిలో స్థానం పొందలేదు. భారతదేశం ఒక పెద్ద వినియోగదారు. దేశం పెద్ద మొత్తంలో వెండిని దిగుమతి చేసుకుంటుంది. ఇది స్వచ్ఛమైన వెండిని కూడా ఎగుమతి చేస్తుంది. భారతదేశంలో వెండి నిల్వలు పరిమితంగా ఉంటాయి. కానీ భారతదేశం ప్రపంచ మార్కెట్‌లో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

## కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, డిసెంబర్ 23 (నినాదం)** : మీర్పేట్ – హెచ్ బీ కాలనీ డివిజన్ లోని 9 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాది ముబారక్ పథకం చెక్ లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కల్యాతణలక్ష్మి మరియు షాదిముబారక్ పథకం పేదింటి ఆడపడుచుల పెళ్ళిళ్ళకి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా జరగాలి అని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయలతో పాటు తులం బంగారం ఇచ్చి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని 9 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాదిముబారక్ పథకం చెక్కులు రిలీజ్ చేయించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తహసీల్దార్ పూల్ సింగ్ చౌహాన్ పాల్గొన్నారు.

## కాలనీలలో ప్రతి రోజూ చెత్త సేకరణ సక్రమంగా జరగాలి

**బొంతు శ్రీదేవి యాదవ్**



**కాప్రా, డిసెంబర్ 23 (నినాదం)** : చర్లపల్లి డివిజన్‌లో స్వచ్ఛ ఆటోలు సిబ్బందితో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కలిశారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో ప్రతి రోజూ చెత్త సేకరణ సక్రమంగా జరగాలని, పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీల్లో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకొని, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ చర్లపల్లి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కార్పొరేటర్ పిలుపు నిచ్చారు.

## రైతుల అవసరాలకు తగిన రుణాలు అందించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్**



**రంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 23 (నినాదం) :** రైతుల అవసరాలకు తగిన రుణాలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ అన్నారు. 2026–27 సంవత్సరా నికి సంబం ధించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను ఖరారు చేయడానికి మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాలకు సంబంధించిన జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను రైతుల అవసరా లకు తగిన విధంగా ఉండాలని, గత సంవత్సరం కంటే 25 శాతానికి పెంచాలని, ప్రత్యేకంగా వరి, పత్తి, మొక్కజొన్న మరియు కొన్ని నగదు పంటలకు పెంచాలని సూచించారు. జిల్లా అధికారు లందరూ కమిటీకి తమ అభిప్రాయాలను తెలిపారు. రైతులకు ఫైనాన్సింగ్‌కు సంబంధించిన అన్ని విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో సీఈఓ డీసీబీ భాస్కర సుబ్రహ్మణ్యం, జనరల్ మేనేజర్ ప్రభాకర్ రెడ్డి, నాబార్డు డిడిఎం, రంగారెడ్డి జిల్లా ఎల్డీఎం సుశీల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా, హార్టీకల్చర్ అధికారి సురేష్, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు




**సిద్దిపేట(నినాదం):** మనం తినే ప్రతి మెతుకు వెనుక ఒక రైతు పడ్డ కష్టం, చెమట చుక్కలు ఎండనక, వాననక, పగలనక, రాత్రనక అహర్నిశలు శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న రైత న్నల యొక్క నష్టాలు కష్టాల గురించి విద్యార్థులు వారి నృత్యా లతో చాలా అద్భుతంగా చూపిం చడం జరిగింది.. ప్రిన్సిపాల్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతు రైతులే దేశానికి వేన్నుముకలంటివారు. అహర్నిశలు కష్టపడుతున్న రైతుల పనులు కార్యక్రమాలను విద్యార్థులకు చాలా చక్కగా వివరించారు. మట్టిని దైవంగా భావిస్తాడు...రైతు పైరును ప్రాణంగా భావిస్తాడు... స్వేదంతో పంట పండిస్తాడు. రైతు రాజ్యం రావాలని...రైతు రాజు కావాలని రైతు రాజు లా మారాలని కోరుకుంటూ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎర్రబోలు శ్రీకాంత్ రెడ్డి ఎర్రబోలు రాజిరెడ్డి, ఎర్రబోలు రాజారెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన బాధ్యతలు చేపట్టిన సర్పంచ్లకు ఘన సన్మానం



**మహేశ్వరం డిసెంబర్ 23 (నినాదం) :** కడ్తాల్ మండల పరిధిలోని కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయము నూతనగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులుకు ఘనంగా సన్మానించారు. ఈ రోజు రంగారెడ్డి జిల్లా:కడ్తాల్ మండల కేంద్రంలో కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయము నూతనగా గెలుపొందిన లిలికడ్తాల్ గ్రామ సర్పంచ్ రాయిగంటి బిక్షపతి మరియు ఉప సర్పంచ్ యాదిగిరి రెడ్డి మరియు గానుగు మరల తండా సర్పంచ్ బాణావత్ సేవ్యా నాయక్ ఉప సర్పంచ్ లక్పతి నాయక్‌లిలికస్తూర్బా ప్రిన్సిపాల్ టీచర్ సన్మానం చేసి ఘనంగా కేక్ కట్ చేయడం జరిగింది కస్తూర్బా స్కూల్ లో గాని హాస్టల్ లో ఉన్న సమస్య ని పరిస్కరించుడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు చాంది లక్ష్మాన్ నాయక్,మాజీ వార్డు సభ్యులు బీమాన్ నాయక్,టిక్ లాల్ నాయక్, లచ్య నాయక్, కడ్తాల్ వార్డు సభ్యులు కృష్ణ, మహేష్,సీతారాం, సక్రు,నాయకులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసిన షాపూర్‌నగర్ మార్కెట్ వ్యాపారులు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23 (నినాదం) :** షాపూర్‌నగర్ మార్కెట్‌లో కూరగాయలు, పండ్ల వ్యాపారాలు చేసుకుంటున్న వ్యాపారులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు కూన రఘు గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్‌ను ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా షాపూర్‌నగర్ మార్కెట్ పరిసరాల్లో పాదచారులు రోడ్లు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాపారులు తెలిపారు. ముఖ్యంగా మార్కెట్ వద్ద జీబ్రా క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని, వ్యాపారులకు అనవసర ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ పోలీసుల చర్యల్లో సానుకూల మార్పులు తీసుకురావాలని వినతిపత్రం ద్వారా కోరారు.వ్యాపారుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ వ్యాపారులు కల్లు రామ్, పన్నా లాల్, బలరాం, షఫీ, చాంద్, బిల్లా రవి, భాస్కర్, రాకేష్ భాటి, బల్ దేవ్, శ్రీనివాస్, మోజీ రామ్ భాటి పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో క్రమశిక్షణ సమన్వయం ముఖ్యం

**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్, డిసెంబర్23(నినాదం):** జిల్లా పోలీస్ కార్యాలయంలో డి పి వో పనిచేస్తున్న వివిధ విభాగాల పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మంగళవారం ప్రత్యేకంగా సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ప్రతి విభాగం పనితీరును, పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధించి పలు కీలక సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది అత్యంత ప్రధానమని, ప్రతి అధికారి సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కార్యాలయానికి వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విభాగాల మధ్య పరస్పర సమన్వయం ఉన్నప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని, సహోద్యోగులందరూ ఒకే కుటుంబంలా కలిసి పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా, నిరంతరం విధుల్లో ఉండే సిబ్బంది మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండటానికి పనిని ప్రణాళికాబద్ధంగా విభజించుకోవాలని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, విధుల్లో పారదర్శకతను పెంచాలని పిలుపునిచ్చారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా, ఉత్సాహవంతమైన వాతావరణంలో పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆమె ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయం లోని వివిధ విభాగాలను పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్ , డిసిఆర్‌బి డిఎస్పి జానయ్య , ఏఓ ఖాజా మోహినోద్దీన్ ,ఆర్ఐ డేవిడ్ విజయ్ కుమార్ ,డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు భిక్ష కార్యక్రమం



**అల్వాల్, డిసెంబర్ 13( నినాదం) :** మల్కాజ్గిరి డివిజన్ పరిధి లోని చాణక్యపురి అయ్యప్ప దేవాలయంలో కాంగ్రెస్ నాయకుడు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైనంపల్లి హనుమంత రావు కుమారుడు మైనంపల్లి శివాంకుబాబు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సంతోష్ రాందాస్, ముదిరాజ్, కన్నా, యాదగిరి, శోభన్ ముదిరాజ్, రాజు శ్రీధర్ సాయి సురేష్ సింగ్ ఇస్త్రారీ, తదితరులు పాల్గొన్నారు

## నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తున్నాం

**బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్, కైసర్ నగర్ లోనీ “ఓం” మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్, ట్రాన్స్ ఫార్మర్ ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బోరు ప్రారంభించగా, సుమారు 5 లక్షల రూపాయల సొంత నిధులతో బోరును వేయించి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కు సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘం శరణం గచ్ఛామి, ఐకమత్యమే మహాబలమని సంఘ సభ్యులందరూ ఐకమత్యంగా ఉండి సంఘ అభివృద్ధికి కృషి చేస్తే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమని అన్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణపల్లో భాగంగా నూతనంగా బోరును, ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించడం జరిగిందని, రానున్న కాలంలో నాయి బ్రాహ్మణుల సేవా సంఘం భవన నిర్మాణాన్ని పూర్తిచేసి నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఓ మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయి, ప్రధాన కార్యదర్శి విఎస్ఆర్ వెంకటేష్ నాయి , మాజీ అధ్యక్షులు రేనయ్య నాయి, మాజీ ప్రధాన కార్యదర్శి పరమేష్ నాయి, మాజీ ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ మరియు సంఘ సభ్యులు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, సుంకరి చందు, నాగేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబ, నవీన్, శ్రీరాములు గౌడ్, చంద్ర శేఖర్ గౌడ్, ప్రసాద్, శివా నాయక్, జునైద్, గౌస్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సిద్దులూర్ సర్పంచ్



**వికారాబాద్, డిసెంబర్ 23(నినాదం):** రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రం లోని క్యాంపు కార్యాలయంలో సిద్దులూర్ సర్పంచ్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనను స్పీకర్ సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ ఉప సర్పంచ్ వెంకటేషం గౌడ్, పది మంది వార్డు సభ్యులు కూడ చేరారు. ఈ కార్యక్రతమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రసాయనాలతో శ్వాసకోస సమస్యల నుండి కాపాడండి

**ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షులు వినయ్ రెడ్డి**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 23 (నినాదం) :** రసాయనాల వలన తలెత్తుతున్న శ్వాసకోశ సమస్యల నుండి రక్షించాలని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షులు వినయ్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ నాయకులు మంగళవారం బండ్లగూడ జాగిర్ డిప్యూటీ కమిషనర్ శరత్ చంద్రను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణారెడ్డి కాలనీలోని ఏడవ నెంబర్ వీధిలో ఎం.ఓ.ఎం పివిసి ప్రింటింగ్ ఫర్మ్ నుండి విషపూరిత రసాయనాలు వెలుబడుతున్నాయన్నారు. ఈ వాసనతో పిల్లలు పెద్దలు అందరికీ అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు. పీవీసి ప్రింటింగ్ ప్రక్రియలో విడుదలవుతుంది వినైల్ క్లోరైడ్, డైరెక్షన్ వంటి రసాయనాల వలన శ్వాసకోశ సమస్యలతో పాటు అలర్జీ వస్తున్నాయని తెలియజేశారు. ఈ సమస్యను భూ యజమానులకు తెలియజేసిన స్పందించడం లేదన్నారు. గత జూలైలో బండ్లగూడ జాగిర్ కమిషనర్ కు విన్నవించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవని తెలిపారు. ప్రస్తుతం ఈ సమస్య మరింత తీవ్రతరమైన నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షులు వినయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, విజయ చారి, కిష్టారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ మురళీధర్, శాంతి స్టేట్ ప్రెసిడెంట్ రామన్న, వినాయక్ నగర్ ప్రెసిడెంట్ లక్ష్మన్న, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఫీల్ గుడ్ హోమ్స్ హేమ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌కేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా ఆర్ కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నిపుణమైన ఉపాధ్యాయుల సలహాలు సూచనలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందజేస్తున్నారు. మంగళవారం లింగంపల్లి జడ్. పి. హెచ్. హైస్కూల్, బాలికల పాఠశాలలో దాదాపు 400 మంది విద్యార్థిని, విద్యార్థులకు పార్లమెంటు సభ్యులకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయరంగంలో ఎంతో మంది పేదవారికి సహాయ సహకారాలు అందించిన బిక్షపతి యాదవ్ కుటుంబం విద్యారంగంలో కూడా వారికి తోచిన సహాయం ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం చేపడుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారు ఉన్నత చదువులు చదువుకుని సమాజానికి, వారి యొక్క కుటుంబానికి మంచి పేరు తీసుకొస్తారని సదుద్దేశంతో ఉచితంగా పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందించదగ్గ విషయం అని తెలిపారు. అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులచే రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా తయారు చేయించిన గైడ్స్ ని విద్యార్థిని విద్యార్థులు బాగా సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు తీసుకొని ట్రస్టు సేవలు అందిస్తామని సభా ముఖంగా తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఆర్థికంగా వెనుకబడిన వారికి పై చదువుల కోసం మా ట్రస్టు ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని ట్రస్ట్ యాజమాన్యం బిక్షపతి యాదవ్, రవికుమార్ యాదవ్ లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు సుభాష్ చంద్ర రెడ్డి, బల్వంత్ రెడ్డి, నాయకులు బుచ్చిరెడ్డి ,వసంత్ యాదవ్, ఎల్లేష్, రామరాజు, కేశవ్, మనోహర్, లక్ష్మణ్, కిషోర్, రాజు శెట్టి, శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, సునీల్ రెడ్డి, హనుమంతు నాయక్, గోపాల్ రావు, సీతారామరాజు, వెంకటేష్, నర్సింగ్ రావు, రాజేష్ గౌడ్, గణేష్, జితేందర్, వినోద్ యాదవ్, సోమయ్య, బాబు, వీరు యాదవ్, రాము, శ్రీనివాస్, వేణు, అజయ్, పద్మ, విజయలక్ష్మి, జ్యోతి, లక్ష్మీ, భాగ్యశ్రీ, మీనమ్మ, పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**హిందూసంఘాల నాయకులు**



**కొడంగల్, డిసెంబర్,23(నినాదం) :** బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని భారత ప్రభుత్వాన్ని హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఇటీవల బంగ్లాదేశ్ లో హిందూ యువకుడు దీప్ చంద్ ను హింసించి, హత్యచేసిన ఘటనకు నిరసనగా కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో హిందూ సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, బంగ్లాదేశ్ లో రోజురోజుకూ హిందువుల పై దాడులు, అరాచకాలు పెరిగిపోతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడ జరుగుతున్న అరాచకాలు, దాడులు ఆపాలని డిమాండ్ చేశారు.బంగ్లాదేశ్ లో ఉన్న హిందువుల కు మానప్రాణ రక్షణ కల్పించాలని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో హిందూ వాహిని, విశ్వ హిందూ పరిషత్, ఆర్ ఎస్ ఎస్, భజరంగ్ దళ్,తపస్ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకు నాణ్యమైన, పౌష్టికాహారం

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఇందిరమ్మ క్యాంటీన్ పథకం ద్వారా పేదలు అత్యంత తక్కువ ధరకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని పొందవచ్చునని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగ ళ వారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీ మియాపూర్ చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లో 5.రూపాయలకే ఆల్పాహారం పథకాన్ని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని డిసి శశిరేఖ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఏ ఎమ్ ఓ హెచ్ రవి కుమార్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ క్యాంటీన్లలో నేటి నుండి రుచికరమైన టిఫిన్ కూడా అందుబాటులోకి రానున్నదని తెలిపారు. పేదవాడు ఉదయం పూట అర్ధ ఆకలితో ఉండకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో ఆల్పాహారం పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ఇడ్లీ, పూరీ, వడ, ఉప్మా, పొంగల్ వంటి టిఫిన్లను ప్రజలకు అందించనున్నారని తెలిపారు. పేదవాడి ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ చక్కటి అవకాశాన్ని చుట్టుపక్కల పరిసర ప్రాంత వాసులు, ప్రయాణికులు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు కార్యకర్తలు, కాలనీల వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మండల బజరంగ్ దళ్ సంయోజక్‌గా ధర్మసాగర్ కావాలి శివ నియామకం



**చేవెళ్ల డిసెంబర్ 23( నినాదం):** చేవెళ్ల మండలంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలమూరు విభాగ్ బజరంగ్ దళ్ సంయోజక్ గూడెం రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గూడెం రమేష్ మాట్లాడుతూ... బజరంగ్ దళ్ సేవ, సురక్ష, సంస్కార్ అనే భావాలతో ముందుకు సాగుతుందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ, జాతీయ సమైక్యత, యువతలో సాంస్కృతిక విలువల పెంపొందనలో బజరంగ్ దళ్ కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. ఆలయాల రక్షణ, గోసంరక్షణ, సేవా కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, అలాగే సమాజంలో హిందూ ఐక్యత బలోపేతమే లక్ష్యంగా సంస్థ పని చేస్తోందని వివరించారు. అదేవిధంగా హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ప్రతి హిందువుకు ఉందన్నారు. నూతన బజరంగీలను క్రమశిక్షణతో, దేశభక్తి, ధార్మిక చైతన్యంతో తీర్చిదిద్దుతూ.. సమాజ హితం, సనాతన ధర్మ పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సమావేశంలో చేవెళ్ల మండల బజరంగ్ దళ్ సంయోజక్‌గా ధర్మసాగర్ కావాలి శివను నియమించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్వాడి సెల్ షాప్ ముందు స్థానికుల ఫ్లెక్సీ ఏర్పాటు

**రిటైల్ అమ్మకాలు చేపడితే చర్యలు తీసుకుంటాం**

**రాందేవ్ మొబైల్ యజమానికి తెలిపిన మొబైల్ షాప్ యూనియన్**




**జమ్మికుంట, డిసెంబర్ 23 (నినాదం) :** జమ్మికుంట గాంధీ చౌరస్తా సమీపంలో ఉన్నటువంటి మార్వాడి కి చెందిన రాందేవ్ మొబైల్స్ షాప్ వద్ద స్థానిక మొబైల్ షాప్ యూనియన్ సభ్యులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసుకున్న మొబైల్ షాప్ యూనియన్ సభ్యులు మంగళవారం రాందేవ్ మొబైల్ షాప్ వద్దకు వచ్చి స్థానికంగా మీరు రిటైల్ అమ్మకాలు కొనసాగించడం వల్ల మా జీవనోపాధి కోల్పోతున్నామని గతంలో ఈ విషయంపై చర్చించడం జరిగిందని అయినప్పటికీ రాందేవ్ మొబైల్ షాప్ యజమాని రిటైల్ అమ్మకాలు కొనసాగిస్తున్నారని ఇకపై రిటైర్ అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని తెలుపుతూ ఆ షాపు వద్ద బ్యానర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే జమ్మికుంట పట్టణంలో మార్వాడీలు తమ వ్యాపారాలను విస్తరిస్తూ స్థానికంగా ఉన్న మా కడుపులు కొడుతున్నారని ఇది ఇలాగే కొనసాగితే స్థానిక మొబైల్ షాప్ యజమానులు నడిరోడ్డున పడే అవకాశం ఉందని ఇలాంటివారిని ప్రోత్సహించకుండా స్థానికులు మన వారి వద్ద తమ క్రయవిక్రయాలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొబైల్ షాప్ ఇండియన్ గౌరవ అధ్యక్షులు కుసుమ శ్రీనివాస్ అధ్యక్షులు ముషం సత్యనారాయణ ఉపాధ్యక్షులు వంగ మోహన్ కోశాధికారి చిన్నాల రమేష్ తో పాటు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**జమ్మికుంట, డిసెంబర్ 23 (నినాదం):** జనవరిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాటి రానా ప్రతాప్ పిలుపు నిచ్చారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జనవరి 5.6.7 తేదీలలో వరంగల్ లో జరిగే 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ మాట్లాడుతూ. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఏర్పడి 50 సంవత్సరాలు పురస్కరించుకొని విప్లవ విద్యార్థుల అమరవీరుల ఆశలను ముందుకు తీసుకుపోవడం కోసం. శాస్త్ర విద్య సాధనకై, విద్యార్థుల హక్కులకై, విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ అనేక ఉద్యమాలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ విద్యకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ విద్యా సంస్థలను మూసి వేసే పరిస్థితికి తీసుకువస్తుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం



పెట్టాలని ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 5. 6. 7 తేదీలలో వరంగల్ లో జరిగే 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభల లో విద్యా రంగంపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకుని ఉద్యమాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ మహాసభల కి విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షుడు అంగడి దేవేందర్, సహాయ కార్యదర్శి బుసారపు దిలీప్, జిల్లా కోశాధికారి కొయ్యడ రాకేష్, జిల్లా నాయకులు సాయికృష్ణ, కౌశిక్, మణితేజ, అరుణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పాతికేళ్ల నా నమ్మకాన్ని నిలబెట్టారు

**సర్పంచ్, ఉప సర్పంచ్ లను గెలిపించిన మీకు కృతజ్ఞతలు**

**గ్రామాలను అభివృద్ధి చేయండి మీకు అండగా ఉంటా**

**సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఈటెల**





**జమ్మికుంట, డిసెంబర్ 23 (నినాదం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించిన హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు బిజెపి నాయకులు ఈటల రాజేందర్. మంగళవారం నియోజకవర్గంలో ఇటీవల గెలుపొందిన బిజెపి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఆయన కమలాపూర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ, పాతిక సంవత్సరాల నా నమ్మకాన్ని నియోజకవర్గ ప్రజలు నిలబెట్టారని వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. నా నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాపై అభిమానంతో బిజెపి నాయకులను గెలిపించిన మీకు గెలిచిన సర్పంచ్‌లు మెరుగైన పాలన అందిస్తారని వారికి అండగా నేను ఉంటానని తెలిపారు. ఇదే ఉత్సాహంతో రానున్న ఎన్నికల్లో తమ సత్తా చాటాలని హుజురాబాద్ నియోజకవర్గానికి నాకు పాతిక సంవత్సరాల అనుబంధం ఉందని ఆ అనుబంధం ఇలాగే కొనసాగిస్తూ మీ అందరికీ అండగా ఉంటానని రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి ఉంచుతానని పేర్కొన్నారు.

**ప్రజల విశ్వాసాన్ని కాపాడండి : ఎంపీ ఈటెల**

మీపై నమ్మకంతో మిమ్మల్ని గెలిపించిన ప్రజల విశ్వా సాన్ని కాపాడు కుంటూ వారికి మంచి పరిపాలన అందించాలని వారికి అండగా ఉండాలని మీకు ఏ కష్టమొచ్చినా మీకు అండగా నేను ఉంటానని ఎవరికి భయప డాల్సిన అవసరం లేదని ఈటల రాజేందర్ సర్పంచుల కు హామీ ఇచ్చారు. నిర్భయంగా నిజాయితీగా సేవ చేయాలని అప్పుడే ప్రజల్లో మీరు నిజమైన నాయకుడిగా ఉంటారని తెలిపారు.

**విలాసాగర్ సర్పంచ్ శ్రీధర్ పై ప్రశంసలు**

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచి గెలిచిన గరిగంటి శ్రీధర్ అతని పాలక వర్గాన్ని ఈటల రాజేందర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. మీపై నమ్మకంతో ప్రజలు మిమ్మల్ని గెలిపించాలని వారికి అండగా ఉంటూ సేవ చేయాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి విలాసాగర్ సర్పంచ్ గరిగంటి శ్రీధర్ ఉపసర్పంచ్ అరెల్లి దివ్యభాస్కర్ వార్డు సభ్యులు మరి మధురి గణేష్ వేలుకుల లక్ష్మి గరిగంటి లింగమూర్తి అరెల్లి గణేష్ రాచపల్లి శైలజ రాజకుమార్ తోపాటు నాయకులు పోతరవేన సంపత్ దళిత నాయకుడు రాచపల్లి వెంకటేష్ గరిగంటి శంకర్ కుమార్ కుక్కల రమేష్ సిరిసేటి మొగిలి గౌడ్, కుక్కల అశోక్ బాబు రాజయ్య గరిగంటి అశోక్ గిరి సందీప్ శ్రీను అశోక్ అడ్డూరి రవి చెల్పూరి రాజు ముంజాల సంతోష్ నాగరాజు చింటూ వాసు తదితరులు పాల్గొన్నారు.

## మౌనం బలహీనత కాదు, అది మేధావి నాయకుల ఆయుధం

**కరీంనగర్, డిసెంబర్ 23(నినాదం):** బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు బీఆర్ఎస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు పార్టీపై ఎమ్మెల్యే సత్యం, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గత రెండేళ్లలో ప్రజలు బీఆర్ఎస్‌ను మర్చిపో యారన్న కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను జీవీ ఖండిస్తూ, హైడ్రా, మూసీ అక్రమ కూల్చివేతలు, బాణకచర్ల భూసేకరణ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేసింది బీఆర్ఎస్‌నేనని తెలిపారు. కెసిఆర్ నాయక త్వంలో పథకాలు ఏవీ ప్రవేశపెట్టలేదని మంత్రి చేసిన ఆరోపణలకు జి వి మాట్లా డుతూ, కెసిఆర్ ప్రవేశపెట్టిన, కెసిఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, రైతు బీమా, 24 గంటల విద్యుత్ సరఫరా, హరిత హారం, మెడికల్ కాలేజీలు, విదేశీ



విద్యా స్కాలర్‌షిప్‌లు వంటి పథకాలను గుర్తుచేస్తూ, ఇవన్నీ తెలియకపోవడమే కాంగ్రెస్ నాయకుల రాజకీయ అవగాహనకు నిదర్శనం అన్నారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్ట్ డీపీర్, లా అండ్ ఆర్డర్, పింఛన్లు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుదల వంటి కీలక అంశాలపై కెసిఆర్ లేవనెత్తిన ప్రశ్న లకు సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నా రని మండిపడ్డారు. మౌనం బలహీనత కాదు, అది మేధావి నాయకుల ఆయుధం అని జీవీ అన్నారు. గాంధీ, నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, పీవీ నరసింహారావు, డా. మన్మో హన్ సింగ్ వంటి మహానేతలు కూడా అవసరమైన సమ యంలో మౌనాన్ని ఆయుధంగా మార్చుకొని చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. శాసనసభ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కాదని, అది ప్రజా సమస్యలపై చర్చించేందుకు మాత్రమేనని స్పష్టం చేశారు. కవిత అంశాన్ని పదేపదే లాగి రాజకీయాలు చేయడం బలహీనతకు నిదర్శనమని పేర్కొంటూ, ఇందిరా గాంధీ ప్రధాని అయిన సమయంలోనే ఆమె కోడలు మేనకా గాంధీ కాంగ్రెస్ నుంచి విడిపోయితన స్వంత రాజకీయ ప్రయాణం ప్రారంభించారనే చరిత్రను కాంగ్రెస్ నేతలు మర్చిపోవద్దన్నారు.


## ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



**కరీంనగర్, డిసెంబర్ 23(నినాదం):** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా స్థానిక జ్యోతి నగర్‌లోని ఎస్ఆర్. ప్రైమ్ పాఠశాలలో రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరి సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ ట్రైనింగ్, కరీంనగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులే దేశానికి వెన్నెముకలని, వారి కష్టానికి సముచిత గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యవసాయం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవు తుందని విద్యార్థులు చిన్నతనంలోనే రైతుల విలువలను తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల జోనల్ ఇంచార్జ్ శశిధర్, ప్రిన్సిపాల్ నాగ ప్రణవి మాట్లాడుతూ రైతుల జీవన విధానం, వ్యవసాయ ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగా హన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటకు రైతే ధర నిర్ణయించే చట్టాన్ని తీసుకురావాలి.

**-సామాజికవేత్త డాక్టర్ అంబాల ప్రభాకర్**



**జమ్మికుంట, డిసెంబర్ 23 (నినాదం):** జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా మంగళ వారం హుజరాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట పట్టణానికి చెందిన శంకర్ కొమురయ్య , శాలపల్లి గ్రామానికి చెందిన గంట కోమూరమ్మ కొమురయ్య దంపతులు, రవీందర్ రెడ్డి, మేఘమాల రెడ్డి, సాగర్ రెడ్డి ఉన్నటువంటి రైతు పంట పొలాలకు వెళ్లి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఆల్రౌండర్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ఈ సందర్భంగా రైతు రాత్రింబవళ్లు కాయ కష్టం చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక దళారుల చేతిలో మోస ఉన్నారని కన్నీరు మున్నీరు అవుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తర్వాత తీసుకొని రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధర కల్పించి రైతు శ్రేయస్సుకు పాటు పడాలని విజ్ఞప్తి చేశారు. రైతే రాజు అనే నినాదం వరకు పరిమితం అయిందని, రైతులకు గిట్టు బాటు ధర రాక అప్పుల పాలు అయి ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని అన్నారు.

## కొండగట్టుకు పాదయాత్ర చేసిన సర్పంచ్ జయ-ప్రసాద్



**మల్యాల డిసెంబర్ 23(నినాదం):** ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బిజెపి పార్టీ తరపున గెలిచిన బొట్ల జయ-ప్రసాద్ మంగళ వారం మల్యాల నుండి కొండగట్టు కు పాదయాత్ర చేపట్టి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదలు అందించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు


**కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, డిసెంబర్ 23(నినాదం):** రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో తరచుగా ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి, గత కమిటీ సమా వేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లా డుతూ, జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివా రణ చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లో చర్చించిన అంశాలకు సంబంధించి చర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు. పాఠశాల బస్సులపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ అతికించాలని సూచించారు. జనవరి 1 నుండి 31వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఉత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిం చాలని సూచించారు. తిమ్మాపూర్ లోని సారథి ట్రాఫిక్ అవగాహన పార్కును విద్యార్థులు సందర్శించేలా చూడాలని తెలిపారు. విభిన్న కార్యక్ర మాల ద్వారా రోడ్డు అవగాహన మాస ఉత్సవా లు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లా డుతూ, జిల్లాలో ఎక్కువ గా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గురించి వివరించారు. గత సంవత్సరం కాలంలో ప్రమాదాలు, మరణించిన వారి సంఖ్య తదితర వివరాలు వెల్లడించారు. కరీంనగర్- జగిత్యాల రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు ఎక్కువగా ఉన్నందున రాత్రి వేళల్లో దారి కనిపించక చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సంభవిత అధికారులు ఈ మార్గంలో వాహనదారులకు ఉన్న ఇబ్బందులను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 45వ డివిజన్ సమస్యలపై పోరాటానికి యూత్ కాంగ్రెస్ సిద్ధం

**-జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాలిద్ అహ్మద్ పిలుపు**



**కరీంనగర్, డిసెంబర్ 23(నినాదం)** నగరంలోని 45వ డివిజన్ ప్రజా సమస్యల పరిష్కారానికి యూత్ కాంగ్రెస్ సమిష్టిగా పోరాడుతుందని జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాలిద్ అహ్మద్ స్పష్టం చేశారు. కరీంనగర్‌కు విచ్చేసిన ఆయన, 45వ డివిజన్‌కు చెందిన కాంటెస్టింగ్ కార్పొరేటర్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ప్రజా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సయ్యద్ ఖాలిద్ అహ్మద్ మాట్లాడుతూ, డివిజన్‌లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, త్రాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి ప్రతి అంశంపై ప్రజల తరపున యూత్ కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. యువతే దేశ భవిష్యత్తు యువత శక్తిని సమాజాభివృద్ధికి వినియోగించాలి ప్రజల సమస్యలపై స్పందించే నాయకత్వం అవసరం అజీమ్ లాంటి యువ నాయకులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి యూత్ కాంగ్రెస్ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని పేర్కొన్నారు ప్రతి సమస్యపై అజీమ్ ముందుండాలి, పూర్తి మద్దతు ఇస్తాం: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీద్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజీద్ మాట్లాడుతూ, 45వ డివిజన్‌లో ఉన్న ప్రతి సమస్యపై మహమ్మద్ అజీమ్ ముందుండి పోరాడాలని సూచించారు. ప్రజలకు సంబంధించిన ఏ సమస్య వచ్చినా యూత్ కాంగ్రెస్ అజీమ్‌తో కలిసి ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైతే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

**యువత శక్తిని సమాజ మార్పుకు వినియోగించాలి...**

ఈ సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్విష్ టౌన్ ప్రెసిడెంట్ విశాల్ పున్నం మధు అంజన్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

**కరీంనగర్, డిసెంబర్ 23(నినాదం):** కరీంనగర్ జిల్లా కబడి సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం హాకీ మైదానంలో ఈనెల 25 నుంచి 28 వరకు 72వ రాష్ట్రస్థాయి సీనియర్స్ పురుషుల మహిళల కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ సంఘం చీఫ్ పాటర్న్ పారామిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఈ ప్రసాద్ రావు తెలిపారు. మంగళవారం మంకమ్మ తోటలోని పారమిత పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కరీంనగర్ వేదికగా 17 సంవత్సరాల అనంతరం కబడ్డీలో రాష్ట్ర పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . పోటీలను ఘనంగా నిర్వహించడానికి తెలిపారు. తెలంగాణ లోని 33 జిల్లాల నుంచి క్రీడాకారులు రాలున్నట్లు పేర్కొన్నారు. 1200 మంది క్రీడాకారులు 100 మంది రెఫరీలు, 40 మంది కబడి సంఘం బాధ్యులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఏషియన్ గేమ్స్ లో కబడ్డీ ఉండగా ఒలంపిక్ లాంటి మెగా పోటీలకు కూడా భవిష్య త్తులో కబడ్డీ క్రీడ ఎంపిక అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కబడ్డీ సంఘం అధ్య క్షులు డాక్టర్



అమిత్ కుమార్ మాట్లాడు తూ, నాలుగు రోజుల పాటు, అట్టహా సం గా కబడ్డీ పోటీలు జరగనున్నట్లు పేర్కొ న్నారు ఆస్ట్రో టర్ఫ్ మైదానాలపై పోటీలు జరుగుతాయని, లీగ్ కం నాకౌట్ పద్ధతి లో పోటీలు జరగనున్నట్లు పేర్కొ న్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలం గాణ రాష్ట్ర జట్లకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీలకు సంబంధించిన ఏర్పాట్లు బుధవారంతో పూర్తి కానున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కబడ్డ సంఘం ఉపాధ్యక్షులు సిహెచ్ సంపత్ రావు మాట్లాడుతూ, 25న సాయంత్రం నాలుగు గంటలకు జరిగే పోటీల ప్రారంభోత్సవానికి మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , మేడిపల్లి సత్యం , కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా నరేందర్ రెడ్డి, కలెక్టర్ హాజరుకానున్నారు.

### పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం

**-కార్పొరేషన్ ను నాలుగు జోన్లుగా విభజన**

**-ఒక్కో జోనుకు స్వాతంత్ర సమరయోధుని పేరు**

**-కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, వైద్యుల అంజన్‌కుమార్**




**కరీంనగర్, డిసెంబర్ 23(నినాదం):** కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన నేడు డిసిసి కార్యాలయంలో కార్పొరేషన్ స్థాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. కార్పొరేషన్ నూతన కమిటీ నియామకంలో భాగంగా కార్పొరేషన్ ప్రాంతాన్ని నాలుగు జోన్లుగా విభజించడంతోపాటు ఒక్కో జోనుకు ఒక స్వాతంత్ర సమరయోధుని పేరు పెట్టడం జరుగుతుందని గతంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చురుకుగా పనిచేసిన వారిని గుర్తించి వారిని కొనసాగించడం లేదా నూతన కమిటీలో స్థానం కల్పించే విషయంలో మరియు నూతన కమిటీలో భాగంగా ప్రతి 11 డివిజన్లకు ఒక కార్యదర్శి ఒక ఉపాధ్యక్షుడిని నియమించడం జరుగుతుందని దీనిపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకునే కార్యక్రమంలో భాగంగా నేడు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో నూతన జిల్లా కమిటీ నియామక ప్రక్రియలో భాగంగా జిల్లాకు పిసిసి ప్రతినిధులుగా నియమితులైన నమిండ్ల శ్రీనివాస్, గుత్తా అమిత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచనతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కార్యకర్తలు అభద్రతా భావానికి లోను కావద్దని, నూతన కమిటీ విధివిధానాలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. మనమంతా సమిష్టిగా పనిచేసి మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 28 కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ల లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడానికి పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలని వైద్యుల అంజన్ కుమార్ పిలుపు ఇచ్చారు.. ఈ సమావేశంలో ఎండి తాజ్, మడుపు మోహన్, సిరాజు హుస్సేన్, శ్రావణ్ నాయక్, మహమ్మద్ అజీమ్, బోనాల శ్రీనివాస్, అహమ్మద్ అలీ, అబ్దుల్ రహమాన్, వంగల విద్యాసాగర్, ఎస్. ఏ. మోసిన్, షబానా మహమ్మద్ అనీఫ్, పెద్దగారి తిరుపతి, దన్న సింగ్, కుంభాల రాజు కుమార్ , గంగుల దిలీప్, హసీనా, కాంపల్లి కీర్తి కుమార్, సరిల్ల రతన్ రాజు, నెల్లి నరేష్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, అమీర్, అనిల్, పడుశెట్టి భూమయ్య, చింతల కిషన్, పొన్నం మధు, సుదర్శన్, గడ్డం శ్రీరామ్, బత్తుల రాజ్ కుమార్, కట్టెకోల ప్రభాకర్, గంధకల్పన, మేకల నరసయ్య, నాగుల సతీష్, తోట అంజయ్య, జ్యోతి రెడ్డి, మూల జైపాల్, మేకల నరసయ్య, గడప అజయ్, హస్తపురం తిరుమల, హస్త పురం రమేష్, శ్రీరాముల రమేష్, వరాల శంకరన్, రాచర్ల పద్మ, సత్తినేని శ్రీకాంత్, శిల్ప, మీసా రమాదేవి, కలీం, సర్వర్, బషీరుద్దీన్, ఫజల్, విక్రమ్, వసీం, ఇమ్రాన్, అబ్దుల్ బారి, ములకల కవిత, మూల కృష్ణారెడ్డి, కొండా హరీష్, మంద మహేష్, మనోజ్, పరదాల లింగమూర్తి, వీర దేవేందర్, రోళ్ల సతీష్, మిరాజ్, పాషా, సర్వర్ చోటు, అందేశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పీవీ సంస్కరణలతో అన్ని రంగాల్లో దూసుకు పోతున్న భారతదేశం

**ప్రధానిగా దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన గొప్ప నేత పీవీ**

**కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైద్యుల అంజన్ కుమార్,**

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం**




**కరీంనగర్, డిసెంబర్ 23(నినాదం)** మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం , కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ హాజరై అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు పలువురు నాయకులతో కలిసి పివి. నరసింహారావు చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా సత్తు మల్లేశం, వైద్యుల అంజన్ కుమార్, కర్ర రాజశేఖర్ గార్లు మాట్లాడుతూ, బహుభాషా కోవిదుడు, 1991 నుండి 1996 వరకు ఈ దేశానికి ప్రధాన మంత్రి గా పనిచేసి పారిశ్రామిక విధానాలను ప్రవేశపెట్టడంతో గ్లోబలైజేషన్ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం చేసిన గొప్ప నాయకుడు పీవీ నరసింహారావు గారు. ప్రధానిగా పీవీ గారు తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలతో నేడు ప్రపంచ దేశాలతో మనదేశం అన్ని రంగాల్లో పోటీ పడుతుంది. వారు మన ప్రాంతానికి చెందిన వారు కావడం మనందరం గర్వించదగ్గ విషయం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఏఐసీసీ అధ్యక్షునిగా అనేక సంస్కరణల ద్వారా భారతదేశ ప్రధానిగా ఈ దేశానికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకువచ్చిన మైనారిటీ ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్ ను ఆర్థిక శాఖ మంత్రిగా నియమించి ఈ దేశాన్ని ముందుకు నడిపించి వారి పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మహోన్నత వ్యక్తి పీవీ నరసింహారావు చేసిన సేవలను స్మరించుకుంటూ చేపట్టిన చర్యలను కొనియాడుతూ కాంగ్రెస్ శ్రేణుల మీద మేమంతా వారి ఆశయ సాధన కోసం వారు కన్న కలలను నెరవేర్చడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు శ్రావణ్ నాయక్ , వంగల విద్యసాగర్, దన్న సింగ్, పొన్నం మధు, సిరికొండ శివప్రసాద్, కుంభాల రాజు కుమార్, గంగుల దిలీప్, పర్వత మల్లేశం, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, చింతల కిషన్, మాదాసు శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, వీర దేవేందర్, సత్తినేని శ్రీకాంత్, సరిల్లా రతన్ రాజు, సుదర్శన్, స్వప్న శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత పక్కాగా పాటించాలి

## బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, డిసెంబర్ 23(నినాదం):** మంగళవారం రజాల్ పేటలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మితంగా తనిఖీ చేశారు. స్టోర్ గది, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. తాజా కూరగాయలు, నిత్యవసర వస్తువులు నాణ్యత పక్కాగా పాటించాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలన్నారు. శీతకాల నేపథ్యంలో పిల్లలకు డైట్ మెనూ ప్రకారం వేడివేడి ఆహారాన్ని అందించాలని, రాత్రివేళలో పిల్లలకు చలి తీవ్రతను తట్టుకునే విధంగా ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించాలని, వేడి నీరు అందించాలని సూచించారు. వ్యక్తి గత పరిశుభ్రత పాటించడానికి పిల్లలకు అవగాహన కల్పించడం ద్వారా మానసిక, ఆరోగ్య సంరక్షణ ఉంటుందని, తద్వారా పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను





అభ్యసించడం జరుగుతుందని అన్నారు. నూతన టెక్నాలజీ వినియోగించి పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. స్టడీ అవర్లో ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడి విద్య సామర్థ్యాలను పరిచిలించారు. ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు వారి పరిధిలో గల సంక్షేమ వసతి గృహాలను, పాఠశాలలను నిత్యం సందర్శించాలని సూచించారు.

విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఈ పర్యటనలో ఆయన వెంట స్థానిక ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



**మిర్యాలగూడ డిసెంబర్ 23(నినాదం):** మిర్యాలగూడ మండలంలోని అన్ని గ్రామాలలో గల గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం 23 నుండి 31 వరకు ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులకు అందజేయడం జరుగుతుందని మిర్యాలగూడ మండల పశువైద్యాధికారి డా.దుర్గారమాదేవి తెలిపారు. ఆలగడప,తుంగపాడు,నందిపాడు, గ్రామాలలో గల 3325 జీవాలకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఇంద్రపల్లి కుమారి గారు, బెడుదూరి వెంకట్ రెడ్డి గారు మిర్యాలగూడ సహాయ సంచాలకులు డాక్టర్ శంకర్రావు గారు,తుంగపాడు పశువైద్యాధికారి డా.జ్ఞానేశ్వర్ ప్రసాద్ గారు జెవిఓ కృష్ణ, ఎల్ ఎస్ఏలు నాగరాజు యాదవ్, నాగేందర్,శ్రీకాంత్, విఏలు అజార్, సుభాన, ఓఎస్‌లు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

## నకిలీ డాక్టర్లపై కఠినచర్యలు తీసుకోవాలి



**మిర్యాలగూడ డిసెంబర్ 23 (నినాదం):** మిర్యాలగూడలో విచ్చలవిడిగా నకిలీ డాక్టర్లుగా చలామణి అవుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. మంగళవారం స్థానిక బీసీ భవన్‌లో మాట్లాడుతూ మిర్యాలగూడ కి నిత్యం చుట్టుపక్క గ్రామాల నుండి అనారోగ్య సమస్యలతో పెద్ద సంఖ్యలో రోగులు మిర్యాలగూడ డాక్టర్లను సంప్రదిస్తూ ఉంటారు ఇది అదునుగా చేసుకొని కొంతమంది నకిలీ డాక్టర్లు ఆర్,ఎంపీ,ల ను అడ్డాగా చేసుకొని పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ఇలాంటి నకిలీ డాక్టర్లపై వైద్యశాఖ కఠిన చర్యలు తీసుకోవడమే కాక ఐ,ఎం,ఏ కూడా నకిలీ డాక్టర్ల పై నిఘ ఉంచాలని ఆయన అన్నారు చర్యలు తీసుకుంటేనే ఈ నకిలీ డాక్టర్ల కు అడ్డుకట్ట వేసిన వాళ్ళు అవుతారు కాబట్టి వైద్యశాఖ ఈ నకిలీ వారిపై కఠినచర్యలు తీసుకోవాలి ..లేకపోతే మాత్రం మిర్యాలగూడలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరాజు జయరాజ్, మురళి యాదవ్ పాల్గొన్నారు.

## బాలుతండా తొలి సర్పంచ్‌గా బానోతు సునిత బాలక్రిష్ణ



**ఖానాపురం, డిసెంబర్ 23 (నినాదం) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బాలుతండా తొలి సర్పంచ్ గా బానోతు సునితబాలక్రిష్ణ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈనేపథ్యంలో బాలుతండాకు తొలి నూతన పాలకవర్గం కొలువుదీరింది. 2018లో నాటి బీఆర్ ఎస్ ప్రభుత్వం ఖానాపురం మండల పరిధిలోని 11 తండాలు, గ్రామాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుచే సింది. ఆ సమయంలో ధర్మరావుపేట గ్రామ పంచాయతీలో ఉన్న బాలుతండాకు కొన్ని అనివార్యకారణాలతో పంచాయతీ హోదా దక్కలేదు. తదుపరి గ్రామపెద్దలు, స్థానిక నాయకులు, యువత మరోసారి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంతో బాలుతండా నూతన గ్రామపంచాయతీ హోదా 2025లో లభించింది. దీంతో గ్రామస్థులకు మొదటిసారిగా తమ సొంత పంచాయతీలో ఉన్న మొత్తం 557 మంది ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించే అవకాశం లభించింది. ఇటివల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో బాలుతండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిని 8 మంది వార్డు సభ్యులను ఓటు ద్వార ఎన్నుకున్నారు. సోమవారం సర్పంచ్ గా బానోత్ సునితబాలక్రిష్ణ ,ఉపసర్పంచ్ గా కదిరె ఏల్లగౌడ్ ,వార్డు సభ్యులుగా బానోత్ సరోజ ,గుగులోతు శ్రీను ,గుగులోతు రజిత ,భూక్యకైక , తేజావత్ రమ (ఏకగ్రీవం) బానోతు విజయ , మేడి విజయ్ కిరణ్ లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా గ్రామపంచాయతీగా ఏర్పడిన బాలుతండాకు తొలి నూతన పాలకవర్గం కొలువుదీరింది. గ్రామపంచాయతీ హోదా రావడంతో అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని, ప్రభుత్వ పథకాలు నేరుగా గ్రామానికి అందుతాయని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపకార వేతనం తీసుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 23(నినాదం):** విద్యార్థులు ఉపకార వేతనాలు పొందేందుకు తహసిల్దార్లు జాప్యం లేకుండా కుల, ఆదాయ ధ్రువపత్రాలను జరీచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఇందుకుగాను అవసరమైతే ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నింటిని త్వరితగతిన పూర్తిచేయాలని ఆమె ఆర్డిఓ, డిఈఓ లను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో పలు ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో ప్రి మెట్రిక్ ఉపకార వేతనాల పంపిణీపై వచ్చిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, దరఖాస్తుల శాతాన్ని ఎంపీడీవో,తహసీల్దార్‌ల ద్వారా అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ధ్రువపత్రాల కారణంగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తెలుసుకొని కుల, ఆదాయ ధ్రువ పత్రాలను జారీ చేసేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి ,డిఈవో బిక్షపతి లను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహిస్తూ పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరతగా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను సైతం వెంటనే చెల్లించాల్సిందిగా గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ను ఆదేశించారు.ఆ తర్వాత జిల్లా కలెక్టర్ భవిత



కేంద్రాన్ని తనిఖీ చేసి పనులు పూర్తికావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారికి చాక్లెట్లను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల వివరాలను, సిబ్బంది, డాక్టర్ల అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ తో పాటు, ఆసుపత్రిలో ఉన్న వైద్య సేవలు, పరికరాలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,జిల్లా టి బి అధికారి డాక్టర్ కల్యాణ చక్రవర్తి, డిఈఓ బిక్షపతి, తహసిల్దార్ పద్మ ,ఎంపీడీవో వేదం రక్షిత, కనగల్ సర్పంచ్ మురళి గౌడ్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## పదవ తరగతిలో 100% ఫలితాలే లక్ష్యంగా నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసుకోవాలి

### గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశీరాం నాయక్



**మహబూబాబాద్, డిసెంబర్ 23(నినాదం):** జిల్లా కలెక్టర్ మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏటురూనాగారం ఆదేశానుసారం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశీరాం నాయక్ స్థానిక జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నందు ఆశ్రమ పాఠశాలల హెడ్మాస్టర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు మరియు ఐటి డిఎ, ఎఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశిరాం నాయక్ మాట్లాడుతూ, ప్రతి ఆశ్రమ పాఠశాలలో 10 వ తరగతిలో 100% ఫలితాలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, దానికోసం 60 రోజుల నిర్దిష్ట ప్రణాళిక ఏర్పరచుకొని విద్యార్థులను పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆదేశించడం జరిగింది. ప్రతి పాఠశాలలో ఫుడ్ సేఫ్టీ కమిటీ యొక్క వివరాలు ప్రదర్శించబడి ఉండాలి, మెనూ ప్రకారం హైజినిక్ ఫుడ్ ఖచ్చితంగా అందించాలని, రికార్డులు రిజిస్టర్ ప్రతిరోజు అప్డేట్ చేయాలనీ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు సూచించడం జరిగింది, ప్రతి ఆశ్రమ పాఠశాలలో మరియు సంక్షేమ వసతి గృహాల్లో రిపేర్ వర్క్ త్వరితగతిన పూర్తి చేయాలని ఐటిడిఎ , ఎఈలను ఆదేశించడం జరిగింది. ప్రతి పాఠశాలలో జనరల్ శానిటైజేషన్ మరియు టాయిలెట్ల శానిటైజేషన్ ప్రతిరోజు జరిగేలా చూడాలని, హెడ్మాస్టర్లను మరియు వార్డులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, ఏటిడిఓ కొత్తగూడ, ఉపేందర్ ఏటిడిఓ మహబూబాబాద్, ఏసిఎంఓడి.రాములు, డిప్యూటీ ఈఓ సారయ్య, జిసిడిఓ విజయ డీ ఆర్ పి శ్రీకాంత్, ఏ ఈ లు ఎర్రయ్య, శోభన్, శ్రీను మరియు ఆశ్రమ పాఠశాలల హెడ్మాస్టర్లు మరియు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# యువ నాయకుడికి వరించిన సర్పంచ్ పీఠం

## కొలువుదీరిన నూతన పాలకవర్గం

### అభినందనలు తెలియజేసిన మాజీ మార్కెట్ చైర్మన్ రామసహాయం సత్యనారాయణ రెడ్డి

**డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 23(నినాదం):** యువ నాయకుడికి వరించిన సర్పంచ్ పీఠం మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం కొట్య తండా గ్రామ పంచాయతీ యువ నాయకుడు తేజవత్ బాలాజీ నాయక్ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేశారు.కొట్య తండా గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గానికి మహబూబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామసహాయం సత్యనారాయణ రెడ్డి అభినందనలు తెలియజేశారు.స్థానికంగా ఉంటూ తండ సమస్యలు తెలిసిన యువకుడు,కావున అభివృద్ధి కూడా చేయగలడు అని అన్నారు.వారి వెంట రామసహాయం అజిత్ రెడ్డి,తేజవత్ శంకర్,తేజవత్ సోమన్న,సీత వేంకన్న,భగవంత చారి,



చరణ్,అంగోత్ బీమా,గణేష్,లింగన్న, మంగ్య నాయక్, తేజవత్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మానవీయ విలువలకు ప్రతీక క్రిస్మస్

### సర్పంచ్ సరిత



**మహాదేవపూర్, డిసెంబర్ 23, (నినాదం):** మానవీయ విలువలకు ప్రతీక క్రిస్మస్ పండుగ అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి సర్పంచ్ సరిత అన్నారు. మంగళవారం గ్రామంలోని చర్చిలో ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం లాంటి ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శమని తెలిపారు. పరస్పర సహకారం సహనం సోదర భావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభం

**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 23 (నినాదం) :** సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 ఏడు రోజుల శీతకాల ప్రత్యేక శిబిరాన్ని మంగళవారం పిల్లలమర్రి, పిన్నాయి పాలెం గ్రామంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకట రమణారెడ్డి ,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాలంటీర్లు 7 రోజుల ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలను చైతన్య పరుస్తూ పరిసరాల వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ ఎం .సునీత రాణి, ప్రోగ్రాం ఆఫీసర్ నవీన్, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయండి

## డాక్టర్ గొలనకొండ వేణు

**నర్సంపేట డిసెంబర్ 23 (నినాదం):** ఆర్టీసీని వెంటనే ప్రభుత్వం లో విలీనం చేయాలని ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా రీజినల్ అధ్యక్షుడు డాక్టర్ గొలనకొండ వేణు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు. మంగళవారం సికింద్రాబాద్, సంగీత్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఆర్టీసీ బీసీ ఉద్యోగుల రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో డాక్టర్ గొలనకొండ వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన రావడానికి ప్రతి ఒక ఆర్టీసీ ఉద్యోగి క్రియాశీలకంగా పనిచేశారన్నారు. 90 శాతం పూర్తయిన ఆర్టీసీ ప్రభుత్వ విలీనాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాలలో సీఎం రేవంత్ రెడ్డి విలీనం అమలు తేదీని సగర్వంగా ప్రకటించాలని కోరారు. అధిక శాతం అనారోగ్యానికి గురవుతున్న ఆర్టీసీ కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి స్మార్ట్ హెల్త్ కార్డులు జారీ చేయాలని అన్నారు. సంపూర్ణ ఉద్యోగ భద్రత సైతం



కల్పించాలన్నారు. అనంతరం ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరోసారి ఎన్నికైన నిరంజన్ కు, నిరంతరం బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తున్న బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ కు పుష్పగుచ్చం అందించి వేణు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా సెమీ క్రిష్టమస్



**మహాదేవపూర్ డిసెంబర్ 23 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగులూరు లోని బెతెస్త ప్రార్థన మందిరంలో మూడవ వార్షిక సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రార్థన మందిరంలో పాస్టర్ జోసెఫ్ ప్రకాష్ సురేష్ ఆధ్వర్యంలో సెమి క్రిస్టమస్ వేడుకలు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రసంగీకులు దైవానుజ పాస్టర్ ఐపిసి రాష్ట్ర సెక్రటరీ సాంసంగ్ సందేశాన్ని అందించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు ప్రతి ఒక్కరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉపసర్పంచ్ సదానందం ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కం అశోక్, బుర్రి శివరాజు, జయంత్, సాంబయ్య ,బాసాని వెంకటేశ్వర్లు లూకా ఐజాక్ సంఘ పెద్దలు సభ్యులు ప్రేయర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచుకు ఘన సన్మానం



**మహాదేవపూర్, డిసెంబర్ 23 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రామ సర్పంచిగా గెలుపొందిన చల్ల సమ్మిరెడ్డి ని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎరవెల్లి విలాస్ రావు, మండల సీనియర్ నాయకుడు కట్కం అశోక్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్రి శివరాజ్, గోగుల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక చేయూత..

### మానవత్వం చాటుకున్న పోలీస్ శాఖ

### ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కమలాకర్

### 65 వేల నగదును అందజేసిన

### గ్రామానికి చెందిన గుడిబండ పోలీసులు




**కోదాడ/రూరల్ ,డిసెంబర్ 23 (నినాదం):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుడిబండ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ కుటుంబానికి పోలీసు శాఖ మానవత్వంతో అండగా నిలిచింది. కమలాకర్ కుటుంబ సభ్యులైన తల్లి, సోదరికి గుడిబండ గ్రామంలోని పోలీసు శాఖకు చెందిన వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు తమ వంతు సహాయంగా రూ.65,000 నగదును మంగళవారం అందజేశారు. ఈ నగదు సహాయాన్ని గ్రామ మొట్టమొదటి యస్ఐ (రిటైర్డ్) పులి వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమారి, ఎస్కే మదర్ సాబ్, కాలతిరిపి తిరుపయ్య, ఊదర వెంకటరత్నం ల చేతుల మీదుగా కమలాకర్ కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా రిటైర్డ్ యస్ఐ పులి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామంలో పోలీసు శాఖకు చెందిన ఉద్యోగుల కుటుంబాలకు ఎలాంటి ఆపదలు, అవసరాలు ఎదురైనా పోలీసు అధికారులు అందరూ ఐక్యంగా నిలబడి సేవ చేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కమలాకర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పోలీసు శాఖ పరంగా రావాల్సిన అన్ని బెనిఫిట్లు త్వరితగతిన అందేలా జిల్లా ఎస్పీని కలిసి కుటుంబ పరిస్థితిని తన వంతుగా వివరించి సహకారం అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా కమలాకర్ కుటుంబ సభ్యులు నగదు సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో పోలీసు శాఖ తమకు అండగా నిలవడం మరువలేనిదని వారు భావోద్వేగంగా పేర్కొన్నారు.

## హైకోర్టు ఆదేశాల మేరకు తిరుపతి దేవకుంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కోదాడ/అనంతగిరి (నినాదం):** అనంతగిరి మండల కేంద్రంలో ఉన్న తిరుపతి దేవ కుంట కబ్జాకు గురైందన్న 2014లో అప్పటి మహిళా సర్పంచ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు... పిటిషన్ పరిశీలించిన కోర్టు పూర్తిస్థాయిలో విచారణ చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ చెరువుకుంటను పరిశీలించడంతోపాటు చెరువుకుంటకు సంబంధించిన రికార్డులను మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తనిఖీ చేశారు. పూర్తిస్థాయి నివేదికను కోర్టుకు నివేదించనున్నట్లుగా అధికారులు తెలిపారు. వారి వెంట కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ,తహశీల్దార్ కె.హిమబిందు,ఎంపీడీవో హరిసింగ్,ఆర్ఐ వెంకట నగేష్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీచేసిన డీసీపీ అంకిత్ కుమార్



**ఖానాపురం డిసెంబర్ 23(నినాదం) :** వార్షిక తనిఖీలలో బాగంగా ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ఖానాపురం పోలీస్ స్టేషన్ ను మంగళవారం సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌లో నమోదవుతున్న వివిధ కేసుల వివరాలను వాటి పరిష్కార విధానాలను డీసీపీ సమీక్షించారు. పోలీస్ సిబ్బంది పనితీరు ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుగ్గొండి రూరల్ సీఐ సాయిరమణ, ఖానాపురం ఎస్ ఐ రఘుపతి పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం నిరంతర కృషి



**చింతపల్లి, డిసెంబర్ 23 (నినాదం):** గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేయడమే తన లక్ష్యమని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు అన్నారు. మండలంలోని గడియ గౌరారం గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు.ప్రధానంగా గ్రామంలో తీవ్రంగా ఉన్న నీటి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ ఎన్నికల్లో నిత్యం ఎంతో శ్రమపడి ఇంటింటికి ప్రచారం నిర్వహించి తన గెలుపుకు కారకులైన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డు సభ్యుల సహకారం, ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# సెంట్రల్ లైటింగ్ ఐలాండ్స్‌తో సుందరంగా తీర్చిదిద్దాం

## గోదావరిఖనిలో స్కానింగ్ కేంద్రాల తనిఖీ

**-లింగ నిర్ధారణ చట్టవిరుద్ధం : డా. వాణిశ్రీ**



**గోదావరిఖని, డిసెంబర్ 23 (నినాదం):** గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం చట్టవిరుద్ధమని జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఎం. హెచ్.ఎన్. డా. వి. వాణిశ్రీ స్పష్టం చేశారు. జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు గోదావరిఖని లోని ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సాయి చిల్డ్రన్ హాస్పిటల్ అండ్ స్కానింగ్ సెంటర్, లోటస్ స్కానింగ్ సెంటర్, అనిల్ డయాగ్నోస్టిక్ సెంటర్, శ్రీ అదితి మెటర్నిటీ అండ్ జనరల్ నర్సింగ్ హోమ్, శ్రీ ఆదిత్య సి.టి స్కాన్ సెంటర్, లక్ష్మి వేణి హాస్పిటల్‌లను సందర్శించి స్కానింగ్ డేటా, ఫారంఎఫ్‌తో పాటు ఇతర సంబంధిత రికార్డులను పరిశీలించారు. పుట్టబోయే పిల్లలు ఆడైనా, మగైనా సమానమే అన్న భావన సమాజంలో పెంపొందాల్సిన అవసరం ఉందన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ మీడియా అక్రిడేషన్ కొత్త రూల్స్ 2025

**చిన్న పత్రికల జర్నలిస్టులకు తీవ్ర నష్టం**

**కార్పోరేట్ వత్తాసు పలికే జీవో 252 ను వెంటనే సవరించాలి**

**తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్**



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 23 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన తెలంగాణ మీడియా అక్రిడేషన్ కొత్త రూల్స్-2025' తో రాష్ట్రంలోని మీడియం చిన్న పత్రికల లో పనిచేసే జర్నలిస్టులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం సోమవారం జారీ చేసిన జీవో 252 తప్పుల తడకగా, జర్నలిస్టులకు అన్యాయం జరిగేటట్టు ఉదని,ఈ జీవోను పూర్తిగా మరోసారి సమీక్షించి సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు చేసి మెజారిటీ జర్నలిస్టులకు కీడు చేసేదిగా ఉందని, పూర్తిగా పని చేసే జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉంద ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వడానికి సోమవారం ప్రభుత్వం ఆగమేఘాల మీద తీసుకువచ్చిన ఈ జీవో చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239 కంటే ఈ జీవో అధ్వాన్నంగా ఉందని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చిన్న పత్రికల నోట్లో మట్టి కొట్టే విధంగా జీవోలను తయారు చేశారని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని ఈ జీవోను రద్దు చేయాలని,లేదంటే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ జీవోను వెంటనే సవరించాలని,అందుకోసం రాష్ట్రంలోని అన్ని జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించాలని ఐక్యమత్యంతో పోరాటం చేయాలని బందెల రాజశేఖర్ ప్రధాన జర్నలిస్టు సంఘాల నాయకులను కోరారు.

## 29న సమ్మక్క జాతర దుకాణాల నిర్వహణ కోసం వేలం



**సుల్తానాబాద్, డిసెంబర్ 23(నినాదం):** సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల-వేగురుపల్లి సమ్మక్క-సారలమ్మ జాతరను పురస్కరించుకొని ఈ నెల 29 సోమవారం రోజున ఉదయం 11 గంటల కు జాతర యందు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కార్యనిర్వాహక అధికారి ముద్దసానిశంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనవరి 28 నుండి 31 వరకు జరిగే జాతర సందర్భంగా దుకాణాల నిర్వహణ కోసం రూ. 20వేల దరవత్తుతో టెంకాయలు, బెల్లం అమ్ముకొనుటకు,లడ్డు, పులిహోరా ప్రసాదం తల నీలాలు,తల్లి అరాధన (కోళ్లు). రూ. 10వేల దరవత్తుతోపుట్నలు, ప్యాలాలు అమ్మకొనుటకు గాను బహిరంగ వేలం వేయడం జరుగుతుందని ఆసక్తి గల వారు ప్రతి వేలమునకు రూ. 100 లు చెల్లించి షెడ్యూలు ఖరీదు చేసి పాటలో పాల్గొనాలని కోరారు.

## సెంట్రల్ లైటింగ్ ఐలాండ్స్‌తో సుందరంగా తీర్చిదిద్దాం

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**





**సుల్తానాబాద్, డిసెంబర్ 23(నినాదం):** సుల్తానాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం మీదుగా గట్టేపల్లి చౌరస్తా వరకు డబుల్ రోడ్డు నిర్మాణంతో పాటు సెంటర్ లైటింగ్ రెండు చోట్ల ఐలాండ్స్ అభివృద్ధి పనులను స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,రెండు చోట్ల అంబేద్కర్ కూడలి, ఎంపీడీవో కార్యాలయ కూడలి లా వద్ద 50 లక్షలతో ఐలాండ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముందుగా తారు రోడ్డు నిర్మాణం చేపట్టి దశలవారీగా డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఐలాండ్స్ ఏర్పాటు చేపడతామని తెలిపారు. రానున్న రోజుల్లో సుల్తానాబాద్ పట్టణాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దామని గతంలో పాత జెండా చౌరస్తా నుండి సిసి రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని మిగిలి ఉన్న పోలీస్ స్టేషన్ ఏరియా గజబింకర్ జగన్, ఆజారుద్దీన్ ఆస్పటల్ ఏరియా వడ్డెర కాలని, మేరవాడ, తదితర కాలనీలలో రోడ్లను పూర్తి చేపడతామని అలాగే పాత రహదారి సుద్దాల, రేగడి మదిగుంట, మియాపూర్, తదితర గ్రామాలకు వెళ్లే రోడ్డున సైతం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. దాదాపు సంవత్సరం కాలంలో ఈ రోడ్లన్నీ పూర్తిచేస్తే సుల్తానాబాద్ 90% అభివృద్ధి పూర్తయితుందని పేర్కొన్నారు. అలాగే 14 నుండి15 కోట్ల రూపాయలతో అమృత 2.0 లో పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి పైప్లైన్ పనులు చేస్తున్నామని త్వరలో నే త్రాగు నీటి సమస్యను సైతం పూర్తిగా తొలగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ రోడ్లను తలపించే విధంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదని నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం చేపట్టి సుల్తానా బాద్ ను అతి సుందరంగా తీర్చిదిదేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు వెడల్పు కార్యక్రమం లో ఇండ్లు కోల్పోయి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, శ్రీగిరి శ్రీనివాస్, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష?, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, వస్తే ఏం గణేష్, మహమ్మద్ రఫీక్, దున్నపోతుల రాజయ్య, గా దాసు రవీందర్,టీ. కే ప్రభాకర్, ఫరూక్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ



**మంథని టౌన్ డిసెంబర్ 23 (నినాదం):** హనుమ కొండలోని గిరిజనభవన్ లో నిర్వహించిన అంతర్రాష్ట్ర కరాటే పోటీల్లో మంథని జపాన్ షిటోరియు షికోకాయ్ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు, వెండి ,కాంస్య పతకాలు సాధించినట్లు శిక్షకులు కావేటి సమ్మయ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య, జడగల శివాని ఆధ్వర్యంలో మంథని, దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు సబ్ జూనియర్ క్యాడిట్ జూనియర్ కథ, కుమితే విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, కాంస్య పథకాలు సాధించారు. మంథని విద్యార్థులు మాచర్ల శివ, జోగుల అభిరామ్, వాసంశెట్టి ఉదయ్, జడగల మనశ్వి బంగారు పథకాలు సాధించగా ముత్తారం మండలం దరియా పూర్ ఆదర్శ పాఠశాల బాలికలు 13 బంగారు, 10 వెండి, ఒక కాంస్య పథకాలను కైవసం చేసుకున్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను షిటోరియు షికోకాయ్ కరాటే ఇండియా, కియో అధ్యక్షులు భరత్ శర్మ, తెలంగాణ షిటోరియు సికో కాయి రిప్రజెంటివ్ పాలకుర్తి పాపయ్య, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, షిటోరియు సికో కాయ్ కరాటే కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, మల్యాల రామస్వామి, ఇన్స్ట్రక్టర్స్ నాగలి రాకేష్, రామ్ శెట్టి జయకృష?, కావేటి శివ గణేష్ లు అభినందించారు.

## కాంగ్రెస్ నేత ఇంటి ముందు చాకిరేవు పెడతాం

**రామగుండం కార్పోరేషన్ రజక సంక్షేమ సంఘం నేతలు**



**గోదావరిఖని, డిసెంబర్ 23 (నినాదం) :** తమ కులాన్ని అవమానించిన కాంగ్రెస్ పార్టీ నేత యుగేందర్ 24 గంటల్లో భేషరతుగా క్షమాపణ చెప్పాలని రామగుండం రజక సంక్షేమ సంఘం నేతలు డిమాండ్ చేసారు. నియోజకవర్గంలోని కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కౌశికహరి వ్యాఖ్యల నేపథ్యంలో యుగేందర్ అనే కాంగ్రెస్ నేత మాట్లాడుతూ నీవు చాకలి సదువు చదువుకున్నావా అంటూవ్యాఖ్యానించారు. దీనిపై భగ్గుమన్న రజక సంక్షేమ సంఘం మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రజకులను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో మాట్లాడిన యుగేందర్ అనే కాంగ్రెస్ పార్టీ వ్యక్తి రజక జాతికి తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. తమను సమాజంలోని అందరూ ఇంటి ఆడబిడ్డల్లా గౌరవిస్తారని గుర్తుచేసారు. కాంగ్రెస్ నేతలు పై విధంగా అవమానించడం సరికాదన్నారు. మీ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం ఇదేనా అని ప్రశ్నించారు. వీర నారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తమ జాతిలోనూ ఉన్నత విద్యను అభ్యసించిన వారెందరో ఉన్నారని గుర్తుచేసారు. చాకలి వాళ్లకు చదువురాకూడదా అని ప్రశ్నించారు. సమావేశంలో సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవయ్య, రాగుల రవీందర్, పైడి రాజయ్య, బిజిగిరి వెంకటరాజం, మామిడి కుమార్, పైడిపల్లి శ్రీనివాస్, మామిడి పోశం, మామిడి మహేందర్, ఎలా బోతారం సదానందం, పొన్నం సాది , నగునూరు రాజేశం, సురేష్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారుల కడుపు కొట్టకండి

**జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి**



**గోదావరిఖని, డిసెంబర్ 23 (నినాదం):** రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ కూల్చివేతలను నిరసిస్తూ బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఇటీవల ఆకులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారి సీరిశెట్టి మల్లేష్ గౌడ్ షాపును కూల్చివేసిన ఘటనను నిరసిస్తూ బీజేపీ నాయకులతో కలిసి ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా చిరు వ్యాపారులపై కూల్చివేతలకు పాల్పడటం దారుణమన్నారు. సింగరేణి సంస్థ ద్వారా పట్టాలు పొంది జీవనాధారం ఏర్పరుచుకున్న దుకాణాలు, ఇళ్లను కూల్చడం అరాచక పాలనకు నిదర్శనమని విమర్శించారు. అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారుల పొట్ట కొడుతున్నారని, మల్లేష్ గౌడ్ షాపు కూల్చిన చోటే మళ్లీ నిర్మాణం జరిగే వరకు బీజేపీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్, శనిగరపు రమేష్, నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, కొండపర్తి సంజీవ్, జక్కుల నరహరి, పిడుగు కృష?, మండల అధ్యక్షులు ఐత పవన్ కుమార్, గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 23 (నినాదం):** జిల్లాలో మాదక ద్రవ్యాలు,డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మాదక ద్రవ్యాల,డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యల పై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం,ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి,చెడు తెలియజేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు,హాస్టల్స్,ప్రభుత్వ, ప్రైవేట్ లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని,విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో ఎక్కడ డ్రగ్స్, మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు,మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు,గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్,ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరిట కూల్చివేతలు అన్యాయం

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

**చిరు వ్యాపారులకు నష్టపరిహారం చెల్లించి దుకాణాలు ఉచితంగా ఇవ్వాలి**

**న్యాయం జరుగాకపోతే మున్సిపల్ ముట్టడి**

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్**



**గోదావరిఖని, డిసెంబర్ 23 (నినాదం):** సుందరీకరణ అభివృద్ధి పేరిట దుకాణాలు కులగొడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విధ్వంసం సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ పాలకులు అభివృద్ధి పేరిట కూల్చివేతలకు పాల్పడిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా చిరు వ్యాపారులను, పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన షాపులు, నిర్మాణాలను కూల్చివేయడం సరైన విధానం కాదన్నారు. ఈ విషయంలో కూల్చివేసిన ప్రాంతంలోనే తిరిగి నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కు వినతిపత్రం అందించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ అభివృద్ధి పేరిట ఇటీవల దారి మైసమ్మ ఆలయాలను కూల్చివేయడంతో పాటు మార్కండేయ కాలనీలో డివైడర్లను తొలగించడం ఏంటని ప్రశ్నించారు. ఇష్టానుసారంగా కూల్చివేతలకు పాల్పడుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. వ్యాపారులకు పేద మధ్యతరగతి కుటుంబాలకు నష్టపరిహార అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తావని హెచ్చరించారు. రెండు రోజుల్లో కుల్చిన స్థలంలో తిరిగి నిర్మాణం చేయాలని లేదంటే బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ముట్టడి చేస్తమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూల విజయ రెడ్డి మాజీ కార్పోరేటర్లు కల్వచర్ల కృష? వేణీ కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ జనగామ కవిత సరోజిని బాదె అంజలి నాయకులు నారాయణదాసు మారుతి బోడ్డుపల్లి శ్రీనివాస్ బుర్రి వెంకటేష్ అచ్చే వేణు పిల్లి రమేష్ దొమ్మేటి వాసు మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి ఇరుగురాళ్ల శ్రావన్ నీరటి శ్రీనివాస్ జక్కుల తిరుపతి జిట్టవేన ప్రశాంత్ ఈదునూరి శ్రీకాంత్ వీరాలాల్ ఆర్నపల్లి శ్రీనివాస్ కొడి రామకృష? గుంపుల లక్ష్మి నిమ్మరాజుల సాగర్ చింటూ యాసర్ల తిమ్మేతి కనకరాజు గుర్రం పద్మ సూజాత తదితరులు పాల్గొన్నారు.

## పి.వి. నరసింహారావు సేవలు దేశానికి చిరస్మరణీయం : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, డిసెంబర్ 23 (నినాదం):** గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్ ఎస్.యు.ఐ అధ్యక్షులు దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీ.వీ. నరసింహారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ హాజరై పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి పీ.వీ. నరసింహారావు చేసిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణలో జన్మించిన మహానేత దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. పీ.వీ. ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొంతల రాజేష్, కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, దీటి బాల రాజు, తిప్పారపు శ్రీనివాస్, మారెల్లి రాజిరెడ్డి, కొప్పుల శంకర్, జాలి రాజమణి, దాసరి ఉమా సాంబమూర్తి, రేణికుంట్ల అరవింద్, స్వప్నతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగుండం అభివృద్ధి ఓర్వలేకే ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు

**బిజెపి నాయకుడు కౌశిక హరిపై సనా ఫక్రోద్దిన్ ఫైర్**




**గోదావరిఖని, డిసెంబర్ 23 (నినాదం):** రామగుండాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేపై బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి పరుష పదజాలంతో మాట్లాడడం తగదని మాజీ కార్పొరేటర్ సనా ఫక్రోద్దిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు, హత్య రాజకీయాలు చేసే కౌశిక హరికి ఎమ్మెల్యేపై మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. పూటకో పార్టీ మార్చే రాజకీయాలతో ప్రజలను మోసం చేస్తున్నారని, తన వైఖరి మార్చుకోకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అప్పుడు రామగుండంలో తిరగగలడా? అని నిలదీశారు. వందల కోట్ల రూపాయలతో రామగుండం అభివృద్ధి చెందుతుండటాన్ని చూసి ఓర్వలేకే ఎమ్మెల్యేపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా ఎమ్మెల్యేపై పరుష పదజాలం మానుకోవాలని, లేదంటే తామూ తీవ్రంగా స్పందించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఆ పరిస్థితిని కౌశిక హరి తట్టుకోలేడని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు మాధవి, అఖిల, రాజేశ్వరి, కవిత, రేవతి, నిర్మల, గీత, ఇరాసా, నసీమా, దీనత్, జరినా, సల్మా తదితరులు పాల్గొన్నారు.

**భారతదేశ కీర్తిని**

## ప్రపంచానికి చాటిన మేధావి పీవీ

**- ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



**మంథని టౌన్ డిసెంబరు 23 ( నినాదం):** భారత దేశం యొక్క కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు అని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కొనియాడారు. పీవీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాల యంలో పీవీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచిన వ్యక్తి పీవీ అని దేశ ఆర్థిక వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారినప్పుడు సాహసోపేతమైన నిర?యాలు తీసుకున్నారని పేర్కొన్నారు. పేదలకు భూములు పంచడానికి పీవీ బలమైన పునాదులు వేశారని ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు అందరికీ ఆచరణీయమని అన్నారు. బహుభాష వేత్తగా పండితుడిగా రచయితగా పీవీ భారత మేధస్సుకు ప్రతీకగా నిలిచారని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో లాప్రోస్టాపిక్ ఆపరేషన్లు



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 23 (నినాదం):** పెద్దపల్లి జిల్లాలో వెన్నెంపల్లి గ్రామానికి చెందిన వ,29 సం,రాల ఒక మహిళలకు గత కొంతకాలంగా కడుపులో కుడి వైపు తీవ్రమైన నొప్పితో గ్లాడ్ బ్లాడర్ లో 14 ఎం.ఎం, స్టోన్ తో బాధపడుతూ,పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఇదివరకు ఈమెకు ఇదివరకు 4 సార్లు పెద్ద ఆపరేషన్లు జరిగాయి. దీని వల్ల చేయబోయే ఆపరేషన్ వైద్యులకు క్లిష్ట తరంగ ఉంటుంది. సదరు పేషెంట్ కి ఈ రోజు అన్ని జాగ్రత్తలు తీసుకొని డా.అమర సింహా రెడ్డి,లాప్రోస్కోప్ సర్జన్ తో లాప్రోస్కోపిక్,కొలాసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా వైద్యులు నిర్వహించారు. ఇట్టి సర్జరీ ఆపరేషన్ లో పాల్గొన్న వైద్యుల బృందం డా.సాయి ప్రసాద్,డా.విష? చంద్రిక, డా.స్వాతి మరియు డా.భవాని లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేస్తున్నామని,ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోగలరని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు




**గోదావరిఖని, డిసెంబర్ 23 (నినాదం):** గోదావరిఖని మార్కండేయ కాలనీ కృష?వేణి పాఠశాలలో రైతుల కృషిని పురస్కరించుకుని రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వ్యవసాయం ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు రైతుల వేషధారణలో పాల్గొని, వారి కష్టాలు, జీవితాన్ని వివరిస్తూ కవితలు, నాటికలు, ప్రసంగాల ద్వారా రైతుల సేవలను ప్రతి ఒక్కరికి వివరించారు. డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..రైతులు దేశానికి అన్నదాతలని, వారి శ్రమను గౌరవించడం మన అందరి బాధ్యతనీ, ఆహారాన్ని వృథా చేయకూడదని సూచించారు.

# రైతు గొప్పతనాన్ని చాటిన స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్

## రైతే దేశానికి వెన్నుముక... స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

- రైతుల సేవలు తరతరాలకు ఆదర్శం... స్వస్తిక్ స్కూల్ వేదికగా చౌదరి చరణ్ సింగ్‌కు ఘన నివాళి
- నాటికలు, ప్రదర్శనలతో రైతు కష్టం కళ్లకు కట్టిన స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు
- రైతు లేకపోతే దేశమే లేదు... విద్యార్థులను ఆలోచింపజేసిన దాసరి మధు ప్రసంగం
- రైతు గీతాలతో మార్మోగిన పాఠశాల ప్రాంగణం... దేశెట్టి ప్రవీణ్ కుమార్ గానం ప్రత్యేక ఆకర్షణ






**దోర్నకల్/మరిపెడ డిసెంబర్ 23 (నినాదం)**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రైతు ప్రాధాన్య తను విద్యార్థుల మనసుల్లో బలంగా నాటే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపకల్పన చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం రైతు సంస్కృతిని ప్రతిబింబించే విధంగా అలంకరించబడింది.విద్యార్థులు రైతు వేషధారణలో ప్రదర్శనలు ఇస్తూ వ్యవసాయ జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపించారు. విత్తనం నుంచి పంట కోత వరకు రైతు పడే శ్రమను నాటికలు, పాటల ద్వారా వివరించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో రైతుపట్ల గౌరవం, వ్యవసాయంపై అవగాహన పెంచిందని తల్లిదండ్రులు ప్రశంసించారు. విద్యతో పాటు విలువలను నేర్పడమే తమ లక్ష్యమని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.

**చౌదరి చరణ్ సింగ్ సేవలు ఆదర్శనీయం – స్వస్తిక్ స్కూల్ వేదికగా ఘన నివాళి.**

జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో ప్రత్యేక సభ నిర్వహించారు. ఈ సభలో పాఠశాల చైర్మన్ కె. చంద్రమౌళి ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ సేవలను స్మరించారు.రైతుల అభ్యున్నతికే తన జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా ఆయనను కొనియాడారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుం దనే ఆలోచనను చరణ్ సింగ్ దేశానికి అందించారని తెలిపారు.విద్యార్థులు రూపొందించిన చిత్రాలు, నినాదాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.రైతు సమస్యలపై చిన్నారులు వ్యక్తపరిచిన అభిప్రాయాలు అందరినీ ఆలోచింపజేశాయి.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంచిందని ఉపాధ్యాయులు తెలిపారు.

**నాటికలతో రైతు కష్టం... భావోద్వేగానికి గురైన తల్లిదండ్రులు.**

స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.సాగు ప్రక్రియ, వర్షాధారిత వ్యవసాయం,అప్పుల భారంతో రైతులు పడే ఇబ్బందులను నాటికల రూపంలో చూపించారు. చిన్నారులు రైతు పాత్రల్లో నటిస్తూ భూమితో రైతుకు ఉన్న అనుబంధాన్ని హృద్యంగా వివరించారు. ఈ నాటికలను చూసిన పలువురు తల్లిదండ్రులు భావోద్వేగానికి గురయ్యారు. పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా జీవన విలువలను పిల్లలకు నేర్పడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో శ్రమ విలువను పెంచుతాయని వారు అభిప్రాయపడ్డారు.

**రైతు లేకపోతే దేశమే లేదు – ప్రధానోపాధ్యాయులు దాసరి మధు.**

జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ దాసరి మధు ప్రసంగిస్తూ రైతు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభమని అన్నారు. తరతరాలుగా భారతదేశాన్ని పోషిస్తున్న వర్గం రైతులేనని స్పష్టం చేశారు. ప్రతి గింజ వెనుక రైతు శ్రమ దాగి ఉందని, ఆ శ్రమను గుర్తించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. విద్యార్థులు రైతు జీవన విధానాన్ని ఆదర్శంగా తీసుకొని క్రమశిక్ష ణతో చదువుల్లో ముందుకు సాగాలని సూచించారు. ఈ ప్రసంగం విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంచిందని కార్యక్రమానికి హాజరైన వారు తెలిపారు.

**రైతులకు ఘన సన్మానం... విద్యార్థులు–రైతుల మధ్య అనుబంధం**

జాతీయ రైతు దినోత్సవ వేడుకల సందర్భంగా స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం రైతులను ఘనంగా సన్మానించింది.పాఠశాలకు ఆహ్వానించిన రైతులకు మెమెంటోలు అందించి గౌరవం తెలిపారు.ఈ సందర్భంగా రైతులు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ వ్యవసాయ విలువను వివరించారు.ఈ కార్యక్రమం విద్యార్థులు–రైతుల మధ్య అనుబంధాన్ని పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ ఇలాంటి వేడుకలు తరచూ నిర్వహించాలని కోరారు.స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్ విద్యతో పాటు సామాజిక విలువలను నేర్పే

**రైతు గీతాలతో మురిసిన విద్యార్థులు... దేశెట్టి ప్రవీణ్ కుమార్ గానం ప్రత్యేక ఆకర్షణ.**

స్వస్తిక్ కాన్సెప్ట్ స్కూల్లో నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవ వేడుకలకు ప్రముఖ జానపద కళాకారుడు శ్రీ దేశెట్టి ప్రవీణ్ కుమార్ గానం ప్రత్యేక శోభనిచ్చింది. రైతు కష్టాన్ని, భూమిపై ఉన్న ప్రేమను తన గాత్రంతో హృద్యంగా వివరించారు. రైతు పాటలకు విద్యార్థులు ఉత్సాహంగా తాళాలు వేస్తూ స్పందించారు. కళా రూపాల ద్వారా రైతు జీవితాన్ని పిల్లలకు దగ్గర చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ గాన ప్రదర్శన విద్యార్థుల్లో రైతుపట్ల మరింత ప్రేమను పెంచిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.




# శ్రీ చైతన్య కూకట్‌పల్లి జోన్‌లో ఘనంగా డా. బి. ఎస్. రావు స్మారక జోనల్ క్రీడా పోటీలు-2025






**హైదరాబాద్, డిసెంబర్ 23 (నినాదం)**

డా.బి.ఎస్. రావు స్మారక జోనల్ క్రీడా పోటీలు– 2025 డిసెంబర్ 23, 2025 న శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్, హైదర్ నగర్ లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో 14 బ్రాంచీల నుండి విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉత్సవ వాతావరణంతో నింపాయి. ఈ క్రీడా పోటీలను గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన క్యారమ్ క్రీడాకారిణి డా. షేక్ హుస్నా సమీరా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం శివ రామకృష్ణ, రీజినల్ ఇన్చార్జ్లు, జోనల్ ఇన్ చార్జ్, ఆల్ ఇండియా స్పోర్ట్స్ రిసోర్స్ పర్సన్ మరియు ప్రిన్సిపల్స్ హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ వేడుకలో జాతీయ జెండా, క్రీడా జెండాల ఆవిష్కరణ, క్రీడా జ్యోతి ప్రదర్శన, క్రీడా ప్రమాణ స్వీకారం మరియు మార్చ్ పాస్ట్ నిర్వహించబడ్డాయి. అనంతరం పరుగు పందాలు, ఖో–ఖో, వాలీబాల్, త్రో బాల్, షాట్పుట్ వంటి వివిధ క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ మరియు సర్వతోముఖాభివృద్ధిని ప్రోత్సహిస్తూ విజయవంతంగా ముగిసింది.

# పాఠశాల విద్యార్థులు పొలంబాట...



**కోదాడ, డిసెంబర్ 23 (నినాదం)**

వారంతా పాఠశాల విద్యార్థులు... వరిసాగు పై పుస్తకలలో చదవడమే తప్ప ఎలా పండిస్తారో తెలియదు. ఆ విషయాలను తెలుసుకునేందుకు కోదాడ పట్టణంలోని నారాయణ హై స్కూల్ విద్యార్థులు మంగళవారం పొలం బాట పట్టారు. రైతు దినోత్సవం సందర్భంగా పట్టణంలోని రామిరెడ్డి పాలెం గ్రామ శివారులో గల పంట పొలాలలోకి దిగి వ్యవసాయ పనులు చేశారు. వరి సాగు విధానం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు..విద్యతోపాటు సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం పట్ల నారాయణ హై స్కూల్ ఏజీఎం రమేష్ ప్రిన్సిపాల్ ఎన్ హరిత లను పట్టణ ప్రజల అభినందించారు... ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఓ వీరారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన హోమంతాలపల్లి సర్పంచ్ స్రవంతి

**చింతపల్లి, డిసెంబర్ 23 (నివాదం)**



మండలంలోని హోమంతాలపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికైన వంగాల స్రవంతి రమేష్ మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆమెకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్లలో జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్, ఉప సర్పంచ్ మమత, తదితరులు పాల్గొన్నారు.

# రవిబాబు మరో ఆసక్తికర సినిమా

క్రియేటివ్ డైరెక్టర్ రవిబాబు మరోసారి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచే ప్రకటన చేశారు. ఇటీవల ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'ఏనుగు తొండం ఘటికాచలం' సినిమా థియేటర్లకు కాకుండా నేరుగా ఈటీవీ విన్ ఓటీటీలో విడుదలైన విషయం తెలిసిందే. ఆ సినిమా తర్వాత ఇప్పుడు రవిబాబు తన కొత్త ప్రాజెక్ట్‌ను అధికారికంగా అనౌన్స్ చేస్తూ ఆసక్తికరమైన అప్డేట్ ఇచ్చారు. తాజాగా ఈ కొత్త సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఆ పోస్టర్ చూడగానే ఇది సాధారణ సినిమా కాదు, పూర్తిగా భిన్నమైన కథతో రూపొందుతున్న సినిమా అనే ఫీలింగ్ కలుగుతోంది. వింతగా, మిస్టీరియస్‌గా ఉన్న పోస్టర్ సినిమా క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో ఉండబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది.రవిబాబు స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా కూడా కొత్త ఆలోచనలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరచనుందనే అంచనాలు మొదలయ్యాయి. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను బుధవారం ఉదయం 10:30 గంటలకు వెల్లడిరచనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సినిమా టైటిల్‌తో పాటు నటీనటులు, సాంకేతిక బృందం వివరాలను ఒకేసారి బయటపెట్టనున్నారు. దీంతో రవిబాబు అభిమానులతో పాటు సినీ వర్గాల్లో కూడా ఈ అప్డేట్ కోసం ఆసక్తి నెలకొంది.ఈ ప్రాజెక్ట్‌ను ఫ్లయింగ్ ఫ్రాగ్స్ సంస్థ, సురేష్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి.






# శివాజీ వ్యాఖ్యల రచ్చ





నటుడు శివాజీ వ్యాఖ్యలపై సింగర్ చిన్మయి సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. హీరోయిన్లు చీరలు కట్టుకోవాలని, లేదంటే వారి 'సామాన్లు' కనిపిస్తాయని శివాజీ అనడాన్ని చిన్మయి తప్పుబట్టింది. ముఖ్యంగా 'దరిద్రపు ము?' వంటి బూతు పదాలను ప్రొఫెషనల్ వేదికలపై వాడటం ఏంటని శివాజీని ప్రశ్నించింది. సామాన్లు వంటి పదాలను కేవలం 'ఇన్సెల్స్' (స్త్రీ ద్వేషులు) మాత్రమే వాడుతుంటారని ఆమె విమర్శించింది. అంతేగాకుండా హీరోయిన్లు భారతీయ సంప్రదాయం పాటించాలని చెప్పిన శివాజీ.. తాను మాత్రం జీన్స్, హూడీలు ధరిస్తారు. సంప్రదాయం గురించి అంతగా మాట్లాడేటప్పుడు ఆయన కేవలం ధోతీలు మాత్రమే కట్టుకోవాలి కదా? నుదుట బొట్టు పెట్టుకోవాలి, వివాహం అయినట్లు గుర్తుగా కంకణాలు, మెట్టెలు ధరించాలి కదా? అంటూ చిన్మయి ప్రశ్నించింది. ఒక సినిమాలో విలన్‌గా నటించిన శివాజీ.. బయట ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా స్త్రీలను ద్వేషించే వ్యక్తులకు హీరోగా మారుతున్నారని ఆమె ఎద్దేవా చేసింది. ఒక బహిరంగ వేదికపై మహిళల పట్ల ఇలాంటి ప్రవర్తన ఉండటం నమ్మశక్యంగా లేదని, అసలు మహిళలను ఇక్కడ ఎలా చూస్తున్నారో అర్థమవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చిన్మయి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట చర్చకు దారితీశాయి. నటుడు శివాజీ వ్యాఖ్యలపై ఇప్పటికే సింగర్ చిన్మయి స్పందించగా.. తాజాగా యాంకర్, నటి అనసూయ కూడా శివాజీకి గట్టి కౌంటర్‌ను ఇచ్చింది. అనసూయ ఎక్స్ వేదికగా పోస్ట్ పెడుతూ.. ఇది మా బాడీ.. మీది కాదు. మాకు నచ్చినట్లు మేం ఉంటాం అంటూ శివాజీకి కౌంటర్ ఇచ్చారు. మహిళలకు తమకు నచ్చిన దుస్తులు వేసుకునే స్వేచ్ఛ ఉందని, వారి వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం తప్పని శివాజీ వ్యాఖ్యలను పలువురు తప్పుపట్టారు. ఈ వ్యాఖ్యలను తప్పుబడుతూ ఇప్పటికే సింగర్ చిన్మయి, అనసూయ శివాజీని విమర్శించగా.. తాజాగా మంచు మనోజ్ కూడా శివాజీ పేరు ఎత్తకుండానే ఆయనకు గట్టి కౌంటర్ ఇచ్చారు. మహిళలను కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మనోజ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఒక లేఖ విడుదల చేశాడు. మహిళల దుస్తుల విషయంలో నీతులు చెప్పడం, వారిపై నైతిక బాధ్యత లేదు అని ఆరోపించడం అనేది చాలా పాత కాలపు ఆలోచన. ఇలాంటి వ్యాఖ్యలు తనను తీవ్ర నిరాశను కలిగించాయని మనోజ్ పేర్కొన్నారు. సమానత్వం, గౌరవం, వ్యక్తిగత స్వేచ్ఛ అనేవి చర్చించలేని అంశాలని మహిళల బట్టలపై తీర్పు ఇచ్చే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చి చెప్పారు. మహిళలను కించపరిచేలా వస్తువులుగా చూస్తూ మాట్లాడిన ఆ సీనియర్ నటుడి తరపున నేను క్షమాపణలు చెబుతున్నాను. పబ్లిక్ ఫిగర్స్‌గా ఉన్నవారు సమాజంపై తమ మాటల ప్రభావం ఉంటుందని గుర్తించి బాధ్యతగా మాట్లాడాలని ఆయన హితవు పలికారు. హిళలకు ఎప్పుడూ గౌరవం, సమానత్వం దక్కాలి. ఇలాంటి విషయాల్లో మౌనంగా ఉండటం సరైన పద్ధతి కాదు. మనోజ్ కుమార్ తన పోస్ట్‌ను ముగించాడు.

# బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారంలో సిఐడి విచారణకు..

నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారానికి సంబంధించి సినీ నటి మంచు లక్ష్మి మంగళవారం హైదరాబాద్‌లోని సీఐడీ విచారణకు హాజరయ్యారు. లక్డీకపూల్‌లోని సీఐడీ కార్యాలయానికి చేరుకున్న ఆమెను ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గానూ అందిన పారితోషికం మరియు కమిషన్ల లావాదేవీలపై అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. గతంలోనే ఇదే కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఆమెను విచారించగా, ఇప్పుడు సీఐడీ అధికారులు మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కాగా, ఇదే వ్యవహారంలో గతంలో టాలీవుడ్ ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్ వంటి వారు కూడా విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. సెలబ్రిటీల ప్రచారం కారణంగా సామాన్యులు ఈ బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.



NINADAM CINEMA



# అభిమానులను ఆట పట్టించిన జగపతిబాబు

సీనియర్ హీరో తాజాగా తన ఇంట్లో ఒక పెద్ద శుభకార్యం జరిగిందంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తన రెండో కూతురి పెళ్లి జరిగిపోయిందంటూ జగపతి బాబు షేర్ చేసిన వీడియో నెట్టింట వేగంగా వైరల్ అయింది. సాధారణంగా సెలబ్రిటీల ఇంట్లో పెళ్లి అంటే భారీ ఏర్పాట్లు, ఆర్భాటం ఉంటాయి. కానీ జగపతి బాబు మాత్రం చాలా సింపుల్‌గా మా రెండో అమ్మాయి పెళ్లయిపోయిందోచ్ అంటూ వీడియోను షేర్ చేయడంతో అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. నిజంగానే పెళ్లి జరిగిందా? లేక సరదాగా చేసిన పోస్టా? అన్న సందేహాలు నెటిజన్లలో మొదలయ్యాయి. ఈ సస్పెన్స్‌కు క్లారిటీ వచ్చింది. జగపతి బాబు షేర్ చేసిన వీడియో అసలు నిజమైన పెళ్లి వీడియో కాదు. అది పూర్తిగా ఏఐ టెక్నాలజీతో రూపొందించిన క్రియేటివ్ కంటెంట్ అని తేలింది. టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందిందో చూపించడమే కాకుండా, తన అభిమానులను సరదాగా ఆటపట్టించాలన్న ఉద్దేశంతోనే ఈ వీడియోను షేర్ చేసినట్లు తెలుస్తోంది.

# కొన్ని రోజులు కనిపించకపోతే మర్చిపోతారు

**చిత్రాంగద సింగ్**

''చిత్రపరిశ్రమకు జ్ఞాపకశక్తి చాలా తక్కువ.. మీరు కొన్ని రోజులు కనిపించకపోతే మిమ్మల్ని మర్చిపోతార''ని అంటోంది బాలీవుడ్ నాయిక చిత్రాంగద సింగ్. మీరు చేసే పనిని, మీరేం చేయగలరో అనేది ఇక్కడ ప్రతిక్షణం ప్రేక్షకులకు గుర్తుచేస్తూనే ఉండాలని చెప్తోంది. ప్రస్తుతం అగ్రహీరో సల్మాన్ ఖాన్ సరసన 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'లో నటిస్తున్న కథానాయికీమె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తొలినాళ్లలో పెద్ద ప్రాజెక్టులకు నో చెప్పడం వల్ల అవకాశాలు ఎలా చేజారిపోయాయో పంచుకుంది. ''గ్యాంగ్స్ ఆఫ్ వాసేపూర్' సినిమాలో నటించే అవకాశాన్ని తిరస్కరించాను. 'తను వెడ్స్ మను'కి కూడా నో చెప్పాను. ఇది కంగనా కెరీర్‌లోనే మైలురాయిగా మారింది. ప్రారంభంలో చాలా మంది మాటలు విని ప్రాధాన్యం లేని చిత్రాల్ని ఎంపిక చేసుకున్నా. షారుక్ ఖాన్‌తో కలిసి 'చల్తే చల్తే' సినిమాలో నటించే అవకాశాన్ని చేజార్చుకున్నా. ఇలా నా ఆలోచనలకు కాకుండా వేరే వాళ్ల మాటలకు విలువ ఇచ్చి ఎన్నో గొప్ప చిత్రాల్ని తిరస్కరించాన''ని అంది చిత్రాంగద.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787